కుష్ఠు సమస్త మేహవ్యాధులకు
మొదటిసెలలోనే 40% నివారణ!
బొల్లికి కూడ గ్యారంటీ!!!
మాలెప్సిన్ అమోఘజౌషధం
వివరములకు:- గ్రంథి రఘురామ గుప్త,
అమర జ్యోతి ప్రొడక్ట్స్,
మారాపురము. - కర్నూలు జిల్లా.
MoonLight.

సంపుటం 18 సంచిక 179 రిజిస్టరు నెం- H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 10—7—1960 ఆదివారం
సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.
6 పేజీలు 10 నయాపైసలు

101165

మండలి అధ్యక్షతకు తిరిగి శ్రీ మాడపాటి
రాష్ట్ర శాసనసభ కాంగ్రెసు పార్టీ నామినేషన్

హైదరాబాద్, జులై 9

రాష్ట్ర శాసనసభ కాంగ్రెసుపార్టీ నేడు సమావేశమై శాసనమండలికి తిరిగి అధ్యక్షుడుగా శ్రీ మాడపాటి హనుమంతరావును నామినేట్ చేసింది. ముగ్గురు ప్రతిపక్ష ఎం ఎల్ ఏలు, ఒక ఎం ఎల్. సి లను పార్టీలో చేర్చుకుంటూ నిర్ణయించారు వారు: శ్రీయుతులు గోవాడపరంధామయ్య, ఎ వి సుబ్రహ్మణ్యం, వి సూర్యనారాయణ, మాచిన సుబ్బారావు ఆంధ్ర ప్రదేశ్ కౌలుదారి బిల్లుపై చర్చించబడింది కేంద్ర సిబ్బందిసమ్మెను నిరసిస్తూ ఏప సైనా తాము చేయడానికి సమ్మెకాలంలో సిద్ధంగాఉంటామని తెలుపుతూ తీర్మానించబడింది.

దేశమంతటా దాదాపు 10 లక్షలమంది సమ్మె చేయడంలేదు

సమ్మెవలన కలతలు తప్ప ప్రయోజనం ఏమీ ఉండదు

రాష్ట్రపతి ఆర్డినెన్సును ధిక్కరించరాదని ఉద్యోగులకు రాజాజీ విజ్ఞప్తి

సమ్మెకు వ్యతిరేకంగా పలు సంస్థల నిర్ణయం

మద్రాసు, జూలై 9

కేంద్ర ప్రభుత్వోద్యోగుల ప్రతిపాదిత సమ్మెను నిషేధిస్తూ రాష్ట్రపతి ఆర్డినెన్సును జారీచేసిన తరువాత కొత్త పరిస్థితి ఏర్పడినదని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆర్డినెన్సును ఉల్లంఘించే ప్రయత్నం జరగదని తాను విశ్వసిస్తున్నానన్నారు.

ఉల్లంఘిస్తే కలత పరిస్థితి ఏర్పడుతుందనీ, దానివలన ప్రయోజనం ఏమీ ఉండదనీ రాజాజీ పేర్కొన్నారు. అందువలన ప్రశాంత పరిస్థితిలో తగు పరిష్కారాన్ని సాధించడం కష్టమైపోతుంది సివిల్ ఉద్యోగులు, రక్షణ శాఖోద్యోగులు కూడ శాసనోల్లంఘన ఫలితాలను విస్మరించక యీ సందర్భంలో తగు విధముగా వ్యవహరించ గలరనే ఆశాభావాన్ని రాజాజీ వ్యక్తపరిచారు.

మద్రాసులో ఏర్పాట్లు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ శాఖాధిపతుల సమావేశం జూలై 11 నుండి సమ్మె ప్రారంభమయితే బొంబాయి, ఢిల్లీ, కలకత్తాలకుగల విమాన సర్వీసుల్ని నిర్వహిస్తూ మధుర, తిరుచి, కోయంబుత్తూరు త్రివేంద్రంలకుగల విమాన సర్వీసుల్ని రద్దుచేయాలని నిశ్చయించారు. కార్యాలయాలకు హాజరు కాగోరే ప్రభుత్వోద్యోగుల్ని నిరోధిస్తే పోలీసులు తగు ఏర్పాటు చేస్తారని కేంద్ర ప్రభుత్వ శాఖాధిపతులకు సర్క్యులర్ జారీచేయబడింది. మదరాసు నగరంలో 25000 మంది కేంద్ర ఉద్యోగులున్నారు.

పట్టంతానుపిళ్లై విజ్ఞప్తి

తిరువేంద్రం, జూలై 9: అఖిల భారత స్థాయిలో ప్రజా సోషలిస్టు పార్టీయే కేంద్ర ఉద్యోగుల సమ్మెను ప్రోత్సహించినా కేరళ ప్రజా సోషలిస్టు ముఖ్యమంత్రి శ్రీ పట్టంతానుపిళ్లై సమ్మెనువ్యతిరేకిస్తూ తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించు కోవాలని కేంద్రోద్యోగుల్నికోరారు. సమ్మె సక్రమం కాదని కేరళప్రభుత్వం భావిస్తున్నదన్నారు.

నాథ్‌పాయ్ అసంతృప్తి

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కాన్ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ నాథ్‌పాయ్ (ఎం పి), ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి, రాష్ట్రపతి ఆర్డినెన్సు దురదృష్టకరమయినదనీ పేర్కొన్నారు. సమ్మెను నిషేధిస్తూ గాక ధరల్ని అదుపులో పెడుతూ ఆర్డినెన్సులు జారీచేసి ఉంటే బాగుండేదన్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ విమర్శ

న్యూఢిల్లీ, జూలై 9, భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సెక్రటేరియట్ సమ్మెల్ని నిషేధిస్తూ జారీచేసిన ఆర్డినెన్సును విమర్శిస్తూ యిది రాయబారాలు జరిపి కోర్కెల్ని తీర్చుకొనే కార్మిక స్వేచ్ఛకు భంగకరమనిపేర్కొన్నది. తమ సమరాల ద్వారాప్రజలు సాధించుకొన్న యీ పవిత్రహక్కును ఆర్డినెన్స్ భంగపరుస్తుందన్నారు. ఈ పద్ధతిని విడనాడి రాయబారాలతో తమ ఉద్యోగులతో గల సంబంధాల పరిష్కారానికి ప్రభుత్వం ప్రయత్నం చేసేటట్లు ప్రజలు ఒత్తిడి చేయాలని పార్టీ కోరింది

రైల్వే ఉద్యోగుల అప్ గ్రేడింగ్

పేకమీషన్ సిఫార్సు ఆమోదం

రైల్వే ఉద్యోగుల్ని పైపదవులకు ప్రొమోట్ చేయడం విషయమై పే కమీషన్ చేసిన సిఫార్సుల్ని రైల్వే బోర్డు ఆమోదించినది. ఈవిషయమై పే కమీషన్ సిఫార్సుల్ని ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

సమ్మె కాలంలో శాంతియుత పద్ధతులకై విజ్ఞప్తి

పూనా, జులై 9: సమ్మెకాలంలో శాంతియుత పద్ధతుల్ని అవలంబించాలని గత సాయంత్రం యిక్కడ జరిగిన రక్షణశాఖ ఉద్యోగుల సభలో ప్రసంగిస్తూ ప్రజాసోషలిస్టు నాయకులు శ్రీ ఎస్ ఎం జోషి, శ్రీ ఎస్. జి. గోరె, (ఎం.పి.)లు విజ్ఞప్తి చేశారు. 22 లక్షల మంది ఉద్యోగులపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి శ్రీ జోషి విచారాన్ని వ్యక్తపరిచారు.

సమ్మెవారు ఒక్క విషయం తెల్పుకోవాలి

భువనేశ్వర్, జులై 9: ఒరిస్సా ముఖ్యమంత్రి డా॥ హరేకృష్ణ మెహతాబ్ ఒకప్రకటనలో సమ్మె చేయాలనుకొనేవారు "ప్రజలకొరకు ఉద్యోగులా. ఉద్యోగులకొరకు ప్రజలా" అనే ఒక్కఅంశాన్ని తెల్పుకొంటే సరిపోతుందన్నారు ప్రజలకొరకు ఉద్యోగులని తేలితే యిక సమ్మెకు పూనుకోవడం అక్రమమన్నారు. ప్రజావాంఛలకు విరుద్ధంగా ఎవరూ పోలేరు.

ఆంగ్లోఇండియన్‌లు సమ్మెలో పాల్గొనరాదని విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 9: రాష్ట్ర శాసనసభలోని ఆంగ్లో - ఇండియన్ ప్రతినిధి జె. టి. ఫెర్నాండెజ్ (రాష్ట్ర ఆంగ్లో-ఇండియన్ సమితి అధ్యక్షుడు) ఒకప్రకటనలో సమ్మెచేయక దేశాన్ని ఎదుర్కొంటున్న విషమ పరిస్థితిని తప్పించడానికి భారత ప్రభుత్వానికి సహాయపడవలసిందిగా ఆంగ్లో - ఇండియన్‌లకు విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛంద సేవకులుగా రావలసిందిగా నిరుద్యోగులయిన ఆంగ్లోఇండియన్‌లను కోరారు ఆంగ్లో ఇండియన్‌లు 'దేశ భక్తి', విధి నిర్వహణలకు పేరు పడ్డవారనీ, యీ సారికూడ వారుతగుదృక్పథాన్ని అవలంబించగలరనీఆయన పేర్కొన్నారు.

ఎం. ఎల్. అంజయ్య ప్రకటన

ఆర్. టి. సి. ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. అంజయ్య ఒక ప్రకటన చేస్తూ తమ న్యాయమైన డిమాండ్లసాధనకు కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మెకు దిగవలసి వచ్చినపరిస్థితులపట్లఆందోళనవ్యక్తం చేశారు. ఈ సమ్మెవలన దారుణమైన ఫలితాలుకలుగుతాయన్నారు. భారత ప్రభుత్వం తోక్యం కలిగించుకొని సమ్మెను నిరోధించాలని విజ్ఞప్తిచేశారు

ఆర్డినెన్స్‌కు నిరసనగా అసెంబ్లీలో వాకౌట్

రాష్ట్రపతి కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె చట్టవిరుద్ధమని నిషేధిస్తూ జారీ చేసిన ఆర్డినెన్సుకు నిరసనగానేడు రాష్ట్ర శాసన సభలోని కమ్యూనిస్టు సభ్యులు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) వాకౌట్ జరిపారు.

"ఆర్డినెన్సును జారీచేసి ఉద్యోగుల సమ్మె చేసే న్యాయమైన, రాజ్యాంగబద్ధమైన హక్కును పమ్ము చేసినందువలన ఏర్పడిన తీవ్ర పరిస్థితి"ని చర్చించాలంటూ అంతకు ముందు శ్రీపిల్లల మర్రి వెంకటేశ్వర్లు, సి. హెచ్. రాజేశ్వరావు, కె. ఎల్. నరసింహారావు (కమ్యూ) నోటీసు యిచ్చిన వాయిదాతీర్మానాన్ని స్పీకర్ త్రోసివేశారు. ఈ వాయిదా తీర్మానంలోని అంశం రాష్ట్రానికి సంబంధించినది కాదని స్పీకర్ అన్నారు.

భారత ప్రభుత్వం సామరస్య పూర్వక పరిష్కారానికై ఉద్యోగుల ప్రతినిధులతో రాయబారాలు జరపడానికి బదులు "యీవిధంగా ఉద్యోగుల్ని అణచడానికి చర్యల్ని" గైకొంటున్నదని ఆ వాయిదా తీర్మానంలో పేర్కొనబడింది.

సమ్మె దేశక్షేమానికి భంగకారి

కర్నూలు, జులై 9: "కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రభుత్వ ఉద్యోగులు సమ్మెను కొనసాగిస్తే ప్రజలు సహించరు; సహకరించ"రని స్థానిక పట్టణ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుల అత్యవసర సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ పాలాది రామయ్య తెల్పారు.

"కేంద్ర ప్రభుత్వఉద్యోగులు ఈనెల 11 న సమ్మె చేస్తున్నందులకు పట్టణ కాంగ్రెసు సంఘం వారి స్థానాలలో పనిచేసేందుకు కొందరు యువకులను తయారుగా వుంచుటకు తీర్మానించారు"

అఖిల ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలు పంపిన తీర్మానాలను తెలుగులో తర్జుమాచేసి కరపత్రాలను పంచిపెట్టేందుకు కూడా తీర్మానించారు. కేవలం రాజకీయ దృక్పథంలో ప్రతిపక్షపార్టీలు (కొన్ని)మాత్రమే సమ్మెకులబలపరుస్తూ ఉన్నాయి. కాబట్టి ఆపార్టీలను ఖండించుచూ తీర్మానించారు

ఇంకా పలువురు సమ్మెను నిరసిస్తూ ప్రసంగించారు.

అళ్ళగడ్డ తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు; పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పి. పుల్లారెడ్డి కూడా ఒక ప్రకటన చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 11 న సమ్మె చేస్తున్న ఉద్యోగులు సమ్మెను విరమించాలని; దానివల్ల ప్రజలు వ్యతిరేకించగలరని అన్నారు

రుద్రవరం పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ జి. తిమ్మారెడ్డి కూడా సమ్మెపట్ల అసమ్మతిని ప్రకటించారు.

కేంద్రసిబ్బంది సమ్మె "రాజకీయ చర్య" అని భావన

సమ్మెను వ్యతిరేకిస్తూ పలునగరాలనుండి ఉద్యోగుల తీర్మానాలవార్తలు

న్యూఢిల్లీ, జులై 9

కేంద్ర ఎక్సయిజుశాఖ ఉద్యోగులు సమ్మెలో పాల్గొనలేదు; అలాగే దక్షిణ రైల్వే, పశ్చిమ రైల్వే, ఉత్తర రైల్వేల్లో కూడా పలు యూనియన్లు సమ్మెతలపును విరమించుకున్నాయి; డిఫెన్స్ వర్కర్లు, డిఫెన్స్ సివిలియన్ ఉద్యోగులు అనేక నగరాల్లోని తంతి తపాలాశాఖోద్యోగులుకూడా సమ్మెను వ్యతిరేకించి తాము పనిచేస్తామని నేడు ప్రకటించారు.

కాగా కేంద్ర సిబ్బంది దేశ శ్రేయస్సును, ప్రధాని విజ్ఞప్తిని, ప్రజల అసౌకర్యస్థితిని నిర్లక్ష్యముచేసి సమ్మె చేసినా అది సంపూర్ణమైన సమ్మెకాదనీ కనీసము 10 లక్షల మందైనా, సమ్మెలో పాల్గొనక పోవచ్చుననీ పరిశీలకులు భావిస్తున్నారు.

ఈలోగా యీరాత్రి 1 గంటవరకు సంయుక్త చర్యాసమితి స్థాయీ సంఘ సమావేశం జరిగింది. రేపు శ్రీ ఎస్. ఎం. జోషి నెహ్రూతో చివరి ప్రయత్నంగా మాట్లాడ గలరు. సమ్మె విరమింప బడవచ్చునని కొన్ని వర్గాలు భావిస్తున్నాయి.

నేడు హైదరాబాద్‌లో ఒక బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ కేంద్ర ఎక్సయిజు శాఖ సమ్మెలో పాల్గొడం లేదని ప్రకటించాడు.

సికింద్రాబాద్ డిఫెన్స్‌సివిలియన్ ఉద్యోగులు సమ్మె చేయరు

అఖిల భారత డిఫెన్స్ సర్వీసుల సివిలియన్ పాఠశాలోపాధ్యాయుల సంఘ కార్యవర్గం సమావేశమై సమ్మెలో పాల్గొనరాదని తీర్మానించినట్లు నేడు హైదరాబాద్‌లో శ్రీ ఎం. ఆర్. కృష్ణ (ఎం పి) ప్రకటించారు.

సికింద్రాబాద్‌లోని నాల్గవ తరగతి (మిలటరీ) సివిలియన్ ఎంప్లాయీల యూనియన్, ఇ. ఎం. ఇ. స్కూల్ సివిలియన్ వర్కర్ల యూనియన్, సికింద్రాబాద్ మిలిటరీ స్టేషన్ డిఫెన్స్ కన్సర్వెన్సీ అసోసియేషన్‌లు కూడా సమ్మెలో పాల్గొనమని ప్రకటిస్తూ తీర్మానించాయి.

సమ్మెకు డిఫెన్స్ కార్మికుల వైముఖ్యం

డా॥ జి. ఎస్ మేల్కోటే(ఎం.పి) అధ్యక్షుడుగాగల ఇండియన్ నేషనల్ డిఫెన్స్ వర్కర్ల ఫెడరేషన్‌కు చెందిన డిఫెన్స్ కార్మికులు సమ్మెలో చేరడం లేదు ఈవిషయం నేడు హైదరాబాద్ బహిరంగసభలో శ్రీ మేల్కోటే ప్రకటించారు ఐ ఎన్. టి. యు. సి. కి చెందిన కేంద్రకార్మికులు కూడా సమ్మె చేయరని ఆయన అన్నారు.

ఉత్తర రైల్వేలో సమ్మె లేదు

ఉత్తరరైల్వేయూనియన్ ప్రధాన కార్యదర్శి నేడొకతంతిద్వారాప్రధాని నెహ్రూకు తాము సమ్మెలో పాల్గొడంలేదనితెలిపారు. ఈయూనియన్‌కు కూడా డా॥ మేల్కోటే అధ్యక్షుడు.

ఐ. ఏ ఎఫ్. ఉద్యోగులు సమ్మెలో పాల్గొనకపోవచ్చు

ప్రతిపాదిత సమ్మె జరిగితే భారత విమానదళ ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడానికి అనుమతించబడక పోవచ్చునని తెలుస్తున్నది. ఐ. ఏ. ఎఫ్. ఉద్యోగుల్ని ప్రధాన విమానాశ్రయాలలోనికి తీసుకొనడానికి చర్యలు గైకొనబడుతున్నవి.

రైల్వే ఉద్యోగులు 8 లక్షల మంది సమ్మెలో పాల్గొనరు

న్యూఢిల్లీ: జులై 9: భారత రైల్వే వారి జాతీయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. హెచ్. కులకర్ణి పార్లమెంటు సభ్యులకు వ్రాసిన ఒక లేఖలో అన్ని రైల్వేలకూ చెందిన జాతీయ ఫెడరేషన్‌సభ్యులు 8,10,000 మంది సమ్మెకాలంలో రైలుసర్వీసులు యథావిధిగా నడవడానికి దోహదం చేయగలరన్నారు. ఈ సమ్మె ట్రేడ్ యూనియన్ దృక్పథంతోకంటె రాజకీయదృక్పథంతో జరుగుతుందన్నారు.

ఎలక్ట్రిక్ రైళ్ళ డ్రైవర్లు సమ్మెలో పాల్గొనరు

బొంబాయి, జులై 9: ఎలక్ట్రిక్ రైళ్ళ డ్రైవర్లు సమ్మెలో పాల్గొనరని తన చర్యల వలన నిర్ణయించబడినట్లు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ భానూశంకర్ యాజ్ఞిక్ ప్రకటించారు

పశ్చిమరైల్వే మజ్దూరుసంఘ సర్దార్ కార్యదర్శి వివరణ

బొంబాయి, జులై 9: పశ్చిమ రైల్వే మజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో సమ్మె ప్రారంభమయితే రైళ్ళు నడిచేటట్లు స్థానిక అధికార్లకు తోడ్పడవలసింది గా తన డివిజన్‌లన్నిటికీ కోరారు.తన ఉద్యోగులు సమ్మెలో పాల్గొనరని ప్రకటించారు

పశ్చిమ రైల్వే సబర్బన్ విభాగపు కార్మికులు తాము 11 వ తేదీనుండి సమ్మెచేస్తామని జారీచేసిన సమ్మెనోటీసును నేడు ఉపసంహరించుకున్నారు.

కరైకాల్ తపాలాశాఖ వైముఖ్యం

కరైకాల్, జూలై 9: కరైకాల్‌లోని తపాలాశాఖవారు సమ్మెలోచేరడం లేదని ప్రకటింపబడింది. పుదుచ్చేరి పి సి సి; తిరువల్లూర్ యువజన కాంగ్రెసు కమిటీ సమ్మె విరమణను కోరుతూ విజ్ఞప్తి చేశాయి.

పంజాబ్, కాశ్మీర్, ఢిల్లీల్లో

పంజాబ్, ఢిల్లీ, కాశ్మీర్‌లలోని దాదాపు 3 వేల మంది తంతితపాలాశాఖ ఉద్యోగులు సమ్మెచేయడంలేదని ప్రకటించబడింది. ఈఉద్యోగులకు గల నాల్గు యూనియన్‌లలో మూడింటి కార్యకర్తలు నేడు ఢిల్లీలో యీ విషయం తెలిపారు ట్రాఫిక్ (టెలిగ్రాఫ్) యూనియన్ సర్కిల్ కార్యదర్శి శ్రీ రఘుబీర్‌సింగ్ యీప్రకటన చేశారు.

సూరత్ - బుల్సరుడివిజన్‌లో రైల్వేసమ్మె లేదు

సమ్మె చేయరాదని పశ్చిమ రైల్వే సూరత్ - బుల్సార్ డివిజన్ రయిల్వే ఉద్యోగులు నేడు తీర్మానించారు. ఈ సమ్మెను తాము "రాజకీయసమ్మె"గా భావిస్తున్నామంటూ తమ యూనియన్ నిర్ణయాన్ని నేడు కార్యదర్శి శ్రీ భాసుభాయిపటేల్ వెల్లడించారు.

తిరువొత్తియూరు పోస్టల్ - నాల్గవ తరగతి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎం. కె ఎం. అబ్దుల్ సలాం (ఎం. పి) తమ యూనియన్ వారు సమ్మె చేయరని అధికారులకు తెలియచేశారు.

పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబ్లిహాల్లో జరిగిన బహిరంగసభలో సమ్మెను నిరసిస్తూ ప్రసంగిస్తూన్న ముఖ్యమంత్రి జంటనగరాల మేయర్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వేదికపై ఉన్నారు.

సమ్మెకాలంలో పలు పురిస్వచ్ఛంద సేవ

నగర బహిరంగ సభలో పలుసంస్థల తోడ్పాటు ప్రకటన: పౌరసంఘం ఏర్పాటు: సమ్మెను నిరసిస్తూ తీర్మానం

హైదరాబాద్, జులై 9

నేడు పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన బహిరంగసభలో కేంద్ర సిబ్బంది సమ్మెను నిరసిస్తూ సమ్మెకాలంలో పనిచేయడానికి రాష్ట్ర శాసనసభ సభ్యురాండ్రు, మహిళాసమాజం,మాకినైనికుల సంఘం, ఆంగ్లో ఇండియన్ల సంఘం, మజ్లిస్ సంస్థ తమ స్వచ్ఛంద సేవలను అందజేయగలమని ముందంజవేసి ప్రకటించారు.

కేంద్ర సిబ్బంది సమ్మె అనుచితం, జాతి ప్రయోజనాలకు భంగకరము అంటూ సభలో జంటనగరాల మేయర్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రసంగించిన అనంతరం తాము సమ్మెకాలములో పనిచేస్తామంటూ పలు సంస్థలవారు వలంటీర్లుగా ముందుకు వచ్చారు.

దేశరక్షణ పరిస్థితుల దృష్ట్యా, రాష్ట్రకేంద్రోద్యోగుల జీతాలవ్యత్యాసందృష్ట్యా యీసమ్మెకు ప్రజాసానుభూతి ఉండదని ముఖ్య మంత్రి ప్రకటించారు. సమ్మె నిర్ణయం అజ్ఞతతో కూడినదంటూ బహిరంగ సభ తీర్మానించింది.

ఉద్యోగుల కోర్కెలు అంగీకరిస్తే పేకమీషన్ సిఫార్సు లామోదించినందున జరిగే అదనపుభార్సు కాక ప్రణాళికాకాలంలో మరో 54 కోట్లు ఖర్చు చేయాల్సివస్తుందనీ అభివృద్ధి కృషి సాగిస్తున్న భారతదేశానికిది ఎంతో శాపమనీ ముఖ్య మంత్రి వివరించారు.

హైదరాబాద్ కార్పొరేషన్ పబ్లిసిటీ విభాగంలో వలంటీర్లను చేర్చుకొనేశాఖ ఒకటి ప్రత్యేకంగా ఏర్పాటయినట్లు మేయర్ శ్రీరోషనలీఖాన్ ప్రకటించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి పాయ్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో సమ్మెలో చేరని ఉద్యోగుల్ని రక్షించేందుకు అన్ని ఏర్పాట్లు జరిగాయనీ కేంద్ర కార్యాలయంవద్ద ఇతర కీలకస్థానాల్లోను సాయుధ పోలీసులు నియమింపబడ్డారనీ ప్రకటించారు.

ప్రభుత్వాన్ని సమ్మెకాలంలో అదుకొని సాయపడేందుకు యీరీగువన సంస్థల ప్రతినిధులతో ఒక పౌరసంఘం ఏర్పాటైనట్లు మేయర్లు ఈ బహిరంగ సభలో ప్రకటించారు.

ఉభయ మేయర్లు, ఎన్.సి.సి., ఎ. సి. సి., బాయ్‌స్కౌట్లు భారత సేవక సమాజ్, రెడ్‌క్రాస్ సొసైటీ, భారత సాంఘిక సేవాశాఖ, జంటనగరాల కాంగ్రెసు కమిటీలు, బస్తీబలర్తకుల (వివరిస్తే మరుసు)

శ్రీ డి రాజయ్య (ఎం. పి.) మృతి

నల్గొండ స్థానంనుండి ఎన్నికైన హరిజన నాయకుడు

హైదరాబాద్, జులై 9

శ్రీ డి. రాజయ్య (ఎం. పి) యీ సాయంత్రం ఉస్మానియా ఆసుపత్రిలో మరణించారు. ఆయన గత 45 దినాలుగా అనారోగ్యంతో బాధపడుతూ వచ్చారు.

నల్గొండ నియోజక వర్గంనుండి లోకసభకు ఎన్నికైన శ్రీ రాజయ్య గత 30 సంవత్సరాలుగా హరిజనోద్ధరణకు కృషిచేస్తున్నారు. రేపు కర్టెల మండలిలోని వారి స్వగృహంనుండి మధ్యాహ్నం 12 గంటలకు అంత్యసంస్కారానికి ఊరేగింపు తీయబడుతుంది.

రాష్ట్రపతి రాక వాయిదా

హైదరాబాద్, జులై 9

రాష్ట్రపతి [illegible] రాజేంద్రప్రసాద్ కేంద్రసిబ్బంది సమ్మె పరిస్థితి దృష్ట్యా జులై 12వ తన హైదరాబాదు ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. ఆయన బహుశా జులై 20న ఢిల్లీనుండి బయలుదేర వచ్చునని తెలుస్తున్నది

భూసంస్కరణల బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

ఇక శాసనమండలి పరిశీలనకు పంపబడుతుంది: కమ్యూనిస్టుల వాకౌట్

హైదరాబాద్, జులై 9

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు వ్యవసాయభూమి పరిమితి బిల్లును ఆమోదించినది. ఆబిల్లు యిక జూలై 11 న సమావేశము కానున్న శాసన మండలి పరిశీలనకు పంపబడుతుంది.

బిల్లు 82-8 ఓట్లతో ఆమోదించబడింది. స్వతంత్ర పార్టీసభ్యులుబిల్లుకు వ్యతిరేకంగా ఓటుచేశారు. అంతకు ముందు సభనుండి వాకౌట్ జరిపిన కమ్యూనిస్టు సభ్యులు యీ "శాసనానికి భాగస్వాములుగా" ఉండడానికి నిరాకరించారు.

28 క్లాజులున్న యీబిల్లు ఐదుగురు సభ్యులకు మించని ప్రతికుటుంబానికీ కుటుంబ కమతానికి నాలుగున్నర రెట్ల భూమిని పరిమితిగా నిర్ణయిస్తున్నది. ఐదుగురికి పైన ప్రతిఅదనపు కుటుంబ సభ్యునికీ ఒక కుటుంబ కమతం అనుమతించబడుతుంది.

భూమిరకములు 8వర్గాలుగా విభజించబడినవి. ఆభూమి స్వభావాన్ని బట్టి ఆరునుండి 72 ఎకరాల వరకూ ఉంటుంది.

భవిష్యత్తులో సంపాదించే వారికి పరిమితి మూడు కుటుంబ కమతాలుగా నిర్ణయించబడింది.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, మతధర్మ సంస్థలు, విద్యాసంస్థలు, సహకార సేద్య సంఘాలు, భూమి తనఖా బ్యాంక్‌లతో సహా యితర సహకార సంఘాలు యీ పరిమితిలోనుండి మినహాయించబడినవి.

ఇంకా తేయాకు, కాఫీ, రబ్బరు తోటలు, ప్రత్యేక వ్యవసాయక్షేత్రాలు (పశుపోషణ, ఉన్నిమున్నగునవి చూసేవి) చక్కెర ఫ్యాక్టరీలు నిర్వహించే భూములు మున్నగునవి కూడ మినహాయించబడినవి.

ఈబిల్లుముడోపఠనాన్ని సభ చేపట్టే ముందు కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ గుజ్జల ఎల్లమందారెడ్డి మాట్లాడుతూ యీబిల్లు చాల దురదృష్టకరమైనదన్నారు. ఈ బిల్లువలన దేశానికి ప్రయోజనము ఏమీ ఉండదన్నారు. శాసనసభలో మెజారిటీగల ప్రభుత్వవర్గంపట్టుపట్టడంలోకూడ ప్రతిపక్ష అభిప్రాయాన్ని మన్నించలేదన్నారు. "ఈ శాసనానికి మేము భాగస్వాములము కాదలచడంలేదు." అని చెప్పి తన పార్టీ సభ్యులతో వాకౌట్ జరిపారు.

రెవిన్యూమంత్రి శ్రీ కె. విరంగారెడ్డి బిల్లు మూడోపఠనాన్ని ప్రతిపాదించినప్పుడు స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతులచ్చన్న బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు. సభలోని అన్ని వర్గాలూ- కాంగ్రెసులో కొందరితో కూడా-యీబిల్లును వ్యతిరేకించడమో విమర్శించడమో జరిగిందన్నారు. ఈబిల్లు ఆస్తిని ఎదుర్కొంటూ చివరకు కమ్యూనిజము రావడానికి దోహదము చేస్తున్నది కాంగ్రెసు, కమ్యూనిస్టు పక్షాలు వాడే భాష వేరుగా ఉన్నా వారి ఆశయము ఒకటేనని స్పష్టపడుతున్నదన్నారు.

ఈ శాసనము ఫలితాలు యిప్పుడే కనబడక పోవచ్చుననీ అయితే కొన్ని సంవత్సరాల అనంతర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ నాశనమై పోతుందనీ అన్నారు. ఈబిల్లును మూడోపఠనము దశలో అయినా ఉపసంహరించుకోవడము వివేకమైన చర్య కాగలదని శ్రీ లచ్చన్న వాదించారు.

జంటనగరాల్లో నిషేధాజ్ఞలు

హైదరాబాద్, జులై 9

హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాల్లో 9వ తేదీ మధ్యాహ్నం 12గంటలనుండి జులై 15 అర్ధరాత్రి 12 గంటలవరకు ఊరేగింపులు, సభలు, ప్రదర్శనాలు నిషేధిస్తూ పోలీసు కమీషనర్ ఉత్తర్వులు జారీచేశారు.

ఆదివారం కూడా ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిపనిచేస్తున్నది

కేంద్ర సిబ్బంది సమ్మె దృష్ట్యా రిక్రూట్‌మెంటు నిమిత్తం

హైద్రాబాద్, జులై 9

కేంద్ర సిబ్బంది సమ్మె సందర్భంలో పనిచేయడానికి సిద్ధపడి వచ్చేవారిని రిక్రూట్ చేసుకోడానికి హైద్రాబాద్‌లోని ప్రాంతీయ ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి ఆదివారం (10వ తేదీ)నాడు కూడా తెరిచిఉంటుంది సమ్మె కాలములో ప్రభుత్వానికి సాయపడదలిచిన అనధికార సంస్థలు, వలంటీర్లు రేపు (ఆదివారం) ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజికి రావచ్చునని నేడు ప్రకటింపబడింది.

దొంగనోట్లు తయారు చేసేవారి అరెస్టు

మైసూరు, జూలై 9: నగర పోలీసులు నిన్న యిక్కడి పోస్టుఆఫీసు రోడ్‌లోని ఒక హోటల్‌పై దాడిచేసి 5, 10 రూపాయల విలువైన దొంగనోట్లను ముద్రిస్తున్న సందర్భంలో ముగ్గురిని అరెస్టుచేసి రసాయనిక పదార్థాలు, బ్లాకు, బాండ్ కాగితాలు యితర పరికరాలు కొన్ని వందల దొంగనోట్లు స్వాధీనపర్చుకొన్నారు.

సమ్మెకాలంలో పలు పురిస్వచ్ఛంద సేవ

నగర బహిరంగ సభలో పలుసంస్థల తోడ్పాటు ప్రకటన: పౌరసంఘం ఏర్పాటు: సమ్మెను నిరసిస్తూ తీర్మానం

హైదరాబాద్, జులై 9

నేడు పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన బహిరంగసభలో కేంద్ర సిబ్బంది సమ్మెను నిరసిస్తూ సమ్మెకాలంలో పనిచేయడానికి రాష్ట్ర శాసనసభ సభ్యురాండ్రు, మహిళాసమాజం,మాకినైనికుల సంఘం, ఆంగ్లో ఇండియన్ల సంఘం, మజ్లిస్ సంస్థ తమ స్వచ్ఛంద సేవలను అందజేయగలమని ముందంజవేసి ప్రకటించారు.

కేంద్ర సిబ్బంది సమ్మె అనుచితం, జాతి ప్రయోజనాలకు భంగకరము అంటూ సభలో జంటనగరాల మేయర్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రసంగించిన అనంతరం తాము సమ్మెకాలములో పనిచేస్తామంటూ పలు సంస్థలవారు వలంటీర్లుగా ముందుకు వచ్చారు.

దేశరక్షణ పరిస్థితుల దృష్ట్యా, రాష్ట్రకేంద్రోద్యోగుల జీతాలవ్యత్యాసందృష్ట్యా యీసమ్మెకు ప్రజాసానుభూతి ఉండదని ముఖ్య మంత్రి ప్రకటించారు. సమ్మె నిర్ణయం అజ్ఞతతో కూడినదంటూ బహిరంగ సభ తీర్మానించింది.

ఉద్యోగుల కోర్కెలు అంగీకరిస్తే పేకమీ

హైద్రాబాద్, వరంగల్ పిలుపు

మీ బాధల నివారణ కొఱకు



కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, బోదకాళ్ళు, లుకోడర్మా, ఉబ్బసము, హిస్టీరియా, అతి మూత్ర వ్యాధి మొదలగు దీర్ఘవ్యాధులనిర్మూలనకు-

(1) హైద్రాబాదు నందు ప్రతి నెల 9 వ తేదీ (సా॥ 3-0 నుండి 7-30 గం॥) 10 తేది ఉ॥ 7-30 నుండి, మ॥ 12-0 గం॥ తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591)

(2) వరంగల్: ప్రతినెల 10 వ తేదీ (సా॥ 3-0 నుండి 7-0 గం॥ వరకు) గదేశ్ భవన్, బోర్డింగ్ & లాడ్జింగ్ చౌరస్తా, స్టేషన్ రోడ్.

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

వైశ్య హాస్టలు,
హైదరాబాదులో
వార్డన్‌గా ఉద్యోగమునకు

తెలుగు, ఇంగ్లీషులలో పరిజ్ఞానము గలిగిన వైశ్యుడు కావలయును. రిటైరుఅయిన, సంఘసేవాపరాయణుడైన వ్యక్తికి సదవకాశము ఇవ్వబడును. వేతనము యోగ్యతనుబట్టి ఇవ్వబడును.

30-7-60 తేది లోపల దరఖాస్తులు పంపవలయును.

జూలూరి వీరేశలింగంగుప్త
సెక్రెటరి, వైశ్యహాస్టలు,
హోల్ సేలు క్లాతుమర్చంట్,
పొగాకు బజారు,
సికింద్రాబాదు.
(A. A.)

అమ్మకమునకు

సికింద్రాబాద్ లో, మిషన్ స్కూల్ వీధిలో 3450 నెంబరుగల ఒక కొత్త భవనము అమ్మకానికిగలదు. నగరమధ్యన కింగ్స్‌వే వెనుక వైపున ఉన్నది. నెలకు రు. 250/- అద్దె వస్తోంది రు. 35000 గాని. ఆ సమీపంలో ఖరీదుకు గాని అమ్మబడుతుంది. కావాలంటే రు. 28000 ఒక పెద్ద భాగం అమ్మబడుతుంది. బ్రోకర్లు ఉండరాదు. వివరాలకు రామ్ మోహన్ ఉదుర, అశోక్ మిల్స్, లాల్ బెంపిల్, సికింద్రాబాద్.

ఫోన్ నెం: 74396.

కాలిఫోర్నియా విద్యార్థి బృందం

దక్షిణ భారత పర్యటన

మద్రాసు, జులై 9

లాస్ ఏంజలెస్ లోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ ప్రాజెక్టు ఆఫ్ ఇండియా విద్యార్థి బృందం వారు దక్షిణాది విద్యార్థులతో మూడు వారాలు గడిపే నిమిత్తం బొంబాయినుంచి నిన్న మద్రాసు చేరుకొన్నారు.

ఈ బృందంలో 14 మంది విద్యార్థుల్లో ఆరుగురు బాలికలు, ఎనమండుగురు బాలురు ఉన్నారు. గత సంవత్సరం విద్యార్థి బృందం వెంట వచ్చిన శామ్ థాంసన్, రెవరెండ్ డాన్ నార్టు సాక్ ఈ బృందంవెంట నాయకులుగా వస్తున్నారు.

మద్రాసులో సమ్మానాది కార్యక్రమాల అనంతరం ఈ బృందం రెండు జట్లుగా విడిపోతుంది. మొదటి జట్టు మద్రాసులో చాల రోజులు గడిపిన పిమ్మట థార్వార్, బెంగుళూరు, మైసూరు నగరాలు సందర్శిస్తుంది. రెండవజట్టు ఆ రోజునే బయలుదేరి కేరళ రాష్ట్రానికివెళ్ళి ఆ రాష్ట్రం నలుమూలలా పర్యటిస్తుంది.

ఆగస్టు రెండవ తేదీని ఈ రెండు జట్లు బెంగుళూరులో సమావేశమై రెండు నెలలపాటు సందర్శించే నిమిత్తం ఉత్తర భారత దేశానికి పయనమవుతవి.

శార్వరి సం॥ ఆషాఢ బ॥ విదియ సా 5-48 శ్రవణం రా 12-52 ఉ వ 7-2 మొ: 8-28 వరకు తె వ 4-31 నుంచి
(శాలివాహన శకము: 19-4-1882)
1960 జూలై 10 ఆదివారము

శార్వరి సం॥ ఆషాఢ బ॥ తదియ ప 2-36 ధనిష్ఠ రా 10-46 ఉ శే వ 5-59వరకు తె వ 5-32 నుంచి
(శాలివాహన శకము: 20-4-1882)
1960 జూలై 11 సోమవారము

> "రాజునకుఁ బ్రజ శరీరము రాజు ప్రజకు నాత్మగాన రాజుం బ్రజయున్ రాజోత్తమ యన్యోన్య విరాజితులై యుండవలయు రక్షార్థనలన్."
>
> -భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 జూలై 10

ఆదివారము

ఆంధ్ర స్వాతంత్ర్యోద్యమ చరిత్ర

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో నొక ప్రశ్నకు సమాధానము చెప్పుచు విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు గారు మన రాష్ట్ర స్వాతంత్ర్యోద్యమ చరిత్రను రచించుటకు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఒక సంఘము నియమింపబడి పని జేయుచున్నదని తెలిపినారు. ఈ సందర్భమున యింతవరకు జరిగిన పనిని గూర్చిన వివరాలను కొన్నింటిని వారు తెలిపియున్నారు. పూర్వపు హైద్రాబాదు రాష్ట్రమున యీ మార్గమున కొంత కృషి జరిగియుండెను. ఇందులో మొదటి రెండు సంపుటములు ప్రకటించబడినవి. మూడవ సంపుటము గూడ ముద్రితమై సిద్ధముగా నున్నట్లు వినియున్నాము. అది యెప్పుడు ప్రకటింపబడునో తెలియదు. కాని విద్యామంత్రిగారు చేసిన ప్రకటన ప్రకారము 1920 సంవత్సరము నుండి 48 వ సంవత్సరము వరకు హైద్రాబాదులో జరిగిన స్వాతంత్ర్యోద్యమాల వివరాలను సేకరించుటకు ఒక ప్రత్యేక అధికారిని నెలకొల్పినట్లును, యీఅధికారి పూర్వపు చరిత్ర రచనలో కొంత అనుభవము కలిగి యున్నట్లును తెలియుచున్నది.

ఆంధ్ర జిల్లాలకు సంబంధించిన వివరాలు ప్రత్యేకముగా క్రోడీకరించబడుచున్నట్లు విద్యామంత్రి గారు తెలియజేసినారు. ఈ సందర్భమున కొంత పని జరిగినట్లు తెలుసు కొనుటకు మిక్కిలి సంతోషించుచున్నాము. 1857వ సంవత్సరము నుండి 1905వ సంవత్సరము మధ్య జరిగిన వివరాలు మద్రాసు రికార్డులనుండి సేకరించబడినట్లు, సుమారు నాలుగు వేలపైపు పేజీలు సిద్ధముగానున్నట్లు తెలియుచున్నది. అంతేగాక 1905నుండి 1920 వ సంవత్సరము వరకుగల వివరాలు మరొక ఎనిమిదివేల పేజీల వరకు సిద్ధము చేయబడినట్లు గూడ తెలియుచున్నది. ఇక మిగిలినది మూడవ భాగమైన 1920 నుండి 1948 వరకుగల చరిత్ర. ఈ చరిత్ర ఆధునికమైనది. ఈ విధముగా మూడవ భాగము మాత్రము సిద్ధము చేయవలసియుండును. ఈ సంవత్సరాంతమువరకు మొదటి, రెండు సంపుటాల ప్రచురణ జరుగగలదని విద్యామంత్రిగారు తెలిపియున్నారు. ఈ విషయమై పనిచురుకుగా జరుగగలదనియు, మూడవ సంపుటము సాధ్యమైనంతత్వరగా వెలువడగలదనియు ఆశించుచున్నాము.

మన స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో మూడు ఘట్టాలను నిరూపించుట జరిగినది. మొదటిది 1857 నుండి (భారత స్వాతంత్ర్యప్రథమసంగ్రామము) యీశతాబ్దాదిపరకు. ఈఘట్టములోనే భారతజాతీయ కాంగ్రెస్ స్థాపన జరిగినది. రెండవఘట్టము ఈ శతాబ్దాదినుండి 1920 వ సంవత్సరము వరకు ఈ కాలములో కాంగ్రెస్ ఒక మహా సంస్థగా అవతరించి భారతప్రజల స్వాతంత్ర్య కాంక్షలకు ప్రాతినిధ్యము వహించు జాతీయ సంస్థగా రూపొందినది. మూడవ ఘట్టమంతయును కాంగ్రెస్ అధ్వర్యమున జరిగిన స్వాతంత్ర్యోద్యమ వివరాలకు సంబంధించిన చరిత్ర. ఈ ఘట్టములోనే గాంధీమహాత్ముడు కాంగ్రెస్‌కు, భారతదేశానికి యేకైక నాయకుడుగా ఆమోదించబడి, సత్యాహింసలద్వారా స్వాతంత్ర్య పోరాటమును నడిపి, భారత దేశమునకు ఇంగ్లీషు పరిపాలన నుండి విముక్తికలిగించియుండిరి. ఈ విధముగా యీ మూడు ఘట్టాలకు సంబంధించిన చారిత్రక వివరాలు సమగ్రముగా క్రోడీకరించబడి ప్రకటించబడుట మిక్కిలి అవసరము.

మొదటి దశకు సంబంధించిన రెండు సంపుటాలు (హైద్రాబాదు స్వాతంత్ర్యోద్యమ చరిత్రనుగూర్చినవి) యిప్పటి వరకు ప్రకటించబడియున్నవి. ఈ సంపుటాలలో తెలంగాణకు సంబంధించిన వివరాలు సమగ్రముగా లేవను అభిప్రాయమొకటికలదు. అంతేకాక కొన్ని సందర్భాలలో స్వార్థప్రయోజనాల కొరకు అధికారమునకై పెనగులాడిన వ్యక్తులను స్వాతంత్ర్య యోధులుగా గ్రహించుట జరిగినదను అభిప్రాయమునుగూడ కొందరు పరిశోధకులు మాకు తెలిపియున్నారు. మొత్తముమీద యీ మొదటి రెండు సంపుటాలను చారిత్రక గ్రంథాలని చెప్పుటకన్న చరిత్రకు ఆధార సామగ్రిని యీయగల వివరణ గ్రంథాలని చెప్పుట బాగుండగలదు. అతి త్వరలోనే మిగిలిన సంపుటాల ప్రకటనగూడ జరుగగలదని యు, యిందువలన ఆంధ్ర ప్రదేశ్ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర పూర్తిగా తెలియగలదనియు విశ్వసించుచున్నాము.

బీద ప్రజోద్ధరణయే ప్రణాళికా లక్ష్యం

ఒంగోలులో పంచాయితీ సమితి సభ్యుల శిక్షణశిబిరంలో శ్రీడి.పి. మిశ్రా ఉద్ఘాటన

(మా విలేఖరి)

ఒంగోలు, జులై 9

ఒంగోలు పంచాయతీ సమితిసభ్యులకు యేర్పాటుచేయబడిన శిక్షణ శిబిరమునకు నిన్న ఉదయం శ్రీ డి. పి. వెంకయ్య ప్రారంభోత్సవము జరిపిరి. ఈశిక్షణ శిబిరము, యిక్కడ మూడు వర్గముల సభ్యుల నిమిత్తం మూడు వారములపాటు జరుగును. ఒంగోలు తాలూకాకుచెందిన ఐదుగురు పంచాయితీ సమితి సభ్యులు యీశిక్షణ శిబిరమునకు, పరిపాలనా రంగములలో శిక్షణ పొందుటకు హాజరయ్యారు.

ఈశిక్షణ శిబిరమునందు శ్రీయుతులు డి.పి. వెంకయ్య (జిల్లా పంచాయతీ ఆఫీసరు), పి. ఉమామహేశ్వరరావు (సమాజఅభివృద్ధి కేంద్రఅధికారి) శ్రీయుతులు సవరమ నాగేశ్వరరావు బి. కృష్ణార్జునరెడ్డి, ఆరేటి కోటయ్య బోధకులుగా పనిచేయుచుండిరి.

ఈశిక్షణ శిబిరము పంచాయతీ సమితుల సభ్యులకు పంచాయతీ చట్టము-నియమములు; పంచాయతీ పరిపాలన; సమాజవిస్తరణ-ప్రజల బాధ్యత, వ్యవసాయ విధానములు, పశుపోషణ రీతులు, స్వతంత్ర భారత దేశములో లఘుపరిశ్రమల ప్రాధాన్యము, విద్యుచ్ఛక్తి సరఫరా-మొదలగు సక్రమ పరిపాలకులకు అవసరమగు విషయములు బోధించుటకుగాను యేర్పాటుచేయబడెను.

ఈ శిక్షణ శిబిరము పర్యవేక్షించుటకు శ్రీయుతులు డి. పి. మిశ్రా (జాతీయ విస్తరణ-పార్లమెంటరీకార్యదర్శి) శ్రీ కె.బి.లాల్ (డిప్యూటీడెవలెప్ మెంటు కమీషనరు) యిచటి కరుదెంచిరి.

శిబిరమువద్ద యేర్పాటుచేయబడిన సభలో శ్రీమిశ్రా సభ్యులనుద్దేశించి మాట్లాడుచూ ప్రథమముగా యీఅధికార వికేంద్రీకరణము ఆంధ్రప్రదేశ్‌లోనూ, రాజస్థాన్‌లోనూ ప్రవేశపెట్టబడినవనియూ, వీటి ఫలితములను గూర్చి ప్రభుత్వమువారు జాగ్రత్తగా గమనించుచున్నారనియూ, యీవికేంద్రీకరణ పద్ధతి కేవలం ఒక విధానమేననియూ, గమ్యస్థానము కాదనియూ, మనదేశమ్ము సమాజాభివృద్ధి కేంద్రములు పదుగురేసంవత్సరములనుంచీ ప్రజలకు సేవ చేయుచున్నవనియూ, స్వాతంత్ర్యమైన మనదేశం నిరుద్యోగ సమస్య పారద్రోలుటకు యత్నించుచున్నదనియూ చెప్పిరి.

శ్రీమిశ్రా ప్రణాళికా విధానమును గురించి మాట్లాడుచూ మనదేశంలో యీప్రణాళికలన్నియూ పేదలసౌభాగ్యము కొరకు పేదతనం పారద్రోలుటకు ఏర్పరచబడినవనియూ, తక్కువ ఆదాయములకలవారికి, జీవితములో నిత్యావసరములను దీర్చుటకు యీ ప్రణాళికలు ఎంతో లాభకరమనీ అన్నారు.

ప్రజల నిత్య ఆదాయములుపెంచి లాభములు కూర్చుటకేఈ ప్రణాళికలు ప్రవేశపెట్టబడినవనియూ, వీటివలన సామాన్య అవసరములు విద్య, ఆహారము, గృహము, ఒట్టలు మొదలగునవి దీర్చవచ్చునవనియూ, ప్రజల సంపూర్ణ సహకారమున్నప్పుడే, ప్రభుత్వము ఆశయములు నెరవేరును" అని కూడా వారు వెల్లడిచేసిరి.

నేడు మన దేశములో వివిధవర్గములవారియందు ప్రజా ప్రతినిధులు తమ విధ్యుక్తధర్మము నెరవేర్చలేదను అపవాదున్నదనియూ, ఆ దురభిప్రాయము పోగొట్టుకొనుటకు ప్రయత్నించవలసిన అవసరమెంతయినా యున్నదనియూ, చెప్పిరి. నేడు మనదేశంలో అమలులోనున్న కుటుంబ ప్రణాళిక, గ్రామ ప్రణాళిక, పంచాయతీ ప్రణాళిక మొదలగు ప్రణాళికలద్వారా సహకారముతో కృషిచేద్దాము. ముఠాతగాదాలు విస్మరించి ఒక్క వుమ్మడిగా పనిచేద్దాము" అంటూ వివిధ శాఖలకుసంబంధించిన వర్గములద్వారా సమాజ విస్తరణ పథకమును విజయంచేయండి అని నుడివిరి.

ప్రభుత్వము నూతనముగా ప్రవేశపెట్టిన యీప్రక్రియ విజయవంతము కాగలదని వినిభవర్గములవారు ఆశించుచున్నారు.

ఒంగోలు పంచాయతీ కోర్టు ఎన్నికలు నిలుపుదల

శ్రీ ఓ. సీతాపతిరావు (రెవిన్యూ యిన్‌స్పెక్టరు, ఎన్నికల అధికారి) ఒంగోలు పంచాయతీకోర్టు ఎన్నికలునిర్వహిస్తూ ఒక అభ్యర్థికి వచ్చిన ఓట్లు లెక్కచేయు సందర్భమున జరిగిన గలాటావలన ఎన్నికలు నిలుపుచేయుచూ ఉత్తర్వు జారీచేసిరి. చేతులెత్తి, లెక్కించుట యీఎన్నికల విధానము.

తాత్కాలిక నీటి సరఫరా గురించి చర్చలు

ఒంగోలు పురపాలక సంఘ అత్యవసర సమావేశము శ్రీవరదా నారాయణరావు (చైర్మన్) అధ్యక్షతను జరిగెను.

ఈ మావేశమునందు యిటీవలనే ఒంగోలు పట్టణమునకు తాత్కాలిక నీటి సరఫరా నిమిత్తము రావించిన తెనాలి, గుంటూరు టాంకర్లఖర్చులకు నెలకు రు. 25 0/-లు మంజూరు చేసిరి. ఈసందర్భములో శ్రీకాట్రగడ్డ లక్ష్మయ్య (మునిసిపల్ కౌన్సిలర్) మాట్లాడుచూ, ఒంగోలులో తాత్కాలిక నీటి సరఫరా పథకముక్రింద వేలకొద్దిరూపాయలు ఖర్చుచేయబడుచున్ననూ, నీటియెద్దడితో బాధ పడుచున్న యీప్రజలు కనీసము కొంత నీరు అయిననూ పొందుటలేదనుట విచారకరమనియూ, అంతేగాకప్రజల కొరకు వుద్దేశింపబడిన యీటాంకర్లు ఎన్నో దఫాలు పోటులువారికి నీరు యిచ్చుచున్నారనియూ చెప్పిరి.

ఒంగోలులో యిటీవలతాత్కాలికముగా నెలకొల్పబడిన అగ్నినిర్వాపక కేంద్రమును మరియొక ఎనిమిదినెలలపాటు వుంచుటకు ప్రభుత్వమువారిని కోరుటకు తీర్మానించిరి.

ఈపట్టణమునకు కూడలి స్థానము నందుయున్న స్థానిక పి.వి.ఆర్.యం. హైస్కూలునందు నాల్గవ ఫారములో విద్యార్థుల ఉపయోగార్థము మూడవ సెక్షను ప్రారంభించుటకు, ఒకటవ ఫారమునందు నాల్గవ సెక్షను ప్రారంభించుటకు కౌన్సిల్ వారుతీర్మానించిరి.

స్థానిక న్యాయవాదిగా పనిచేయుచున్న శ్రీపెద్దిబొట్ల రామచంద్రరావును పురపాలకసంఘ కోర్టు వ్యవహారములలోసలహాలొసంగుటకుకౌన్సిలువారు నియమించుచూ తీర్మానించిరి.

శ్రీశృంగేరి పీఠాధిపతులకు ఘనస్వాగతమునకు ఏర్పాట్లు

పురపాలక సంఘ ప్రత్యేక సమావేశములో ఒంగోలుకు వచ్చుచున్న శ్రీజగద్గురు శృంగేరి పీఠాధిపతులకు ఘనస్వాగతము ఇచ్చుటకు తగుసన్నాహములుచేయుటకు తీర్మానించిరి.

టంగుటూరు విద్యుచ్ఛక్తి పథకము మంజూరు

శ్రీరొండా నారపరెడ్డి (ఎం. పి.) మాపలేఖరితోమాట్లాడుచూ, ఒంగోలు తాలూకాకు చెందిన టంగుటూరు గ్రామ విద్యుచ్ఛక్తి పథకము అమలు జరుపుటకు ప్రభుత్వమువారు తీర్మానించిరనియూ, దీనివలన పరిసర ప్రాంతములవారు యెంతో లాభించుదురనియూ అల్లూరు, టంగుటూరు, ఈతముక్కల, కొత్తపట్నం మొదలగు గ్రామములు వ్యవసాయ పద్ధతులకు తదితర సామాన్యపద్ధతులకు పుపయోగింపబడుననియూ చెప్పిరి.

ప్రభుత్వమువారు మడనూరు-మోటుమల రోడ్డు క్రొత్తపట్నము మీదుగా నిర్మించుటకు 4 న్నర లక్షల రూపాయలు మంజూరుచేయబడినవనియూ ప్రభుత్వమువారు చెండర్లుకూడా పిలువబోవుచున్నారనియూ చెప్పిరి. ఈసందర్భములో దాదాపు రెండు సంవత్సరములనుంచి ప్రజలకు కృషిచేయుచున్న శ్రీరొండా నారపరెడ్డి, శ్రీచింతారామచంద్రారెడ్డి

డిసెంబర్ నెలాఖరులోగా ఈ జిల్లా గ్రంథాలయ సంఘమునకు 50 గ్రంథాలయములను 100 పంచాయతీలను 100 మంది వ్యక్తిగత సాధారణ సభ్యులను 25మంది యావజ్జీవ సభ్యులను చేర్పించుటకు నిర్ణయించట మయినది.

ఈ సమావేశానికి ప్రత్యేకాహ్వానం మీద విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ అధ్యక్షులు శ్రీ కోటాటి నారాయణరావు, ఉపాధ్యక్షులు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య, కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం సంఘం వెంటనే చేయదగిన కార్యక్రమములను గూర్చి గావించిన సూచనలను విని వీనినమలు జరుపుటకయి కార్యదర్శికి అధికారము యివ్వడమయినది. లోకల్ లైబ్రరీ అథారటీలక్రింద పనిచేస్తున్న గ్రంథాలయాల సిబ్బందికి సంబంధించిన సర్వీసు నిబంధనలు రూపొందించుటలోను వారికివ్వవలసిన ఇంక్రిమెంట్లు, సెలవు జీతములు చెల్లించుటలోను ప్రభుత్వంవారు జాప్యం చేస్తున్నందుకు విచారం ప్రకటిస్తూ తీర్మానించడమైనది. ఈ విషయములో సత్వరచర్య గయికొని గ్రంథాలయోద్యోగులకు ప్రోత్సాహకరముగా నుండే జీతభత్యములనేర్పాటు చేయవలసినదిగా విద్యామంత్రిని కోరడమైనది.

గుంటూరుజిల్లా గ్రంథాలయ సంఘ సమావేశం

(స్వ. వి.)

గుంటూరు, జులై 9

గుంటూరుజిల్లా గ్రంథాలయ సంఘ కార్యవర్గ సమావేశము శ్రీ సరస్వతీ గ్రంథాలయంలో ఉపాధ్యక్షులు శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త అధ్యక్షతను జరిగింది. ఈ సమావేశంలో దిగువ తీర్మానాలు గావించారు.

81వ ఆంధ్ర ప్రదేశ గ్రంథాలయ మహాసభను గుంటూరులో జరుపుటకు జిల్లాసంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ అశ్వపల్లి బ్రహ్మానందరావు ఆహ్వానించినందుకు తమ హర్షమును ప్రకటిస్తూ దీనికి అవసరమయిన సర్వవిధములయిన సహకారము అందించుటకు సంఘంవారు తమ సంసిద్ధతను ప్రకటిస్తున్నారు.

* బాతాఖానీ *

నిన్ననే కాబోలు - చంటిపాపను ఒళ్ళో కూర్చోపెట్టుకొని "రఘుపతి రాఘవ రాజారాం, పతిత పావన సీతారాం, ఈశ్వర అల్లా తేరే నాం, సబ్ కో సన్మతి దే భగవాన్" అని భజన చేయిస్తుండగా వచ్చి కూర్చుండు వాజమ్మ.

"ఏం నాయనా! లేనిపోని శక్తులు భగవంతుడికున్నాయని దురభిప్రాయాలు పుట్టించేభజనలు ఆపసిప్రాయం నుంచి ఎందుకలా నేర్పుతావు?" అన్నాడు వస్తూనే వాజమ్మ. నాకు తెలిసినంతమట్టుకు వాజమ్మ అస్తికుడే, మరి యీధోరణి ఏమిటా అని ఆశ్చర్యపోయాను.

వాడే అందుకున్నాడు: "భగవంతుడికి అన్నిశక్తులూ ఉన్నాయేమోగాని అందరికీ సన్మతి ప్రసాదించేశక్తి మాత్రం లేదు. ఒకవేళ ఆశక్తి ఉన్నట్లయితే సమ్మె చేయదలుచుకున్న కేంద్రోద్యోగులకు వారిని సమ్మెకు పురికొల్పుతున్న వృత్తినాయకులకు ఆ సన్మతి ఎందుకిచ్చి ఉండే వాడు కాడు?" వాజమ్మ లాజిక్ అంతా అంతఃప్రేరణతో కూడి ఉంటుంది.

ఏవో కష్టనష్టాలుంటేనే సమ్మె చేస్తారుగాని సరదాకు సమ్మె చెయ్యరు కదా, సమ్మెదార్లపట్ల సానుభూతి చూపాలి-అన్నాను.

"వాళ్ళకొచ్చిన కష్టాలు నష్టాలూ ఏమిటినాయనా? రాష్ట్రప్రభుత్వంలోయు డి.సి. తెచ్చుకొనే జీతం కేంద్ర ప్రభుత్వంలో చప్రాసీ తెచ్చుకుంటాడే! మరి ధరలు పెరిగింది కేంద్రసిబ్బందికేగాని రాష్ట్ర సిబ్బందికికాదు కాబోలు! హెచ్చు జీతాలవాళ్ళే ఇంకా కావాలని సమ్మెచేస్తుంటే లొచ్చుజీతగాళ్ళమాటేమిటి? అయినాకాంగ్రెసు సోషలిజాన్ని తూర్పారబట్టే ప్రతిపక్షాలన్నీ ముఖ్యంగా కమ్యూనిస్టులు కేంద్ర సిబ్బంది సమ్మెకు ఏ సోషలిజం దృష్ట్యా నాయకత్వం వహిస్తున్నారు? తక్కువ జీతగాళ్ళ విషయంగాని అసలే ఉద్యోగాల్లేని వాళ్ళవిషయంగాని పట్టించుకోకుండా హెచ్చు జీతాలవాళ్ళనే ఇంకా సంపాదించుకోడానికి పురికొల్పడం మరి సోషలిజానికే దారితీస్తుందా? అందుకనే యీ లక్ష్యశుద్ధిలేని మనదేశపు ప్రతిపక్షాలంటే నాకు పూచిక పుల్లంత లక్ష్యం కూడా ఉండదు" అని వాజమ్మ వాపోవడం ప్రారంభించాడు.

అయినా ఇప్పుడు యీ సోషలిజాలూ, సిద్ధాంతాలూ దేనికిలే, కేంద్ర సిబ్బంది సమ్మె చేయదలిచింది, ధరలు ఎక్కువగా ఉన్నాయి కనుక ధరల స్థాయినిబట్టి జీతాలు కావాలని కోరడంలో తేసబబు ఏమిటి-అన్నాను.

వాజమ్మ కొంత ఆవేశపడుతూ ఇలా మొదలు పెట్టాడు: "అయితే ధరల ప్రకారంజీతాలనేది ఒకసిద్ధాంతమన్నమాట. ధరలు వాటిష్టంవచ్చినట్లు పెరుగుతాయి వాటిని పెంచేవాళ్లు ఉన్నారు కాబట్టి మరి ఆ ధరలతోపాటు దేశంలో డబ్బు ఎక్కడినుండి పెరుగుతుంది? ధరలు పెంచడం కొందరి చేతుల్లోఉన్నపనేగానిదేశంలో కోశాగారాన్ని పెంచడం ఎవరి చేతుల్లోపనినాయనా? ఇప్పటికే మనం భిక్షాపాత్ర పట్టుకు తిరుగుతున్నాం. ఇలా జీతాలు పెంచుకుంటూ కూర్చుంటే ఎన్ని ప్రణాళికలు పోయినా మన భిక్షాపాత్రే మనకు మిగులుతుంది. అయినా ధరలనుబట్టి జీతాలనే సిద్ధాంతాన్ని ఆ మోది తేస్తే ధరలుపెంచే దళారీల్ని కేపిటలిస్టుల్ని ప్రోత్సహించినట్లే అవుతుంది. నేటి ధరల్నిబట్టి నేటికి జీతాలేర్పాటుచేస్తే ఆ ధరలు పెంచేముఠా రేపు ధరల్ని మరింకాస్త పెంచకుండా ఊరుకుంటారా? ఇలా ధరలు-జీతాలూ సమానాంతరేఖల్లాగా పరిగెడుతూ ఉండేట్లయితే దేశానికి మోక్షం ఎప్పుడు?"

అందుకని చాలీచాలని తిండితో ఉద్యోగులు బాధపడాల్సిందేనంటావా వాజమ్మా-అన్నాను.

"బాధ ఎక్కడ ఉందోయ్! వృత్తి నాయకుల మాటలు విని మోసపోవడంలోఉంది తమ నాయకత్వవృత్తిని నిలబెట్టుకోడానికి ఆ నాయకులువచ్చి సమ్మెచెయ్ అంటారు, అంతమాత్రాన చదువుకున్న పిండాలుకదా విచక్షణ లేకుండా దేశ పరిస్థితులేమిటో తోటివారి జీవితాలేలా ఉన్నాయో గ్రహింపు లేకుండా గొర్రెదాటుగా సమ్మెలంటే సమ్మెఅని గంగవెర్రిలెత్తడమేనా కర్తవ్యం? మాట్లాడలేం? అయినా ఎందుకయ్యా యీ కేంద్రోద్యోగులకు జీతాలు పెంచడం? రైట్లు ఇంకా ఆలస్యంగా నడిపించడానికా? ఉత్తరాలు మంచి మంచి ప్రతికలు చప్పగా డైరెక్టబ్యాడా చేయమని ప్రోత్సహించడానికా? చేతిలో పని కదా అని ఇష్టంవచ్చినట్లు అత్యంతరాలు చెబుతూ బిల్స్ఆలస్యం చెయ్యమనడానికా? జీతాలతోపాటు లంచాలరేటు కూడా పెంచుకోడానికా? మరింతపని ఎగగొట్టి పైరవీల్లో తిరగడానికా? ఎందుకు జీతాలు హెచ్చించాలి?" అంటూ వాజమ్మ ఉద్రిక్తుడయ్యాడు.

ఇదుగో వాజమ్మా, యీ లోపాలు ప్రతిప్రభుత్వ సర్వీసులోను ఉన్నాయి. అందుకని జీతాల సమస్యకు లోపాల సమస్యకు ముడిపెట్టకు-అన్నాను.

"మరి జీతాలెంత వచ్చినా నిజాయితీ సామర్థ్యం పెరగకపోతే ఎందుకయ్యా, యీ ఖర్చుఅంతా, తగలెయ్యనా?" అన్నాడు వాజమ్మ.

అది వేరే విషయం- అన్నాను ముక్తసరిగా.

"ప్రభుత్వ వ్యవస్థల్లో నిజాయితీ సామర్థ్యం పెంపొందాలంటే నాకొక్క చేదారి కనిపిస్తున్నది.

ఎంత నిర్లక్ష్యముగా పనిచేసినా మన ఉద్యోగము ఎక్కడికీ పోదులే అనే భావం ఉద్యోగులలోంచి తొలగాలి. "సెక్యూరిటీ ఆఫ్ జాబ్" లేకుండా పదయినా బిల్లు ప్యాస్ చేసి ఆతరువాత జీతాలు హెచ్చిస్తే జీతాలకోసం చేసే ఖర్చు వృథా కాదనుకుంటాను".

నీ ఉద్దేశం మంచిదేగాని, ఉద్యోగులు విన్నారంటేకరుస్తారు-అన్నాను.

"విచక్షణాబుద్ధి లేకుండా సమ్మె చేయగలవాళ్ళు ఏమన్నాచేయగలరు" అన్నాడు వాజమ్మ.

అంతా బాగుందిగాని, నువ్వింతకూ ఏమంటావ్?-అన్నాను.

"ఏముంది? సమ్మె చేయడం మన పేద దేశంలో పనికిరాదు. కోట్లాది నిరుద్యోగులుండే దేశములో సమ్మె చేయడమంత అజ్ఞత మరోటి ఉండదు. అదీకాక రేపురైళ్ళునడవకపోయినా, టెలిఫోన్‌లు మోగకపోయినా, ఉత్తరాలు- మనియార్డర్‌లు- పార్సిళ్లు కదలక పోయినా మామూలు పౌరుడు తనకు జరిగిన అసౌకర్యము దృష్ట్యా ఆగ్రహిస్తాడేగాని సమ్మెచేసే ఉద్యోగుల డిమాండ్ల లోపాలోపాల్ని చర్చించుకోడానికి మనస్సు పెట్టడు. అందువలన కేంద్రోద్యోగుల సమ్మెకు ప్రజా సామఖూతి ఏమాత్రం ఉండదు" అని వాజమ్మ తేల్చాడు.

మరిపాపం, వాళ్ళకు గత్యంతరం ఏమిటంటావు-అన్నాను.

వాజమ్మ అందుకున్నాడు: "అదే చెప్పబోతున్నాను. ధరలనుబట్టి జీతాలు అనే సిద్ధాంతం వదులుకోవాలి. చేతనయితే, బలంఉంటే, ఐకమత్యం ఉంటే ప్రభుత్వాన్ని ధరలు తగ్గించాలంటూ కోరుతూ సమ్మె చేయాలి. ధరలుతగ్గించేవరకూ సమ్మెచేస్తామంటే దేశస్తులందరి సానుభూతి ఉంటుంది, ధరలుతగ్గితే అందరికీ సౌఖ్యమేకనుక, కాబట్టి ఉద్యోగులకుబలంఉంటే ధరలు తగ్గాలన్న డిమాండుపెట్టి సమ్మెచెయ్యమను; ప్రభుత్వానికి సామర్థ్యం ఉంటే జీతాలు పెంచడం మానేసి ధరల్ని తగ్గించమను. ఇందువలనప్రణాళికలూ సడుస్తాయి, ప్రజలూ సౌఖ్యపడ్తారు".

తారక మంత్రం బోధించావుగాని, ఆ మంత్రాన్ని ఉపాసించే శక్తి సామర్థ్యాలు ఉద్యోగుల దగ్గిరా లేవు, ప్రభుత్వము దగ్గిరా లేవు-అన్నాను.

"అయితే సమ్మె విరమించు కోడమో, సమ్మె పరాజితం కావడమో-ఏదోజరగాలి" అన్నాడు బల్లగుద్దుతూ వాజమ్మ.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

దరఖాస్తులలో కుల ప్రసక్తికి స్వస్తి

కేంద్రప్రభుత్వసూచనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించినదని ముఖ్యమంత్రి

హైద్రాబాదు, జులై 9

ఉద్యోగాలకు దరఖాస్తులు, బైళ్ళు, పోలీసు, విద్య, ఉద్యోగాలు యితర శాఖలలో ఉండే రికార్డులు, వివిధ ఫారాలలో కులప్రసక్తిని రద్దుచేయాలనే భారత ప్రభుత్వం సూచనను రాష్ట్రప్రభుత్వం అంగీకరించినదని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు శాసన సభలో శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

పరిపాలనా కారణాలు, చట్టబద్ధమయిన నిబంధనలకు అవసరమయితే తప్ప కులప్రసక్తి ఉండరాదని భారత ప్రభుత్వం సూచించినది.

పోచంపాడు ప్రాజెక్టు

విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు శ్రీ మందపాట నాగిరెడ్డిప్రశ్నకు జవాబిస్తూ గత ఏప్రిల్‌లో పోచంపాడు ప్రాజెక్టుపై ఆంధ్ర, బొంబాయి ప్రభుత్వాల మధ్య చర్చలు జరిగినవనీ, బొంబాయి ప్రభుత్వజాబ

రష్యన్ జానపద కథ:

జిత్తులమారి రైతు

ఆనగా ఆనగా ఒక ముసలమ్మ. ఆముసలమ్మకు యిద్దరు కొడుకులుండేవారు. ఒక కొడుకు పనిపోయాడు. రెండవ కొడుకు యేదో పనిమీద దూరదేశం వెళ్ళిపోయాడు.

రెండవ కొడుకు దూరదేశం వెళ్లిపోయిన మూడవనాడు ఒక సైనికుడు ముసలమ్మ యింటికి వచ్చాడు.

"ఈరాత్రికిక్కడ పడుకోనిస్తారా మామ్మగారూ?" అని అడిగాడా సైనికుడు.

"రా, నాయనా రా. ఎక్కడి నుంచి వస్తున్నావు బాబూ"

"పరలోకంనుంచి వస్తున్నాను మామ్మగారూ"

"అలాగా నాయనా? కొద్దిరోజుల క్రితమే నా కొడుకు చనిపోయాడు. నీకుగాని అక్కడ కనబడ్డాడా నాయనా?"

"కనపడటమేమిటమ్మా ఆ అబ్బాయీ నేనూ ఒకచోట ఉంటుండే వాళ్లం."

"అలాగా నాయనా!"

"ఆ లోకంలో మీ అబ్బాయి కొంగలను కాస్తున్నాడు అమ్మమ్మగారూ."

"అయ్యో నా తండ్రికింత కష్టమొచ్చిపోయింది! చాలా బాధలు పడుతున్నాడు గాబోలు"

"ఇంకా బాధలని చిన్నగా అంటావు. కొంగల సంగతి మీకు తెలియదూ? ఒకటిటు పారిపోతుంటే మరొకటటు పారిపోతుంది.

"పాపం నా తండ్రి యెంత బాధ పడిపోతున్నాడు!"

"వంటినిండా గుడ్డయినా లేదు మామ్మగారూ. చింకిపాతలతో తిరుగుతున్నాడు."

"అలాగా నాయనా? నా దగ్గర నలభై గజాల కొత్తగుడ్డా, పది రూబుళ్ళూ ఉన్నాయి. వాటిని పట్టుకెళ్ళి మా అబ్బాయికిస్తావా నాయనా?" అని ముసలమ్మ అడిగింది.

"తప్పకుండా తీసుకెళతాను మామ్మగారూ"

కొద్దిరోజుల తర్వాత ముసలమ్మ రెండవ కొడుకు దూరదేశాలనుండి తిరిగి వచ్చాడు.

"నువ్వు ఊరికి పోయాక పరలోకంనుండి ఒక మనిషి వచ్చాడు నాయనా. చనిపోయిన తమ్ముణ్ణి గురించి అంతా చెప్పాడు. పరలోకం నుంచి వచ్చిన ఆ మనిషీ, తమ్ముడూ ఒకే చోట ఉంటున్నారట. తమ్మునికి యివ్వమని 40 గజాల కొత్త గుడ్డా, 10 రూబుళ్ళూ పంపించాను" అని కొడుకుతో చెప్పిందా ముసలమ్మ.

"ఓసీ పిచ్చిదానా, యెంతపని చేశావు! నీకంటే తెలివి తక్కువ వాళ్ళెవరైనా ఉంటారా? నేనిప్పుడే యిల్లు విడిచి వెళ్లిపోతున్నాను. ఈ ప్రపంచంలో నీకంటే తెలివి తక్కువవాళ్ళెవరైనా కనబడినప్పుడే ఇంటికి తిరిగి వస్తాను" అంటూ కొడుకు ఇంట్లోంచి వెళ్ళిపోయాడు.

అలా పోతూ పోతూ ఒక గ్రామం చేరుకున్నాడు. ఆ గ్రామం ఒక జమీందారుది. మన రైతు యువకుడు గ్రామంలోంచి పోతుంటే జమీందారు గారి ధాన్యపు కొట్టు ప్రక్కన ఒక ఆడు పంది దాని పిల్లలతో సహా మేస్తూ కనబడింది. రైతు ఆ పందిని చూడగానే దానికి నమస్కారం చేయటము మొదలుపెట్టాడు.

జమీందారుగారి భార్య, కిటికీలోంచి అది చూచి తన పనిమనిషిని పిలిచి యిలా చెప్పింది:

"ఆ రైతును పిలిచి యెందుకలా నమస్కారం చేస్తున్నాడో కనుక్కో"

పనిమనిషి వెళ్లి రైతుతో యిలా అడిగింది:

"ఎందుకలా పందికి నమస్కారం పెడుతున్నావు?"

"ఈ పంది నా భార్యకు దగ్గరి బంధువు. నా కొడుక్కి పెళ్లి చేయబోతున్నాను. పెండ్లికి యీ పందినీ, దాని పిల్లల్నీ పంపిస్తుందేమో మీ అమ్మగార్ని అడుగు" అన్నాడు రైతు.

ఆ విషయాన్ని జమీందారిణి విని యిలా అన్నది:

"ఎంతటి మూర్ఖుడు. పెళ్లికి పందులను పిలవటమేమిటి? ఐనా, జనము అంతా వింటి చూచి నవ్వేట్టు చేద్దాము. నా "ఫర్ కోటు తీసుకొచ్చి ఆ పందికి తొడిగియ. దోడు గుర్రాల బండినికూడా సిద్ధం చేయి ంచు. పెళ్ళికి దర్జాగా బండిలో పంపుదాము"

ఆమె చెప్పిన విధంగానే పందులకు దుస్తులు వేసి, జోడు గుర్రాల బండిలో కూర్చోబెట్టి రైతుకు అప్పజెప్పారు. రైతు బండిని తోలుకొని వెళ్లిపోయాడు.

వేటకు పోయిన జమీందారు తిరిగి వచ్చేటప్పటికి జమీందారిణి పగలబడి నవ్వుతూ యిలా అన్నది:

"మీరు లేకపోయారుగాని, పొట్ట చెక్కలయ్యేట్టు నవ్వి ఉండేవారు. ఒక రైతు వచ్చి మన పందికి నమస్కారం చేస్తూ తన కొడుకు పెళ్ళికి రమ్మని పిలిచాడు"

"నువ్వేం చేసి ఉంటావో నేను చెప్పగలను లే. పందినీ, పంది పిల్లల్నీ వాడికి ఇచ్చేసి ఉంటావు"

"అవును వాటిని జోడుగుర్రాల బండిలో యెక్కించి వాడితో పంపాను" అన్నది జమీందారిణి.

"ఏ వూరు వాడిది?"

"నాకు తెలియదే"

"ఐతే నువ్వే మూర్ఖురాలివి. వాడు కాదు" అన్నాడు జమీందారు.

ఆ లా తెలివితక్కువగా ప్రవర్తించినందుకు జమీందారిణిమీద జమీందారుకు పట్టలేని కోపము వచ్చింది. వెంటనే గుర్రాన్ని యెక్కి ఆ రైతును వెదకటానికి బయల్దేరాడు.

ఎవరో వెనుకవస్తున్నట్టు కనిపెట్టగానే రైతు జోడు గుర్రాలబండిని బాటలోంచి తప్పించి, ప్రక్కనున్న అడివిలో దాచేశాడు. తర్వాత మళ్ళీ వచ్చి తనటోపీని తీసి ప్రక్కన పెట్టుకొని బాట దగ్గర కూర్చున్నాడు.

గుర్రంమీద వస్తున్న జమీందారు అతనినిచూచి "ఎవరైన రైతు జోడు గుర్రాలబండిలో యిటుపోయాడా అని అడిగాడు."

"అవును దొరా, చూచాను. వాడు చాలా కాలంక్రితమే ఇటుపోయాడు."

"ఎటుపోయాడు వాడు? వాడిని నేను పట్టుకోవాలి"

"వాడిని పట్టుకోవటం చాలా కష్టం. చాలాదూరం వెళ్ళిపోయి ఉంటాడు. ఐనా మీకీ శ్రాంతాలు కూడా తెలియవాయె. దారితప్పి పోవచ్చు"

"పోనీ నా బదులుగా నువ్వువెళ్లి వాడిని పట్టుకు రాగలవా?" అని జమీందారు అడిగాడు.

"అబ్బో, లేదుదొరా నేనువెళ్ళను. ఈ నేలమీద ఉన్న టోపీక్రింద ఒక డేగవున్నది. దానిని నేను కాపాడుతూ ఉండాలి.

"నేను దానినిచూస్తూ ఉంటానులే నీవువెళ్ళి వాడిని పట్టుకురా"

"అమ్మ బాబో నేను వెళ్ళను. అది చాలా విలువైన పక్షి. అది పోయిందంటే మాదొర నన్ను చంపేస్తాడు"

"దాని ఖరీదెంత?"

"మూడు వందల రూబుళ్ళు"

"ఐతే భయపడకు డేగపోయిందంటే ఆడబ్బు నేనిచ్చుకొంటాను.

"అమ్మ బాబో నేవెళ్ళను"

"సరే నామాటలో నీకు నమ్మకం లేకపోతే ఈ మూడు వందల రూబుళ్లు నీ దగ్గర ఉంచుకో. ఇకనైనా వెళ్లి వాడిని పట్టుకొస్తావా?"

రైతు ఆమూడు వందల రూబుళ్లూ తీసుకొని జమీందారు గుర్రాన్ని యెక్కి అడివిలోకి ఉడాయించాడు. జమీందారు టోపీ ప్రక్కనకూర్చొని కాపలా కాయసాగాడు. అలాకొన్ని గంటల కాలం గడిచి పోయింది. సూర్యుడు అస్తమించసాగాడు. కాని పోయిన ఆరైతు తిరిగి రాలేదు.

"అసలు యీ టోపీక్రింద డేగ ఉన్నదో లేదో చూస్తాను. డేగవున్నట్లయితే వాడు తిరిగివస్తాడు. లేకపోయినట్లయితే నేనిక్కడకూర్చొని నట్టుకు లాభంయేమిటి?" అనుకుంటూ జమీందారు టోపీని యెత్తిచూశాడు. కాని దానిక్రింద యేమీలేదు.

"ఆరి దొంగముండా కొడకా! నాభార్యను మోసగించినవాడూ నీడే అయి వుంటాడు"అంటూ జమీందారు ఆశ్చర్యపోయాడు.

నెమ్మదిగాలేచి ఇంటి ముఖము పట్టాడు. మన రైతుమాత్రం అప్పటికే యింటికి చేరుకున్నాడు.

తల్లిని దగ్గరకు పిలిచి ఇలా అన్నాడు:

"అమ్మా, నేనిక యెక్కడికీపోను. నీవు ఒక్కతివే తెలివి తక్కువదాని పనుకొన్నాను. కాని యీ ప్రపంచంలో తెలివి తక్కువవాళ్ళు కావలసినంతమంది ఉన్నారు. కాబట్టి నీదగ్గరే ఉంటాను"

నీతులు-నిర్వచనాలు:

సత్యం జయిస్తుంది

శ్రీ త్రిపురనేని జయదేవ్

ఏనాటికయినా సత్యం గెలుస్తుందనడానికి ఆధారమేమిటో తెలియదు. ధర్మమే జయిస్తుందనడం కూడా నాకు ఆధారరహితంగానే కన్పిస్తున్నది. ఎప్పటికో ఒకప్పటికి నిజం బైటపడుతుందనీ, ధర్మం గెలుస్తుందనీ మనం అనుకొంటాం. అలా జరగాలని మనం ఆశిస్తాం కూడా. జరిగితే మంచిదేగాని, నిజంగా జరుగుతుందా అనేదే అనుమానం.

సత్యము గెలుస్తుందన్న విషయాన్ని గూడా మనం గట్టిగా నమ్మడంలేదు. నమ్మితే, గెలిచిందంతా సత్యమని ఒప్పుకోవడానికి అభ్యంతరం దేనికి? సత్యము గెలిస్తే గెలవొచ్చు కాని అసత్యాలు, అధర్మాలు, అన్యాయాలు గూడా ఒక్కొక్కసారి కళ్ళు మిరిమిట్లుగొల్పేలా విజయాన్ని సాధిస్తాయి. మరివాటినీ మనం సత్యాలనీ, న్యాయాలనీ, ధర్మాలనీ అనగలమా? జయాపజయాలనుబట్టి వీటిలోని యదార్థాలను, న్యాయాన్యాయాలను, ధర్మాధర్మాలను నిర్ణయించడం భావ్యమవుతుందా అన్నదే ప్రశ్న.

గడచిన ప్రపంచయుద్ధంలో జర్మనీ సాధించిన విజయాలు, మిత్రరాజ్యాలను విభ్రాంతం చేశాయి. కనీవినీ ఎరుగని వేగంతో జర్మను సైన్యాలు ముందుకు జొచ్చుకుపోయి, దేశాలకు దేశాలను ఆక్రమించాయి. మరి జర్మను వారిది ధర్మమేనని ఒప్పుకోగలమా? ఎంతమాత్రం అంగీకరించం. ఆటు జపానుగూడా అంతే. ఉప్పెనలా విరుచుకుపడి, తూర్పు దిశను దద్దరిల్ల జేసింది. బర్మాను ఆక్రమించింది. మనదేశంలో ప్రవేశించి మన పట్టణాల మీద బాంబులు వేసింది. అప్పట్లో జపాను అంతంత విజయాలను సాధించింది గనుక దానిది ధర్మపక్షమని అనగలమా? ఎంతమాత్రంకాదు. ఐతే అంతిమ విజయం విషయమేమిటని అడగవచ్చు. చిట్టచివరకు అక్షరాజ్యాలు ఓడిపోయినమాటా, మిత్రరాజ్యాలు గెల్చిన మాటా నిజమే! చివరికి గెల్చినవారిదే ధర్మపక్షమనడానికిగూడా చాలా అడ్డంకులున్నాయి. అంతిమవిజయమే ధర్మానికి విజయం అనడంలో గూడా అంత లబ్జు లేదనుకొంటాను.

వాలి సుగ్రీవుల పోరాటంలో సుగ్రీవుడు గెలిచాడు. రామ రావణ యుద్ధంలో రాముడు గెలిచాడు. అలాగే కురుపాండవ యుద్ధంలో పాండవులు గెలిచారు. కాని ఆయా యుద్ధాలలో గెల్చినవారెంత దుర్మార్గానికి ఒడిగట్టిందీ, ఎంత అధర్మానికి పాలుపడిందీ, కవిరాజు, శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరిగారి గ్రంథాలు బైటపెడుతున్నాయి.

ఇటీవలే దేశంలో, స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగాయి. దాదాపు అన్ని రాజకీయ పార్టీలూ యిందులో పాల్గొన్నాయి. కొందరు గెలిచారు. మరికొందరు ఓడిపోయారు. వీటినిబట్టి సత్యాన్నీ, ధర్మాన్నీ నిర్ణయించడం సబబు కాదేమోననుకొంటాను. సిరులకు నెలవైన ఆంధ్రప్రదేశ్‌లోని ఒకానొక పట్టణంనుండీ ఈ మధ్యనే నా మిత్రుడొకడు వచ్చాడు. అక్కడ జరిగిన మునిసిపల్ ఎన్నికల తతంగాన్ని చెబుతుంటే, ధర్మం లేకపోతే పీడాపోయింది-పరిస్థితులింత అధ్వాన్నంగావుంటే అసలు దేశమేమయ్యేట్టు అనిపించింది.

రగడ-సీట్ల పంపకం దగ్గరనుండీ ప్రారంభమైందట. అక్కాచెల్లెళ్ళు బంధుత్వాలు, కులాలు, ముఠాలు, పార్టీలూ, మొఖమాటాలూ బెదిరింపులు పెచ్చుమీరి పోయాయట. మరి ఒక్క వార్డులోనే రెండు పక్షాల వారూ కలిసి, కనీసం లక్ష రూపాయలైనా ఖర్చుచేసి ఉంటారట! కర్రలు, కత్తులు ఉపయోగించడం కూడా జరిగిందట! ఒక ముఠావారు, ఎదుటి ముఠావారి ఓటర్లను రాకుండా బెదిరిస్తే, ఆ ముఠావారికి ఈ ముఠావారికి పెద్ద కొట్లాట జరిగిందట.

అయితే యింత రభస ఎందుకు జరిగినట్టు? ఇంత డబ్బు ఎందుకు ఖర్చు చేసినట్టు? ప్రజాసేవకోసం అని సమాధానం! ప్రజాసేవ చెయ్యాలన్న ధ్యేయమే నీకు నిజంగా ఉంటే, అందుకు ఈ పదవులు ప్రతిబంధకాలే గాని, ఏ విధంగానూ దోహదకారి కాజాలవుగదా! మరెందుకీ ప్రాకులాట? ఆ లక్ష రూపాయలతో ఆవాడ్డకు చక్కని రోడ్లు వేయించవచ్చు. లేదా ఆసుపత్రి కట్టించవచ్చు. పాఠశాల నిర్మించవచ్చు. అథవా-అనాథ శరణాలయం కట్టించినా బాగుండిపోను. దురదృష్ట వశాత్తూ వీరెవరూ అలాంటి పనులు చేయరు. చేస్తారని గూడా మనం ఆశించ నవసరంలేదు.

గాంధీజీని మించిన నిస్వార్థ ప్రజాసేవకుణ్ణి మనం చూపెట్టబోవడం కష్టమే అయినా బాపూజీ బ్రతికున్నంతకాలం పదవులకోసం ప్రాకులాడలేదు. జీసస్‌ను మించిన మానవతావాదిని చూపడం సులభం కాదు. అయితే పదవికోసం జీసస్ వేలూ-లక్షలూ ఖర్చుపెట్టలేదు. ప్రజాసేవే ధ్యేయంగా భావించుకొన్నవారు బుద్ధునిలా, ఉన్న బంధనాలన్నీ తెంపుకొంటారుగాని ఇప్పుడు మనం చెప్పుకొన్న కొన్ని లర్లలా పోటాపోటీలు పడరు.

అధికార దాహం, పదవీ కాంక్ష ముందు ఈనాడు అన్ని విలువలూ త్యాగం చేయబడుతున్నాయి. అధ మాధమమైన, అమానుషమైన మార్గాలను మానవుడు నిస్సంకోచంగా అనుసరిస్తున్నాడు. డబ్బుతో, బలంతో, కుల తత్వంతో, బెదిరింపులతో, విజయం సాధించాలని చూస్తున్నాడు. కొన్నిసార్లు విజయుడౌతున్నాడు కూడా. కాని అంతమాత్రాన అతను ధర్మమూర్తి అనిగానీ, న్యాయ వర్తనుడని గానీ అనలేం. జయాపజయాలకూ, సత్యాసత్యాలకూ ఎక్కడా పొంతన లేదు.

ఒకానొక మునిసిపాలిటీలో పరమ కరోక్కోటకుడు, అఖండ విజయం సాధించగా, అతని ప్రత్యర్థి "నిజమైన పెద్ద మనిషి, సత్య సంధుడు" డిపాజిట్టు పోగొట్టుకొన్నాడు. న్యాయంగా, ధర్మంగా, సత్యంగా ఉంటున్న వ్యక్తులు బ్రతుకుదెరువు గూడా లేకుండా అల్లాడిపోతున్నారు. ఇందుకు విరుద్ధమైన వారు సకల సుఖాలు అనుభవిస్తున్నారు. అయితే ఇది అందరి పట్లా వర్తిస్తుందా అని అడక్కండి. అందరూ కాకపోవచ్చు కొందరయినా ఉన్నారో లేరో చూడండి. ఎక్కువమంది అలాంటివారే కనిపిస్తారు. యుద్ధకాలంలో న్యాయంగా వ్యాపారం చేసినవాడు దివాళా తీశాడు. చీకటిబజారు వ్యాపారంచేసినవాడు "ల" కారాలు సంపాదించి, నేడు సకలభోగ భాగ్యాలతో తులతూగుతున్నాడు.

అయితే మరి సత్యానికీ, ధర్మానికీ విలువలే లేవనికాదు. వాటి విలువలు వాటివుండనే ఉన్నాయి. కష్టమో, నష్టమో భరిస్తూ వాటిని ఆచరణలో వుంచడానికి ప్రయత్నించేవారు అక్కడక్కడైనా కొందరుంటారు.

తాము చెయ్యలేని పనులు ఎదుటివారు సాహసోపేతంగా చేస్తున్నప్పుడు ఆత్మ గిల గిలలాడిపోకుండా ఎప్పటికైనా "సత్యమే జయిస్తుంది" అని ఓదార్చడానికి మాత్రమే చాలా మందికి ఇప్పుడీ సూత్రాలు పనికొస్తున్నాయేమోననుకొంటాను.

చిన్నకథ:

అనుబంధం

శ్రీ ఎం. తిరుపతిరావు.

"క్షమించండి నాన్నగారు! నేను ఈ కోరికను తీర్చలేను. ఈ అమ్మాయితో నా వివాహం జరుగదు. యిది నా జీవితమునకు సంబంధించిన సమస్య. నేను మీ కోరికను తీర్చలేనందుకు విచారిస్తున్నాను" అని రామారావు వెళ్ళిపోయినాడు. కన్నకొడుకు అన్న మాటలు మధుసూదనరావుగారి బుర్రలో గిర్రున తిరుగుతున్నవి. ఆ మాటలు తనను తన బాల్య జీవిత స్మృతులను జ్ఞాపకము చేసినవి. అవును! ఆ రోజున తను మాత్రమేమి చేసినాడు. యీ రోజున తనెందుకు ఇంత పట్టుదల చూపాలి.

ఒకసారి తన గతాన్ని నెమరువేసుకొన్నాడు మధుసూదనరావుగారు. అవును, తను కాలేజీలో చదువుతున్నప్పుడు ఒకమ్మాయిని ప్రేమించాడు. ఆ రోజులలో ప్రేమించడమంటే సంఘంలో చాలా దురభిప్రాయముండేది. ప్రేమంటే కామం-మోసం. కపటం, ఇట్లాంటి నిర్వచనం యిచ్చేది సంఘం. కాని తను సంఘాన్ని ఎదిరించి, ఆ అమ్మాయిని మనఃస్ఫూర్తిగా ప్రేమించాడు. దానిని పవిత్రప్రేమగా చిత్రించినికున్నాడు. ఇద్దరిదీ విడిపోని బంధమనుకున్నాడు. పాపం! రేణుక ఎంత మంచిది. ఎంత అందంగా ఉండేది. ఆ రోజు కాలేజీలో నా ఉపన్యాసం విని నన్నెంత అభినందించింది? అదే మొదటిసారి తామిద్దరు మాట్లాడుకోవడం.

"ఆడ, మగ పక్షపాతం లేకుండా ఎంత చక్కగా మాట్లాడారండి. యీరోజు తప్పక మాయింటికి టీకి రావాలి. మా అన్నయ్యతో మీకు పరిచయం చేస్తాను". అని ఎంత ఆదరపూర్వకముగా తన్ను ఆహ్వానించింది? తను ఆ రోజు సాయంత్రం వారింటికి వెళ్లేడు. వాకిట్లో తనకొరకు ఆతురతతో ఎదురుచూస్తున్న రేణుక సంతోషంతో ఆహ్వానించి లోనికి తీసుకొని వెళ్లి తన అన్నగారితో పరిచయం చేసింది-ఆయన కూడా చాలా ఉత్సాహంగా మాట్లాడాడు. ఆ రోజునుండీ, తాము నూతన ప్రపంచాన్ని సృష్టించుకొని తియ్యటి కలలు కంటూ వుండేవాళ్ళు. ఆమె తన ప్రక్కన ఉంటే చాలు గంటల తరబడి గడిపేవాడు. ఆమె నవ్వితే చాలు, నవరత్నాలు ఏలుకపోసినట్లుండేది. ఆమె మాట్లాడితే చాలు వీణమీటుతూ ఉంటే వెలువడే మధుర ధ్వనిలాగా ఉండేది. కాని చివరకు ఏమి జరిగింది. తన కలలన్నీ పగటి కలలైనవి. తను చాలా దురదృష్టవంతుడు. (Final Year) పరీక్షలు వ్రాసి, ఇంటికి వచ్చేటప్పటికి, తలిదండ్రులు తనకు సంబంధం కుదిర్చి, తాంబూలాలు కూడా పుచ్చుకున్నారు. తండ్రి పిల్చి చెప్పేడు-తను కూడా, యీ రోజు తన కొడుకు జవాబు చెప్పినట్లే, నిర్మొహమాటంగా, నిర్భయంగా తండ్రికి చెప్పేడు. తను రేణుకను ప్రేమించానని, ఆమెనుతప్ప ఇతరులను పెండ్లి చేసుకోనని తండ్రి క్రుంగిపోయాడు. మనోవ్యధతో మంచమెక్కాడు. ఒకరోజు తండ్రికి, చాలా ప్రమాదముగా ఉంది-తనను పిల్చి, ఆ సంబంధమునకు ఒప్పుకొనకపోతే, తీరని వ్యధతో చనిపోతానని, తన ఆత్మకు శాంతి చేకూర్చుమని, చివరి ఘడియలలో తను ప్రశాంతంగా చనిపోతానని తన్ను అర్థించాడు. ఆ స్థితిలో తను ఏమిచేయాలి. ఒక ప్రక్క తనను ఇంతవాణ్ణిగాచేసి, తన కొరకై మనోవ్యధతో మంచమెక్కి మరణావస్థలో ఉండి కోరుతున్న తండ్రి కోరిక, వేరొక ప్రక్క హృదయపూర్వకముగా మనసార ప్రేమించిన రేణుక-చివరకు తండ్రి మాటలకు తలవూపేడు-పరిస్థితులు వివరిస్తూ రేణుకకు జాబు వ్రాశాడు,జవాబు వచ్చింది. అందులో, ఈ పరిస్థితికి, చాలా దుఃఖించానని విధివిలాసం వేరే ఉన్నప్పుడు మనం చేయగలిగింది ఏ మీ లేదని, తండ్రి మాటను పాటించి విధిగా వివాహం చేసుకోవలెనని, నేను ఎక్కడవున్నా మీరు సుఖంగాఉంటే చాలని, కాని తనను మాత్రం మరువవద్దని" ఉన్నది. అంతే! ఆ తరువాత ఆమె సంగతే తమకు తెలియదు. కాని తన జన్మలో తను ఆమెను మర్చిపోలేదు. ఇంత బాధ తను అనుభవించుతూ, తన కుమారునికి ఇష్టంలేని పెళ్లిచేసుకొమ్మని తను అనడంలో అర్థమేముంది. వెంటనే కొడుకును పిల్చి, ఆ అమ్మాయి అడ్రస్ తెలుసుకొని, చేతి కర్ర తీసుకొని బైల్దేడు-కారాగింది. లోపలనుండి ఒకామె వచ్చి "ఎవరు కావాలండి" అని ప్రశ్నించింది.

"లాయరు పద్మనాభరావుగారి ఇల్లు ఇదే గదండి"

"అవును ఇదే, లోపలికి రండి"

లోపలికెళ్లి కూర్చున్నాడు. కాని ఆమెను ఎక్కడనో చూచినట్లనిపించి, పూరిశే ఆమె ముఖం పరిశీలనగా చూస్తున్నాడు తనను తాను పరిచయం చేసుకొని తను వచ్చినపని చెప్పినాడు.

ఆమె "మీ రామారావును నేను ఎరుగుదును. మా ఇంటికి మా రాగిణివెంట చాలాసార్లు వచ్చారు-వారికి ఈడూజోడు సుదిరినవి. మీరు కూడా ఒప్పుకున్నందుకు చాలా సంతోషం. పెళ్లికి నాకేమీ అభ్యంతరంలేదు" అని అన్నది.

తను: ఏమండీ, మీరేమీ అనుకోకపోతే ఒకమాట అడుగుతాను. మిమ్మల్ని ఎక్కడో చూచినట్లుందండీ"

ఆమె: అవును. మీరు నన్ను బాగా ఎరుగుదురు కాని కాలము గడచుటచే గుర్తించలేకపోయినారు. నేను రేణుకను మీ క్లాస్‌మేట్‌ను బహుశా మీరు మీ కాలేజీలో చదివిన రోజులు మర్చిపోయి వుండవచ్చును".

తను ఆశ్చర్యంగా నువ్వా రేణుకా అని మాత్రం అతికష్టంపై అనగలిగాడు.

ఆమె: ఆ. నేనే. మీరు ఇంటికి వెళ్లిన తరువాత, మీరు వ్రాసిన ఉత్తరం చూచి చాలా దుఃఖించాను కాని చివరకు మనస్సు స్తిమితము చేసుకొని, ఒక నిర్ణయానికి వచ్చాను-ఒకసారి గత స్మృతులన్నీ మెదడులో సినిమా రీళ్ళలాగా గిర్రున తిరిగినవి. ఆ రోజులలో మన ప్రేమను సోదర ప్రేమగా గడిపినట్లు మనస్సును సరిపెట్టుకొన్నాను మీరు నన్ను ప్రేమించారు మిమ్ములను ప్రేమించాను. మన ప్రేమ నిష్కళంకం. నా బాధను యీ దృష్టితో ఇముడ్చుకొని; లాయరు పద్మనాభరావుగారిని వివాహం చేసుకొన్నాను-వారు కూడా సహృదయులు నన్నెంతో ప్రేమగా చూచుకొనేవారు వారి ఆదరణలో నా బాధను కొంతవరకు మరచిపోగలిగాను. మా అనురాగ చిహ్నమే మా రేణుక కాని నా దురదృష్టము వల్ల రాగిణి జన్మించిన కొద్దిరోజులకే మావారు హృద్రోగమువల్ల మరణించారు. మా రాగిణిలో వారి రూపం చిత్రించుకొని ఎంతో ప్రేమగా పెంచుతూ కాలం గడుపుచున్నాను. ఈరోజు చాలా సుదినం. మన అనుబంధం ఇంతటితో తెగిపోకుండా, మనిద్దరం వియ్యమందే అదృష్టం కలిగినందు సంతోషించుచున్నాను-మిమ్ములను అన్నయ్యా అని పిలువగలిగినందుకు ఉప్పొంగి పోతున్నాను. నన్ను మీ చెల్లెలిగా స్వీకరించి, యీ వివాహం జయప్రదముగా జరుపించవలెనని కోరుచున్నాను".

మధుసూదనరావుగారు నోరు తెరచుకొన్నవాడు అలాగే కొయ్యబారి, కళ్లవెంట ఆనంద బాష్పాలురాలుస్తూ, "రేణుకా, నీ హృదయం ఎంత గొప్పది? ఇంత మోసంచేసిన నన్ను క్షమించి, సోదరునిగా ఎంచి, అన్నయ్యా అని పిల్చావు. నీ విశాల హృదయంవల్ల నీ గొప్పతనాన్ని చాటి నా కళ్ళు తెరిపించావు. ఈ రోజు నుండి, మనిద్దరం అన్నా చెల్లెళ్ళం. అందుకు చిహ్నంగా, మన రాగిణీ, రామారావుల వివాహం వెంటనే ఏర్పాటుచేయాలి" అని అన్నారు.

దూరాన ఉన్న చెట్లపై పక్షులు, కిలకిలా రావములతో మాట్లాడుకొంటున్నవి. అప్పుడే అస్తమిస్తున్న సూర్యుని ఎర్రని కాంతి ఆకాశంలో ఒక వింత శోభను చేకూరుస్తున్నది. ఆ కాంతిలో ఎన్ని మధురానుభూతులు ఇమిడివున్నవో! ఆ పక్షుల కూతలలో మాయ ఎరుగని ఎన్ని మధురానుభూతులున్నవో!

ఒక యువతి తిరస్కరించిన కోటీశ్వరుడు

జాన్ డి రాక్ ఫెల్లర్

శ్రీ పి. వి. రత్నం

జాన్ డి రాక్ ఫెల్లర్ అత్యద్భుతమైన మూడు పనులుచేశాడు. మొదటిది ప్రపంచంలో ఎవ్వరూ పొందని అంతులేని అదృష్టం అందుకోవడం. ప్రారంభంలో ఆరుబయట బంగాళా దుంపలు ఉడికించి అమ్మేవాడు. పాను అంటే సుమారు 14 రూపాయలని మీరు గుర్తుపెట్టుకోండి. అట్లాచూస్తే ఆరడజను మందికంటె ఆ మెరికాలో ఆ రోజుల్లో రెండు లక్షల పౌన్లు ఆస్తివున్నవారు లేనేలేరు. కాని రాక్ ఫెల్లర్ మాత్రం 2 కోట్ల నుంచి 4 కోట్ల పౌనులవరకూగల ఆస్తి సంపాదించాడు.

ఆయనవద్దకికీ అతను ప్రేమించిన యువతి అతని ప్రేమను తిరస్కరించింది. ఎందుకని? "ఇతను వట్టి దరిద్రుడు. ఏమీ భవిష్యత్ లేదు. బాగుపడే లక్షణాలు ఎక్కడా కన్పించడం లేదు" అని ఆ అమ్మాయి తల్లి ఖచ్చితంగా చెప్పివేసింది.

రెండో గొప్ప విషయం: రాక్ ఫెల్లర్ ప్రపంచంలో ఎవ్వరూ చేయని, చేయలేని ధనం దానము చేయడం. 15 కోట్ల పౌనులు దానం చేశాడు. అంటే ప్రతి నిమిషానికి మూడు షిల్లింగుల చొప్పున క్రీస్తు పుట్టినప్పటినుంచి ఇప్పటివరకూ దానం చేశాడన్నమాట! లేదూ మరో విధంగా చెప్పాలంటే జాన్ డి రోజుకు 150 పౌనులు చొప్పున 3500 సంవత్సరాలనుంచి దానం చేశాడని అర్థం.

మూడోది: ఆయన చెక్కుచెదరకుండా 97 సంవత్సరాలు జీవించడం. అమెరికాలో ప్రతివారు ఇతన్ని అసహ్యించుకుంటారు. రోజూ వేలాది వుత్తరాలు ఇతన్ని చంపుతామని భయపెడుతూ వుత్తరాలు వచ్చిపడుతుండేవి. రాత్రింబవళ్ళు ఆయుధాలు ధరించిన రక్షకభటులు ఆతని ప్రాణాల్ని కాపాడుతూ వుండవలసి వచ్చేది.

ఇంత ఆస్తి వున్నవారికి ఏమైనా సుఖంవుందా? ఇలాంటి మానసికమైన ఆందోళన, నరాల బలహీనతవల్లనే 61వ ఏట హారిమన్ అను వ్యక్తి చనిపోయాడు. ఊల్‌వర్త్ కూడా అంతే. డ్యూక్ బక్ అను పెద్దమనిషి ? కోట్ల పౌనులు సంపాదించినా, 68ఏళ్ళు వచ్చేసరికి "హరీ" అన్నాడు.

అయితే రాక్‌ఫెల్లర్ వీళ్ళందరికంటె గొప్ప అదృష్టవంతుడు. మీరు గుర్తుంచుకోండి. పది లక్షలలోనూ 30 మంది తెల్లవారు మాత్రమే 97 సంవత్సరాలు బ్రతుకుతారు. పది కోట్ల జనంలోనూ కట్టుడు పళ్లు లేకుండా 97 ఏళ్లు బ్రతికినవాళ్ళు ఒక్కరు కూడా కన్పించరు. అయితే రాక్ ఫెల్లర్‌కు ఆ అవసరం లేకపోయింది.

ఇంతకాలం ఈ ధనవంతుడు ఇలా చక్కగా జీవించడంలోగల రహస్యం ఏమిటి? అతను చాలాకాలం బ్రతకాలను కొనడమే దానికి కారణం.

అతనిలో కావలసినంత ప్రశాంతత వుండేది. అలసట ఎరుగడు. హడావిడికూడా లేనేలేదు.

స్టాండర్డ్ ఆయిల్ కంపెనికి మేనేజర్‌గా వున్నప్పుడు బ్రాడ్వేలోని 26 వ నెంబరుగల ఆఫీసు భవనం ముందు ఒక కారు వుంటూ వుండేది. దానిలో ఆయన వస్తూపోతూ వుండేవాడు. ప్రతిరోజు మధ్యాహ్నం చిన్న కునుకు తీస్తుండేవాడు. అట్లా ఆయన అస్తమించేవరకూ రోజుకు అయిదుసార్లు కునుకు తీస్తుండేవాడు.

55 వ ఏట ఆయనకు జబ్బుచేసింది. ఆయనకు నుస్త్రీ చేయడమే ప్రపంచానికి యెంతో మేలు జరిగింది. అది ప్రపంచ వైద్య చరిత్రలోనే ఒక అపూర్వ సంఘటన. ఆనందకరమైన విషయం. ఎందుకని అంటే అతని ఆరోగ్యం బాగా దెబ్బతింది కనుక.

ఆ వ్యాధి లక్షణాలు పరిశోధించడానికి లక్షలాది రూపాయలు వ్యయం చేశాడు. ఆయన ఆరోగ్యం చెడిపోయిన కారణంగా రాక్‌ఫెల్లర్ సంస్థవారు నెలకి 2 లక్షల పౌనులు చొప్పున ప్రపంచంలోని మానవుల ఆరోగ్యాభివృద్ధికి ఖర్చు పెట్టారు. ఇంకా ఖర్చు చేస్తున్నారు.

1932 వ సంవత్సరంలో చైనాలో ఘోరమైన కలరా వ్యాధి రోజుల్లో నేను అక్కడనే వున్నాను. అంతే పేదరికంలోనూ, అమాయకత్వంలోనూ దుర్భరమైన వ్యాధిలోనూ పెకింగ్‌లో వున్న రాక్ ఫెల్లర్ మెడికల్ కాలేజీలోకి నడిచి వెళ్ళగల్గాను. కలరా ఇంజక్షన్ చేయించుకున్నాను. రాక్ ఫెల్లర్ ప్రపంచ నలుమూలలా మానవాళికి ఎంతటి మహోపకారం చేస్తున్నదీఅప్పుడు నాకు అర్థమైంది. రాక్ ఫెల్లర్ సంస్థవారు మలేరియా వ్యాధితో ఘోరమైన యుద్ధంచేసి, చివరకు విజయం పొందారు. శాస్త్రజ్ఞులు "ఎల్లోఫీవర్"కు కూడా మందు కనిపెట్టారు.

మొదట్లో జాన్ డి టర్కీ కోళ్ళను పెంచడంలో తల్లికి సహాయపడుతుండేవాడు. ఆ తల్లి ముద్దుగా ఇతనికి కొద్దిగా డబ్బులు ఇస్తుండేది. అవన్నీ ఇతను దాచుకొనేవాడు. అతను మరణించేవరకూ ఎని

కథానిక:

రేగిన గాయం

ఆ ఊరు చాలా చిన్నది. మొత్తం కలిపినా ఒక నలభై యాభై ఇళ్ళకంటె ఎక్కువ వుండవక్కడ. కాని ఎంతో రమణీయంగా ఉంటుందా గ్రామం. ఉన్నవన్నీ చక్కని చిన్న చిన్న బంగళాలు. నాలుగైదులా కొండలు ఆ కొండలకి బయటివేపున ఒక చిన్నవది—వాతావరణం చాలా ప్రశాంతంగా ఉంటుంది. సాపైన సిమెంటు రోడ్డులు, ఎలక్ట్రిక్ దీపాలు—అన్ని సదుపాయాలతో అందంగా ఉంటుందక్కడ.

పొగ మంచు కప్పుకొన్న కొండలు తడిసి తడిసి ముద్దయి ముడుచుకొన్న చెట్లు వేకువ సమయాన శాకుల మేలు కొలుపుకు బద్ధకంగా కళ్ళు నులుముకొని ఒళ్ళు విరుచుకుంటున్నాయి. అప్పుడే ఉత్తరదిక్కుగా కొండమీద నుంచి ఒక చిన్న కారు మంచు తెరల్ని చీల్చుకుంటూ వచ్చి నాగమణిగారి బంగళాముందు ఆగింది. అది పట్నం నుంచి ఆ ఊళ్లోకి రావటానికి రోడ్డు. కార్లోనుంచి ఇద్దరు వ్యక్తులు దిగారు. ఒకాయన వెళ్ళి కాలింగు బెల్ నొక్కాడు—తలుపు తెరచుకొంది.

"వీరు డాక్టర్ రాజా ఫారెస్ రిటరన్డు" లోపలికి వస్తూ అన్నాడాయన రాజా కూడా ఆయనతోపాటు లోపలికి వచ్చాడు.

ఆమె డాక్టర్ వైపు చూచింది; డాక్టరామెవైపు చూచాడు.

"వీరండీ మిసెస్ శచీదేవి, రఘుపతిగారి వైఫ్," అని శచీదేవి వైపు తిరిగి "వీరూ తెలుగువారే. మొదట్లో వీరు....." అని మధ్యలో ఆగిపోయాడు.

రాజా, శచీదేవి కొయ్యబారిపోయారు. ఒకర్నొకరు అపేక్షలార్పకుండా చూస్తున్నారు. నమస్కార ప్రతి నమస్కారాలేమీలేవు. ఆశ్చర్యపోయాడా వ్యక్తి. రెండు క్షణాల తర్వాత కొంచెం తేరుకుని—"మీరికదిగులు పడకండి. డాక్టర్ రాజా చాలా గట్టి చెయ్యి" అన్నాడు.

"రండి లోపలికి" శచీదేవి దిగ్భ్రాంతినుంచి తేరుకొని అంది.

అంతా లోపలికి వెళ్లారు.

మైసు ఏడంతుంది. కాఫీలు పుచ్చుకొని రఘుపతిగారి రూములోకి నడిచారు. ఆయన్ను డాక్టరుకు చూపించిన తర్వాత "సేనికి వెళ్తానండీ" అన్నాడు మొదటివ్యక్తి రఘుపతిగారు, శచీదేవి మౌనముగా తలలూపారు.

"వీరికి పైగదిలో ఏర్పాటు చేస్తాను, సరేనా"

"సరే".

వెళ్లిపోయాడాయన.

రఘుపతిగార్ని పరీక్షచేసి రోగానికి సంబంధించిన వివరాలన్నీ వాకబు చేశాడు రాజా.

రఘుపతిగార్కి నలభైఐదేళ్ళు. ముప్పయి సంవత్సరాలప్పుడే క్షయ వ్యాధి అంకురించింది. పుష్కలంగా డబ్బుండడంవల్ల ఎన్నోచోట్ల చికిత్స చేయించుకున్నారు. అయినా వ్యాధి తగ్గలేదు. పదిహేనేళ్ల పెనగులాట తర్వాత ఒక స్థిర నిశ్చయాని కొచ్చాడాయన తనంతకంతకూ దిగజారిపోతూండడం గమనించి. చక్కని గాలి కోసం ఆ ఊరు వచ్చారు; గట్టిట్రీట్ మెంటుకోసం నాగమణిగారబ్బాయిని పట్నం పంపించారు కొమ్ములు తిరిగిన డాక్టరును తెమ్మని.

"బొమ్మలా కూర్చుండిపోయావేం? డాక్టరుగార్ని రూముకు తీసుకెళ్ళు. అన్నీ సరిజేసే ఉంటా డీపాటికి".

ఆలోచనలలో మునిగిన శచీదేవి తుళ్ళిపడి లేచింది.

రఘుపతిగారి లోతు కళ్ళల్లో మెరుగులేని మెరుపు మెరిసింది.

రాజా కూడా లేచాడు.

గడియారం పదకొండు కొట్టింది.

× × × ×

"బుడ బుడ బుడ బుడ"

"....."

"బుడ బుడ బుడ బుడ"

"....."

"బుడ బుడ బుడ బుడ"

ఆ అమ్మాయి ఆ చిన్న బిందెను భుజంమీద పెట్టుకొని మెల్లిగావచ్చి చల్లగా గుమ్మరించిందా అబ్బాయి మీద. ముద్దయిపోయాడబ్బాయి.

"ఛ...ఛీ...ఛీ ఛీ యిదేంటిరా?" కళ్ళ మీద నీళ్లు దిగజార్చుకుంటూ అన్నాడు.

"ఆఁఇప్పుడు చెప్పు. ఏంటి నీ వరస? అనకుండా ఉంటావా?" నీరిగ్గా ముఖంపెట్టి అమ్మాయి అడిగింది.

"ఓయబ్బో మహా గొప్పదానివి!" "ఈ సారను. మా అమ్మతోచెప్పి డొక్క చీరిస్తాను".

"ఊ హూఁ"

"ఈ హీఁ ఆ మొహం జూడు మొహం!" కొక్కిరించిందా అమ్మాయి.

"ఏం బాగోలేదా?" మెత్తగా ఆడిగాడు.

"ఆ హఁ ఏం చక్కా ఉంది కాకరకాయలాగ"

ఆ అబ్బాయి అమ్మాయి చేతిలోని బిందెలాక్కొని అమాంతంగా చెరువులోకి విసిరేశాడు.

"అమ్మయ్యో ఇప్పుడెట్లా? అమ్మ తన్నే నుద్ది!"

"ఎంచక్కా తన్నించుకో" ముద్దుగా పలికాడు.

అమ్మాయికి పట్టరాని కోపం వచ్చింది. గబ గబావచ్చి అబ్బాయి చొక్కా కాలరు పట్టుకుని క్రిందకీడ్చుకు వచ్చింది.

"తీసుకురా ఆ బిందె"

"అమ్మయ్యో చచ్చిపోతా!!"

"ఎంచక్కా చావు. ముందు బిందె తెచ్చిచ్చెయ్"

అబ్బాయిని నీళ్ళలోకి గెంటింది. ఆ ఊపులో అమ్మాయికూడా దభాలున పడింది ఆ అబ్బాయి మీదే. ఇద్దరూ ఉక్కిరి బిక్కిరయ్యారు రెండు నిముషాలు. తర్వాత కాస్త నిలబడి తలలు పైకెత్తారు. అబ్బాయి బలవంతంగా అమ్మాయి గుప్పిళ్ళొక్క నీళ్ళలో ముంచాడు.

"అసుపోజు"

"ఒకటి"

"అమ్మో ఛ...ఛ...చచ్చిపోతా" తలెత్తి గుటకలు మ్రింగుతుండమ్మాయి.

"ఎంచక్కా చావు ముందు మూడుసార్లు మునిగెయ్" మళ్ళీ ముంచాడు.

"రెండు"

అమ్మాయి మళ్ళీ లేచింది.

మళ్ళీ ముంచాడు.

"మూడు"

"నీకు దండం పెడతా"

అబ్బాయి పై కీడ్చుకొచ్చాడు అమ్మాయిని.

"ఇప్పుడు చెప్పు. అమ్మతో చెబ్తావా?" గట్టు మీద కూర్చోబెడుతూ అన్నాడు.

అమ్మాయి అడ్డంగా తలూపింది.

"అదిరా నాయనా మూడు చెరువులు నీళ్లు తాగిస్తేగాని దారికి రాలేదమ్మాయి!"

"మరి నాబిందె తెచ్చిపెట్టు". గోడుగా అడిగింది.

అబ్బాయి అమ్మాయి బుగ్గ గట్టిగా గిల్లాడు.

అమ్మాయి కిల కిల నవ్వింది.

అబ్బాయి నీళ్ళలోకి దూకి దూరంగా తేలుతున్న బిందె పట్టుకొచ్చాడు యీదుతూపోయి. ఇద్దరూ బయల్దేరారూళ్ళోకి.

వలయాలు క్రమ క్రమంగా తగ్గి నిశ్చల స్థితికి వచ్చింది జలం.

"ఊఁ ఇప్పుడు చెప్పు ఏంటి నీ సమాధానం?" మనసులోనిఒక వృత్తి ప్రశ్నించింది. శచీదేవి దీనంగా తలెత్తింది.

"ఇన్నాళ్లనుంచీ గతాన్ని హృదయ పుటడుసు సొరుగులో దాచి, దాని మీద వర్తమానపు చెత్తాచెదారమంతా పోగుపోసి ఎట్లాగో నెట్టుకొస్తున్నావు. ఇప్పుడా సొరుగు పగిలింది. పొగలెగ జిమ్ముతున్నా యందులో నుంచి. ఏంటి నీ జవాబు? ఏంటి నీ సంజాయిషీ?"

శచీదేవి హృదయం గజగజ వణికి పోతున్నది.

"ఏంటి నీ సంజాయిషీ? చెప్పు!" గద్దింపు.

ఆమె కళ్ళల్లో నీరు నిండింది. పెదాలు కదిలాయి. మాట మాత్రం పెగలటంలేదు.

"అపరాధాన్ని అశ్రు బిందువులు తుడిచి వెయ్యలేవు శచీ! నువ్వు తప్పని సరిగా జవాబు చెప్పాలి.

"నేను పరిస్థితులకి తలవంచాల్సి వచ్చింది". శచీదేవి కను రెప్పలు తటతట కొట్టుకున్నాయి. నిండుగా నిండిన కన్నీరు చెక్కిళ్ళమీదికి జారింది.

"ఆఁటే?" ఎదురు ప్రశ్న.

శచీదేవి గుండెలు చిక్కబట్టుకుంది—"అంతా చెప్తున్నాను వినండి. నేను రాజాని ప్రేమించాను నిజమే. "నేను నీదాన్ని" అని ఎన్నోసార్లు శపథాలు చేశాను. ఆ శపథాలన్నీ నేను మనసార చేసినవి. అందులో ఏ కృత్రిమతా లేదు...అంతవరకూ నా గడ్డం పుచ్చుకొని ఆడిగిందమ్మ. ఆమె కళ్ళల్లో ప్రకృతిలోని "జాలి" అనేదంతా కరడు కట్టినట్లు కన్పించింది నాకు.

"ఏమిటమ్మా?"

అమ్మ ఒకటి, రెండు క్షణాలు ఊరుకుంది ఎగశ్వాసవల్ల మాట్లాడలేక పోతున్నదనుకొన్నాను. తర్వాత నన్ను గుండెలమీదికి లాక్కొని గట్టిగా కౌగిలించుకొని అంది.—"మా...మయ్యని పెళ్ళి చే...సు...కుంటా...వా...?"

నాకు కళ్లు తిరిగిపోయాయి. గోడకు తగిలించిఉన్న మా మయ్య ఫొటో వైపు చూచి మా నుకు పోయాయి ఆవిడ కళ్ళు. కౌగిలించుకున్న చేతులు పట్టు సడలిపోయాయి. నేనేదో చెప్పబోయాను. గాని మాటలు వినకుండానే వెళ్లిపోయింది మా అమ్మ"

భారంగా ముఖం దించుకుంది శచీదేవి.

కొంచెంసేపు నిశ్శబ్దం.

"మామయ్య ఆసంపూర్తి జీవితానికి నా తోడు నిమ్మ"ని కోరింది.

"నిజమే. కాని నీ తోడే జీవితానికి ప్రాణంగా ఆశించి కూర్చున్న ఆ హృదయం ఏమవాలి?"

"నన్నాప్రశ్న వెయ్యకు. నా దగ్గర సమాధానం లేదు"

"ఎవరి కోర్కెలకైనా నీ ఆశల్ని, నీ జీవితాన్ని బలి యిచ్చుకుంటే యిచ్చుకో. ఇతరుల బ్రతుకు నాశనం చేసే అధికారం నీకెక్కడిది?" నిలదీసి అడిగింది ఆవతలి పక్షం.

శచీదేవి తల బాదుకొంది.

"ఇతరుల బ్రతుకు నాశనం చేసే అధికారం నీకెక్కడిది?"

"నన్ను చంపకు!"

"ఇతరుల బ్రతుకు నాశనం చేసే అధికారం నీకెక్కడిది?"

"నన్ను చంపకు! నన్ను చంపకు!!?" తల డ్రాయరుకేసి కొట్టుకొంటున్నది.

కొంటెకులు పీడిన శకుంత సంతానాలు మెల్లమెల్లగా పయనిస్తున్నాయి గూళ్ళకు. పెరటిలోని జాజి తీగ సాయంకాలపు చల్లని కిరణాల సువర్ణ కాంతిలో అందంగా మెరిసిపోతున్నది. సన్నసన్నని గాలి కెరటాలకు చిన్నగా ఊగుతున్నాయి ఆరటాకులు.

ఇంతలో నాగమణి లోపలికి వచ్చాడు. శచీదేవి గమనించలేదతను రావటం.

"ఏమమ్మా! యిక్కడ కూర్చున్నావు?"

అదరిపాటుగా తల త్రిప్పింది శచీదేవి.

"ఆఁ-ఏంలేదండీ... డాక్టరు వచ్చారా?"

"ఇంకా రాలేదమ్మా. వస్తారు. అందులో మావాడొకడు తోడు వెళ్ళాడుగదా! కొండలన్నీ తిప్పేస్తుంటాడు బాతాఖానీ కొడ్తూ"

... ...

చీకటి పడింది. శచీదేవి రాజా గది దగ్గరికి వెళ్లింది. తలుపులు ఓరగా వేస్తున్నాయి. లైటు వెలుతురు కాస్త బయటపడుతున్నది. లోపలికి వెళ్ళింది. రాజా పడకకుర్చీలో కూర్చుని ఉన్నాడు. టేబిల్ మీద ఏవో రెండు పుస్తకాలు, గ్లాసూ, నాల్గయిదు ఖాళీవి, నిండువి బ్రాందీ సీసాలు ఉన్నాయి.

"ఇదికూడా ఉందన్నమాట"

"నీ దయవల్ల" దిమ్మగా త్రాగినా మాటలు వళంలోనే ఉంటాయి రాజాకు.

"ఎప్పట్నుంచి?"

"నా జీవితంలో నువ్వు చిచ్చు పెట్టినప్పట్నుంచి"

శచీదేవికి ధైర్యం తూలిపోతున్నది. కొంచెం భయంగా చూచింది రాజా వైపు.

"అంటే ఆ మాటలు చల్లార్చుకోటానికన్నమాట ఈ నీళ్ళు తెలిసిందా?"

ఆమె రెండు నిముషాలు మౌనముగా ఊరుకుంది. మనస్సంతా కల్లోలముగాఉంది. రాజాతో ఎన్నో చెప్పాలనే తలంపుతో వచ్చింది. కాని మాటలు గొంతులోనే మార్మోగి ఊరుకుంటున్నాయి. పైకి రావటం లేదు. చివరికెలాగో నోరు విప్పింది. పెదాలు కదిలాయి.

"ఏమైనా చెప్పాలా?"

"ఊఁ"

"ఏమిటి?"

"ఆఁ"

"ఏమిటి? ఏ విషయం?"

"నా విషయం"

"నీ విషయం వినటానికి రాలేదు నేను"

"వినిపించటానికి నే నొచ్చాను రాజా! వినలేవా?"

"వినలేను"

"నాకోసమైనా..."

"....."

"ఏం రాజా?"

రాజా దిగాలుగా లేచాడు. ఏమి చెయ్యాలో తోచడంలేదు.

"ఒక్కమాట రాజా!"

"ఏంటది?"

"నన్ను క్షమిస్తావా?"

"ఏంటి శచీ?"

"నన్ను క్షమిస్తావా?"

"....."

"మాట్లాడవేం రాజా?"

"లేదు శచీ! నిన్ను క్షమించను. క్షమించలేను. అంత క్షమ నాకు లేదు."

"పరిస్థితులన్నీ తెలిసుండి కూడా క్షమించలేవా?"

"ఏంటా పరిస్థితులు?"

"ఎన్నోసార్లు చెప్పాను నీకు"

"వాటికి నేనంత ప్రాధాన్యము యివ్వను."

"ఎందుకని?"

"ఏమో" తేలిగ్గా అనేశాడురాజా

"నేను బుద్ధిపూర్వకంగా నిన్ను మోసగించటానికి చేశానను కుంటున్నావా?"

"అని నేనెందుకనాలి?"

"అంటే?"

"నీకే తెలియాలి"

"ముప్పై యేళ్ల రెండో పెళ్ళివాణ్ణి చేసుకోటం మోజుపడి చేసుకున్నాననుకుంటున్నావా రాజా?"

"లేదు"

"మరి?"

"....."

"నా తప్పుకి నేనెంతగా కుమిలిపోతున్నానో నీకేం తెలుసు రాజా?"

"తెలుసు"

"తెలుసా!"

"ఆఁ"

"అయినా క్షమించలేవు!"

"అవును"

శచీదేవి కళ్ళల్లో ఒక్కపెట్టుగా నీళ్ళు కమ్ముకున్నాయి.

"అయితే నన్ను శిక్షించు" బొంగురు పోయిన గొంతుతో అంది.

"శిక్షించటమా?"

"అవును నీ రివాల్వరుతో నన్ను కాల్చెయ్.

"నాకా అధికారంలేదు"

"నేనిస్తున్నాను"

"నీ జీవితాన్నే నువ్వు కాసించుకోలేవు. నాకేం అధికారమిస్తావు?"

"కాదు! నా కధికారం ఉంది!! ఉంది!!!" పెట్టిగా అరిచింది శచీదేవి. రాజానిశితంగా చూచాడామె ముఖంలోకి. తుఫాను చెలరేగుతున్న దామెలో.

"అయితే చూడు ఆయన దగ్గరికి వెళ్ళి "నిన్నిక వదులు కుంటున్నా" నని చెప్పెయ్"

శచీదేవి దిమ్మెరపోయింది. ఏదో వెర్రి ఆవేశం కట్టలు తెంచుకుంది. ఛటఛటా వాయించింది చెంపలు.

రాజా ఏమీ చలించలేదు. కిమ్మనకుండావెళ్ళి మందంమీద కూర్చున్నాడు. గ్లాసు — కిటికీ గుండా చందమామ అస్పష్టంగా కన్పిస్తున్నది. గాలి హోరున వీస్తున్నది.

శచీదేవి బిత్తరపోయి చూస్తున్నది. ఏమిటిక్కితను చేసింది? తనకంత పిచ్చి ఉద్రేకం ఎక్కణ్ణుంచి వచ్చింది! రాజా మాటలలో పొరపాటుందా? ఉన్నాక్కదాని కాధారం తను కాదా? ఛీ ఏం పని చేసింది తను!...రాజా ఎంత విస్తృత మనస్తత్వం కలవాడు! అతనిమీదా చెయ్యిజేసుకుంది తను!. అబ్బ!! అతనేం చేశాడని? అసలు యీ పుండును కెలికింది తను కాదా!

రాజా మంచం మీద పడుకున్నాడు. శచి దడదడ కొట్టుకుంటున్న గుండెతో రాజామీద వాలిపోయింది. చటుక్కున కళ్ళు తెరిచాడు రాజా. ఆమె శరీరం వెచ్చగా తగిలింది.

"నన్ను క్షమించలేనంత దూరమై పోయావా రాజా? నాపట్ల యింత కఠినత్వ భావాల్ని పెంచుకున్నావా? నీ క్షమాభిక్షకు చేతులుచాచే యీ దరిద్రురాలిమీద ఇంతకోపం ఎందుకు రాజా?" కడివెడి కన్నీరు కోటును తడిపేస్తున్నది.

ఆవేళంలో మాటలు కవితా ధోరణిలో దొర్లుతాయి మనిషికి.

ఆమె శరీర స్పర్శ రాజాకేవో నవరంగుల విపరీతానుభూతులు కలిగిస్తున్నది.

బయట చంద్రబింబం మీదుగా జాటిపోతున్నాయి చిన్న చిన్నని మబ్బుతునకలు.

"నువ్వనుకున్నంత దూరమైపోలేదు శచీ! అవలేనుకూడా" ఆమె తల నిమురుతూ అన్నాడు.

"అయితే నన్ను....."

"ఆ మాటనకు"

"నేనంటే కోపంలేదా? నిజంగా?"

"లేదు"

"నేనెంత తొందరపడ్డానురాజా! మొదట కాలు జారాను. ఇప్పుడు చెయ్యికూడా జారింది. ఏమనుకుంటున్నావు నువ్వు?"

"ఏమీ అనుకోడంలేదు"

"నిజంగా నా?"

అతని చేతులామెని చుట్టివేశాయి; గట్టిగా దగ్గరకు లాక్కొన్నాడు... ఏమిటిది! తన సతీత్వమేమౌతున్నది? తను కళంకితం కాబోతుందా! ఆమె బలవంతంగా విదిలించుకోవాలనుకుంది. కాని ఏదో అవ్యక్తశక్తి ఆమె నడ్డుపరిచింది — వశమై పోయింది పూర్తిగా.

పరిస్థితులఉద్రిక్తప్రభావం తత్త్వాల బలహీనత మనిషిని కీలుబొమ్మలా ఆడిస్తాయి.

... ...

"నువ్విం కెందుకు? వెళ్లిపో!" కర్తవ్యం కఠోరంగా శాసించింది శచిని.

పోతాను కాని....."

ఆ కోర్కె కోరటానికి తనకర్హత లేదు. తన పాపిష్ఠి ముఖం కనీసం ఆయనకు చూపటానికూడా వీల్లేదు.

శచీదేవి లేచింది. ఔను! అనర్హతలన్నీ తనిరాత్రే నట్టేటిలో కలుపుకుంది. తనకూ అదే శరణ్యమిక అంతే! అబ్బా ఏమనుకొని అసలు తను వెళ్లింది రాజాదగ్గరికి! చివరికేమైంది!!

తలుపులు మెల్లగాతీసి బయటికి వచ్చింది శచి. మంచు దట్టంగా కురుస్తూంది. రోడ్డంతా తడిసిఉంది. దారి ప్రక్కన చెట్లన్నీ గాఢనిద్రలో మునిగిపున్నాయి. తెల్లవారటానికింకా రెండు మూడు గంటలుంటుంది. అలసిపోయాడేమో కృష్ణపక్షమి చంద్రుడు యినురుగా వినుక్కుంటున్నాడు. వీధి మలుపు తిరిగాక నడకవేగం హెచ్చింది. అంతా నిశ్శబ్దం అందులోనే కీచురాళ్ల ధ్వని.

కొండమీద చకచకా సాగిపోతున్నాయి పాదాలు. అప్పుడప్పుడు రాళ్లు కదిలి క్రిందకి దొర్లిపోతున్నాయి ధనధనమంటూ. శచీదేవి మనస్సులో "ఇదే నా జీవితానికి చివరిరాత్రి" అనునుంటూ ముందుకు వెళ్లిపోతున్నది. ఇంకా శిఖరం ఎంతో ఎత్తులేదు. అదెక్కితే అవతల ఏటు-ఆ యేటిలో.....

"శచీ!"

ఠక్కున ఆగి వెనక్కి చూచింది. ఒక ఆకారం ఎక్కివస్తూ ఉంది.

శచి పరుగెత్తి ముందుకుపోతున్నది వేగంగా. కాళ్లు జారాయి పడింది లేచింది- మళ్ళీ పరుగెత్తింది.శిఖరంమీద నిలబడి చూచింది.

"శచీ" కేక విన్పించింది మళ్ళీ నిశ్శబ్దాన్ని చీరుతూ ఆ ఆకారం వేగముగా వస్తూంది పైకి.

అవతల ప్రక్క పెద్ద చదునైన బండ. దానిమీదికివెళ్లి నిలబడింది. అప్పుడే రాళ్ళ చప్పుడు స్పష్టంగా వినిపించింది. "జీవితానికి చివరిరాత్రి"

కాలు జారినికింది; రాయి దొర్లింది; ఒళ్లు తూలింది.

కొండ అవతల "దభీ"మని మ్రోగింది. "శచీ" అన్న ధ్వని రాళ్ళ టపటప మ్రోతలతో కొండ అడుగువచేరి ఆఁతమయింది యివతలి వైపు.

... ...

"అయితే రాజా ఏమయ్యాడు?"

"పిచ్చివాడయ్యాడు."

"పాపం! యిప్పుడెక్కడుంటున్నాడు?"

"ఆ యేటి ఒడ్డునే ఎక్కడో ఉంటాడు. ఏదేదో పాడుతుంటాడు. నవ్వుతుంటాడు. తనలోతనే మాట్లాడుకుంటాడు. నీళ్ళలోకి రాళ్ళు విసురుతూ ఒకటి...రెండు...మూడు... అని ఏమిటో లెక్కలు పెట్టుకుంటాడు..." అని భారంగా నిట్టూర్చి చెమ్మగిల్లిన కళ్లు తుడుచుకుంటూ జవాబు చెప్తాడు నాగమణి ఆ ఇంటిలో అడ్డగిస్తుంటున్న వాళ్ళతో ఇట్లా ప్రస్తావన వచ్చినప్పుడు.

వాళ్ళూ నిట్టూర్చుతారు; వాళ్ళ కళ్లూ చెమ్మగిల్లుతాయి.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

10-7-1960 ఆదివారము నుంచి 16-7-1960 శనివారము వరకు

గ్రహగతి: మేషములో కుజుడు- మిథునములో 10 వరకు శుక్రుడు 15వరకు రవి - కర్కాటకములో బుధుడు 11 నుంచి శుక్రుడు 16 నుంచి రవి-సింహములో రాహువు - ధనుస్సులో శని, గురులు- కుంభములో కేతువు- మకర, కుంభ, మీన, మేషములలోచంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. శుభప్రదమైన కాలము. సంతానయోగక్షేమములు మేలుగా ఉంటవి. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని హాని, కుటుంబపీడ, ఖేదము సంప్రాప్తమవుతవి. 10 వరకు ఇనుమడించిన సుఖము 11 నుంచి ఇనుమడించిన శుభము 15 వరకు సంపద 16 నుంచి లాభువము. 10, 11 తేదీలు మంచివి. అశ్విని - యత్నకార్యదీక్ష 10 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి. 14 బంధుదర్శనము మృదుమధుర పదార్థ భక్షణము, ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన క్రమ. భరణి - యత్నీకృత కార్యసాధనము 10 బంధుదర్శనము ధనవ్యవహారములోఆలోచన. 14 బంధుదర్శనము దూరవార్తాశ్రవణము. 15 ఇష్టమిత్రగోష్ఠి, ప్రియవస్త్రధారణ. కృత్తిక - నూతన కార్యనిర్మాణము. 11 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష. 15 బంధుదర్శనము, జ్యోతిషవిద్యా ప్రసంగము ఇష్టమిత్రగోష్ఠి, ఉల్లాసము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు,

రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. కలహము, హాని, సంతాపము, విడువని వ్యయము దుఃఖము సంప్రాప్తమవుతవి. 10 వరకు అదృష్టము 11 నుంచి సౌఖ్యము 15 వరకు భీతి 16 నుంచి సంపద. 11, 12, 13 తేదీలు మంచివి. రోహిణి- స్వప్రజ్ఞా కార్యాలోచనము, 11 బంధుదర్శనము ధనలాభము. 15 బంధుదర్శనము, నాట్యదర్శనము 16 ఇష్టమిత్రగోష్ఠి చిత్రి వస్త్రధారణ. మృగశిర - ఆకస్మిక ధన వ్యయము. 12 ఇష్టమిత్రగోష్ఠి, స్వకార్యానుకూల్యము 16 బంధుదర్శనము అన్యస్థల నివాసము.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు,

ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కార్యజయం ఒనగూడుతుంది. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని కలహము, దండుగలు సంప్రాప్తమవుతవి. 10 వరకు ఇనుమడించిన ఆరోగ్యము 11 నుంచి ఆదృష్టము, 15 వరకు చలనము 16 నుంచి భీతి. 14, 15 తేదీలు మంచివి ఆర్ద్ర - ఆత్మబంధు వైషమ్యము. 12 బంధుదర్శనము అప్రియవార్తాశ్రవణము. ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. పునర్వసు - ప్రాణమిత్ర వైషమ్యము. 12 బంధుదర్శనము అనవసర ప్రసంగములు 13 ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము,

పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము లాభముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. కాని కలహము, హాని, నిర్బంధ పరిస్థితి, ధన నష్టము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 10 వరకు విశ్వర్గ్యము 11 నుంచి ఆరోగ్యము 15 వరకు వ్యయము 16 నుంచి చలనము. 10, 16 తేదీలు మంచివి. పుష్యమి - రాజకీయ వ్యవహారాటంకము. 13 బంధుదర్శనము చంచల మనస్సు ఇష్టమిత్రగోష్ఠి, తొందర మాటలు. ఆశ్లేష - మిత్రజనవశకార్యానుకూల్యము. 13 బంధుదర్శనము, చపలత్వము 14 ఇష్టమిత్రగోష్ఠి కఠిన సంభాషణ.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. కాని ఆరోగ్యము బాగుండదు. ద్విగుణీకృత భీతి, పీడ, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 10 వరకు సంతోషము 11 నుంచి ఐశ్వర్యము 15వరకు ఆరోగ్యము 16 నుంచి ఇనుమడించిన వ్యయము. 10, 11, 12, 13 తేదీలు మంచివి. మఘ- ఆకస్మిక రాజ సన్మానము, 10 ఇష్టమిత్రగోష్ఠి, ఘనకార్య ప్రయత్నము, 14 బంధుదర్శనము, సత్కథాశ్రవణము, ఇష్టమిత్రగోష్ఠి, చోరభీతి. పుబ్బ- మిత్రజన సహాయం, 10బంధుదర్శనము, ధనవిషయమై ప్రయత్నము, 14 బంధుదర్శనము, దేవతాభక్తి, 15 ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము. ఉత్తర- స్వాధికారాభివృద్ధి, 11 ఇష్టమిత్రగోష్ఠి, సాహసకార్యాచరణము, 15 బంధుదర్శనము, వర్తకజన స్నేహము, ఇష్టమిత్రగోష్ఠి, శుభవార్తాప్రసంగము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు,

హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంతోషము ఇనుమడించియుంటుంది. కాని ఆరోగ్యము, విడువని వ్యయము, హాని, భీతి సంప్రాప్తమవుతవి. 10 వరకు అవమానము 11 నుంచి ముప్పిరిగొన్న సంతోషము. 15 వరకు జయము 16 నుంచి ఆరోగ్యము. 10, 16 తేదీలు తప్ప తక్కిన అన్ని రోజులూ మంచివే. హస్త- ప్రయత్నముతో కార్యసాధనము, 11 బంధుదర్శనము, ధనలాభము, 15 బంధుదర్శనము, ధనలాభము, 16 ఇష్టమిత్రగోష్ఠి, విశోధక్రీడాసక్తి. చిత్త-పరుషులైనమిత్రులవల్ల మోసము, 12 ఇష్టమిత్రగోష్ఠి, ఉత్సాహము, 16 బంధుదర్శనము, సంగీత సరససల్లాపములు.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి,

విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారముఅనారోగ్యంతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. శత్రువులు నశించిపోతారు. కాని కలహము, ఆపద, హాని సంప్రాప్తమవుతవి. 10 వరకు స్త్రీలాభము 11 నుంచి అవమానము. 15 వరకు దరిద్రదశ 16 నుంచి జయము. 14, 15, 16 తేదీలు మంచివి. స్వాతి-స్వస్త్రీ సౌఖ్యహాని, 12 బంధుదర్శనము, అధిక వ్యయము, ఇష్టమిత్రగోష్ఠి, మధురపదార్థ భక్షణము. విశాఖ- వ్యవసాయములయందు ఆసక్తి, 12బంధుదర్శనము, వ్యర్థముగా తిరుగుట, 13ఇష్టమిత్రగోష్ఠి,వృథాశ్రమ.

వృశ్చికం:

విశాఖ 4వ పాదము, అనూరాధ జ్యేష్ఠ

ఈవారము లాభముతో ప్రారంభమై ధనప్రాప్తితో అంతమవుతుంది. లాభము ఇనుమడించియుంటుంది. విరోధము, కార్యవిఘ్నములు, ఇనుమడించిన హాని సంప్రాప్తమవుతవి. 10 వరకు భీతి 11 నుంచి స్త్రీలాభము. 15 వరకు అనారోగ్యము 16 నుంచి దరిద్రదశ. 10, 16 తేదీలు మంచివి. అనూరాధ- ధన విషయమై ప్రయత్నము, 13 బంధుదర్శనము, శరీరశ్రమ, ఇష్టమిత్రగోష్ఠి, మందబుద్ధి. జ్యేష్ఠ-నూతన వ్యాపార ప్రయత్నము, 13 బంధుదర్శనము, శరీరపీడ, 14 ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీవివాద.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఆపద, త్రిపుట, అనారోగ్యము, సంతాపము, వైకల్యము సంప్రాప్తమవుతవి. 10 వరకు క్లేశము 11 నుంచి భీతి. 11. 12, 13 తేదీలు మంచివి. మూల- రాజకీయ వ్యవహార జయము, 10 ఇష్టమిత్రగోష్ఠి, ధన వ్యయము 14 బంధుదర్శనము, నీటికి సంబంధించిన వస్తులాభము, 15 ఇష్టమిత్రగోష్ఠి, మంద వ్యవహారము. పూర్వాషాఢ - సంగీత సాహిత్యాది కళలయందు అభిరుచి, 10 బంధుదర్శనము, ధన నిక్కచ్చి, 14 బంధుదర్శనము, సంఘములో గౌరవము, 15ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీ సల్లాపము. ఉత్తరాషాఢ- సంగీత సాహిత్య సరస సల్లాపములయందు ఆసక్తి, 11 ఇష్టమిత్రగోష్ఠి, కామచింత, 15 బంధుదర్శనము, క్రయవిక్రయ నైపుణ్యము, ఇష్టమిత్రగోష్ఠి, నిర్మల మనస్సు.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు,

శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈవారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. వ్యసనము, పొరపాటులు, శత్రుభీతి, శోకము. క్లేశము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 15 వరకు శత్రునాశము 16 నుంచి ఆరోగ్యము. 14, 15 తేదీలు మంచివి. శ్రవణం- మిత్రజన సల్లాపము, 11 బంధుదర్శనము, సుఖభోజనము, 15 బంధుదర్శనము, ధనలాభము, 16 ఇష్టమిత్రగోష్ఠి, స్వేచ్ఛావిహార



హైదరాబాదు లోని పురాతన బ్యాంకింగ్ సంస్థ

జి. రఘునాథ్‌మల్ బ్యాంక్ లిమిటెడ్

ఆకర్షకమైన వడ్డీ రేట్లకు డిపాజిట్లు తీసుకోబడును.
సేవింగ్స్ బ్యాంక్: సంవత్సరమునకు 2½ శాతము
స్పెషల్ సేవింగ్స్ బ్యాంక్: సంవత్సరమునకు 2 శాతము
సంప్రదింపులపై ఫిక్స్‌డ్ మరియు కాల్ డిపాజిట్లకు ప్రత్యేకమైన రేట్లు ఇవ్వబడును.
సరసమైన కిరాయ పద్ధతులపై మీ విలువగల ఆభరణముల నిల్వచేయుటకు
సేఫ్ డిపాజిట్ లాకర్లు గలవు.

ప్రపంచములో ఎచ్చటికయిన, సముద్రము విమానము మరియు రైలు ప్రయాణములు చేయుటకు మా ట్రావెల్ డిపార్టుమెంటు ఏర్పాట్లు చేయబడును.
సంప్రతించండి:— టెలిఫోన్ నెం. 4653.

పూర్తి వివరములకు సంప్రదించండి: ఎ. సీతారామయ్య సెక్రెటరీ. టెలిఫోన్: 4040 & 4041.
(Saba)

6 వ మహత్తర వారం
మోడరన్ థియేటరు వారి

అన్నా చెల్లెలు

సెలెక్టు - బొల్లారం.
ఆటలు: 3-0, 6-00 మరియు 9-30 గం॥
మరియు జి. ఆర్. టాకీస్- హన్మకొండ. తీరంచాబ్- కరీంనగర్.
(Nima) —పూర్ణా రిలీజ్.

10 వ సంయుక్త వారము
జగపతి పిక్చర్స్ వారి

అన్నపూర్ణ

కమల్ చిత్రా రాజరాజేశ్వరి
హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥ మరియు చిత్రా టాకీసులో నేడు అర్ధరాత్రి 1-0 గం॥
రేపు ఉ॥ 10-30 గం॥ ప్రత్యేక ఆటలు.
(Nima) శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

5 వ సంయుక్త వారము
ఏసియాటిక్ ప్రొడక్షన్స్

*** పతంగ్ ***

తా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా, ఉల్హాస్, రాజ్ మెహర, అచల, మనోరమ, రజ్ ఫీర్, ఓంప్రకాష్.
దర్శకత్వం: హర్‌గోవింద్...సూరజ్ ప్రకాష్. సంగీతం: చిత్రగుప్త.
లిబర్టి - హైదరాబాదు.
ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥
శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.
(Nima)

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
సోమవారం జులై 11

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని: శ్రీ వేంకటేశ సుప్రభాతమ్, 7-00 తె-వా, 7-15 రయీస్ ఖాన్: సితార్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి కేంద్రం), 1-00 ఎమ్ ఎస్. సుబ్రహ్మణ్యం, 1-30 విశ్వ విద్యాలయాలకు, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 పాఠశాలా కార్యక్రమం, 2-50 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

3-45 మాధ్యమిక పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 హిందీలో పద్మంబ కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 కె ఎమ్ బేగ్: ఘజలేం, 7-30 విజయవాడ వలె, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జానపదగేయాలు (విజయవాడ నుండి కేంద్రం), 9-45 రసమయి (ప్రసంగము), 10-00 విజయవాడ వలె, 10-30 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42 02 మీ (7140 కిలోసై)
ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎవలె, 8-45 ప్రసార సమాప్తి.
30.86 మీ (9720 కిలోసై)
మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 పేణువు: నిలయ విద్వాంసుడు, 2-20 ఎమ్ ఎస్. సుబ్రహ్మణ్యం, 2-50 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.
60.12 మీ (4990 కిలోసై)
3-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.
సా॥ 6-00 హైద్రాబాద్ ఎవలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 లలిత్ సంగీత్, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)
ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 దేశభక్తి గేయము, 6-40 భక్తిరంజని (హైద్రాబాద్ నుండి కేంద్రం), 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 బేగమ్ అఖ్తార్, 1-30 విశ్వ విద్యాలయాలకు, 1-50 తె-వా 2-00 ప్రసార సమాప్తి.
3-30 శ్రోతలకోరినపాటలు, 3-45 మాధ్యమికపాఠశాలలకు, 4-15 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము ద్వితీయ ప్రణాళికా సప్తాహము, రేడియో నివేదిక, 7-30 మంగళంపల్లి బాలమురళీకృష్ణ, 9-00 ఆం-వా, 9-15 భారత సమాజ పరిణామం, 9-30 ఆంధ్రదేశపు జానపదగేయాలు, 9-45 రసమయి (హైద్రాబాద్ నుండి కేంద్రం), 10-00 భక్తిరంజని: వెంకటాద్రి సంకీర్తనలు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బడుగుదేశాలకుకమ్యూనిస్టు దేశాల సహాయం

వాగ్దానంలో ఆరోవంతు మేరకే ఇప్పటికి చెల్లింపు

హాంబర్గు (ప. జర్మనీ), జులై 9
బడుగుదేశాలకు 1959 నుండి యీ నెలవరకు కమ్యూనిస్టు దేశాలు వాగ్దానము చేసిఉన్న ఆర్థిక సహాయములో 6 వ వంతుకు మాత్రమే చెల్లించినట్లు నిన్న ప్రచురించబడిన ఒక సర్వే లో ప్రకటించబడింది. కమ్యూనిస్టుదేశాలు బడుగు దేశాలకు 8 వేల మిలియన్ డాలర్లు సహాయం వాగ్దానం చేశాయి. కాని 550 మిలియన్ డాలర్లే చెల్లించబడినాయి. అయితే వాగ్దానం చేయబడిన 750 మిలియన్ డాలర్ల పైనిక సహాయం మాత్రం ఇవ్వబడింది.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం
సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890
హైద్రాబాద్, జులై 9

బంగారం	128-12-0
అశోక్ చిఫ్	129-0-0
సవరన్	87-0-0
వెండి 100 తు॥	216-0-0
చిల్లర తు॥ 1 కి	2-8-0

నగర వార్తలు

కార్పొరేషన్‌లో యు.సి.సి.

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని ఐక్యకార్మిక సంఘం (యు.సి.సి.) సభ్యులు శ్రీ మనోహరరాజ్ సక్సేనా అధ్యక్షతన సమావేశమై మునిసిపల్ యు.సి.సి నాయకుడుగా జగజీవన్ ప్రసాద్ ప్రైస్వాలును ఎన్నుకొన్నారు. శ్రీ శ్రీనివాసలాహోటి కార్యదర్శిగా ఎన్నుకోబడినారు. శాసనమండలిలోని కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్, రాజబహదూర్ గౌడ్, ఎం.పి. (కమ్యూ) కూడ హాజరైనారు.

చాల మంది ముస్లిములు మజ్లిస్‌కు ఓటు చేశారని ఎన్నికల ఫలితాల్ని సమీక్షిస్తూ పేర్కొన్నారు సిఐటియు వర్గం ప్రాతిపదికపై యు.సి.సి. కమిటీలను నెలకొల్పాలని నిర్ణయించబడింది.

శ్రీ పర్థలేశ్వర మందిరం ఎన్నికలు

ఎన్నికలు జరుగగా శ్రీ పర్థలేశ్వర మందిరమునకు శ్రీ రాంప్రసాదు అధ్యక్షులుగాను, ఉపాధ్యక్షులు శ్రీ బి. బాల్‌రెడ్డి, జనరల్ సెక్రెటరిగా శ్రీ ఎం. సత్యయ్య, అసిస్టెంటు సెక్రెటరిగా శ్రీ చిల్కూరి స్వామి, ట్రెజరరిగా శ్రీ ఎం పెంటారెడ్డి ఎన్నికైనారు.

"గల్బవీధి వాచనాలయమునకు" శ్రీ పి. సత్యనారాయణని, జనరల్ సెక్రెటరిగా కె. మాధవరావును, జె. సత్యనారాయణ సభ్యులుగా ఎన్నిక అయినారు.

స్వతంత్రుల గ్రూప్

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికైన స్వతంత్రులు ఏడుగురు జూలై 8న సమావేశమై తాము స్వతంత్రవర్గంగా వ్యవహరించాలని నిర్ణయించుకొన్నారు. శ్రీ కె. లక్ష్మీనారాయణ యీ గ్రూప్‌కు కన్వీనర్‌గా ఎన్నుకోబడినారు.

కాంపౌండర్ల పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జులై 9
గత జూన్‌లో జరిగిన కాంపౌండర్ల సప్లిమెంటరీ పరీక్షలో క్రింది నంబర్లుగలవారు కృతార్థులైనారు.
ఆంధ్ర: 2 నుంచి 6 9 10 12 నుంచి 16 18 నుంచి 22 24 నుంచి 27 29 30 32 నుంచి 34 36 నుంచి 41 43 46 47 50 నుంచి 53 58 నుంచి 64 66 నుంచి 71 75 నుంచి 77 79 81 నుంచి 88 మరియు 90 నుంచి 92.
తెలంగాణ: 93 94 96 99 101 102 104 105 107 108 110 111 మరియు 113.

వాణిజ్యసమాచారము

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, జులై 9
(పల్లా ఒక్కంటికి 120 శేర్లు)

దొడ్డు బియ్యం	61-0-0 64-0-0
సెంబర్గ బియ్యం	63-0-0 67-0-0
సాంబర్లు పొ॥	
కొత్తసాంబర్లు	78-0-0 79-0-0
నూకలు	40-0-0 51-0-0
వరంగల్ సాం. పొ॥	
కందులుపెద్దవి కొ॥	52-0-0 54 0-0
కందులుచిన్నవి కొ॥	48-0-0 50-0-0
మినుములు	54-0-0 58-0-0
సెనగలు	49-0-0 50-0-0
బెల్లం	58-0-0 60-0-0
పెసళ్ళు కొ॥	46-0-0 54 4-0
తెల్లజొన్నలు	51-0-0 52-4-0
పచ్చజొన్నలు	47-8-0 48-0-0
మిరపకాయలు	245-0-0 300-0-0
పసుపు	126-0-0 130-0-0
ఉల్లిగడ్డ కొ॥	12-0-0 14-4-0
చింతపండు కొ॥	80-0-0 110-0-0
నల్లవుసులు	40-0-0 40-0-0
తెల్లనువ్వులు	128-0-0 188-0-0
సర్దలు	
పెద్ద కందిపప్పు	76-0-0 78-0-0
చిన్న కందిపప్పు	65-0-0 70-0-0
సెనగపప్పు	57-0-0 60-0-0
పెసరపప్పు	72-0-0 74-0-0
మినుప పప్పు	76-0-0 77-0-0
ఆముదాలు	76-0-0 77-0-0
అంకపిండి	51-0-0 52-0-0
ఇలాతిదాన చి॥	81-0-0 62-0-0
యెర్రనువ్వులు	
యెర్రబొబ్బర్లు	
(12 శేర్ల మణుగు)	
అల్లం	9-0-0 10-8-0
యెల్లిగడ్డ	4-0-0 6-8-0
పల్కునూనె	20-6-0 20-8-0
ఆలుగడ్డ	
(16 శేర్ల మణుగు)	
ధనియాలు	19-12-0 20-8-0
బన్సిగోధుమలు	
కుస్మలు	

ఈప్రకారము యీరోజు అయిన ధరలు ప్రాయించాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

అంతర్జాతీయ కంట్రోలులో నిరాయుధీకరణ ఒప్పందం

రష్యా సిద్ధంగా ఉందని కృశ్చేవ్ వెల్లడి

వియన్నా, జులై 9
ఆస్ట్రియా పర్యటనను ముగించుకొని మాస్కోకు బయలుదేరేముందు సోవియట్ ప్రధాని కృశ్చేవ్ యిక్కడ జరిపిన విలేఖరుల గోష్ఠిలో అంతర్జాతీయ కంట్రోలులో నిరాయుధీకరణ ఒప్పందాన్ని కుదుర్చుకోడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగా ఉందన్నారు.

పశ్చిమ జర్మనీ గనుక దిగువసభ సమావేశాన్ని పశ్చిమ బెర్లిన్‌లో జరిపితే అదే సమయానికి కమ్యూనిస్టు దేశాలు తూర్పు జర్మనీతో ప్రత్యేక శాంతిసంధిని కుదుర్చుకోగలవన్నారు.

రష్యా శాంతిని కోరుతున్నదనీ, అయితే దాని కొరకు యాచించదనీ అన్నారు.

భూమిమీదా, నీళ్లలోనూ పోయే వాహనం

లండన్, జూలై 9
మొదటవోవర్ క్రాఫ్ట్- ఇక్కడ కుషన్ క్రాఫ్ట్, ఇదో కొత్త వాహనం. నీళ్ళలోనూ, భూమి మీదా నడుస్తుంది ఇంజను స్పిట్ఫుయార్ ఇంజను. బెంబ్రిడ్జి విమానాశ్రయంలో జూన్ 23 వ తేదీన దీనిని ప్రదర్శించారు ఉత్తర కామరూన్లలో తోటల నుంచి పండ్లు చేరవేయడానికి దీనిని తయారు చేశారు. పది టన్నుల పండ్లను గంటకు 30-40 మైళ్ళ వేగాన చేరవేస్తుంది. గుండ్రగా ఉంటుంది. వ్యాసం 19 అడుగులు. బరువు ఓటన్ను ఉంటుంది. ఇద్దరు ప్రయాణికులూ, డ్రైవరూ కూర్చునే వీలుంటుంది. లంకల వంటి ప్రదేశాలలోని తోటలనుంచి పండ్లు చేరవేయడానికి పనికి వస్తుంది. ప్రొపెల్లర్లుంటయ్, వాటి సహాయంతో వెనుకకూ, ముందుకూ, కూడా నడిపించవచ్చు. నీటికి లేదా భూమికి 12-15 అంగుళాలు ఎత్తున ఎగురుతూపోతుంది.

చప్పుడులేకుండా వేగంగా పోయే రైళ్ళు

బ్రిటిష్ ట్రాన్స్‌పోర్టు కమీషన్ కోసం మెట్రో పొలిటన్ కామెల్ కారేజ్-వాగన్ కంపెనీ లిమిటెడ్ నిర్మించిన డీసెల్-విద్యుచ్ఛక్తి రైళ్లు గంటకు 90 మైళ్ళ వేగాన పోతవి. రణగొణధ్వని ఉండదు. ప్రయాణం చాలా హాయిగా ఉంటుంది. మధ్య మధ్య ఆగనవసరంలేని మార్గాలలో బాగా ఉపయోగ పడుతవి.

అస్సాంలో యింకా ఉద్రిక్త పరిస్థితి

షిల్లాంగ్, జూలై 9
అస్సాంలో బెంగాలీలపై దౌర్జన్యాలు జరిగిన ఫలితంగా ఏర్పడిన కలత పరిస్థితి కుదుటపడినట్లు, అయితే ఉద్రిక్తత యింకా ఉన్నట్లు అధికార వర్గాలు ప్రకటించినవి

ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహాకు తీవ్రమైన జ్వరంవచ్చి ఆయన అస్వస్థుడుగా ఉన్నందున నేడు జరగవలసిన అస్సాం కాంగ్రెసు కార్యవర్గ సమావేశం వాయిదా పడింది.

షిల్లాంగ్‌లో కర్ఫ్యూ కొనసాగుతున్నది.

భాషా విషయకమైన యీ కలతల వలన రైలు, రోడ్డు, టెలిగ్రాఫ్, టెలిఫోన్ తపాలా సర్వీసులకు అంతరాయం కలిగింది.

బెంగాల్‌లో సంఘటన

కలకత్తా, జూలై 9: అస్సాంలో అధికారభాషా సమస్యపై జరిగిన అల్లర్లు ఫలితంగా ఉత్తర బెంగాల్‌లోని అలిపూర్-దార్స్ పట్టణంలో అనేక యిండ్లకు నిప్పంటించడం, ఆస్తిని దోచుకోవడం జరిగింది ఈపట్టణం అస్సాం సరిహద్దులోఉంది. ఈ కొట్లాటలలో డజనుమంది గాయపడ్డారు.

ఆదర్శ విద్యాసంఘం ఎన్నిక

నాగరకర్నూలు, జులై 9
నాగర్ కర్నూలు బ్లాక్‌లోని పాలెంగ్రామంలో ఎయిడెడ్ మాధ్యమిక పాఠశాలా సహాయం నిమిత్తం గతనెల 21వతేదీన ఆదర్శవిద్యాసంఘమను ఒక సంఘం ఏర్పడినది.

ఆ సంఘమునకు శ్రీ యం. సి. గుప్త అధ్యక్షులుగను, శ్రీ ఆర్. బాలకృష్ణారెడ్డి దేశాయి ఉపాధ్యక్షులుగను, శ్రీ టి. సుబ్రహ్మణ్యశర్మ కార్యదర్శిగను, జి. శ్రీకిషన్ కోశాధికారిగాను: 21మంది కార్యవర్గపు సభ్యులుగాను ఎన్నికయినారు.

లేఖావళి

దోమకొండ పోస్టాఫీస్ పరిస్థితి

ఆర్యా!
మాగ్రామము జనాభా (6500) గృహసంఖ్య (1800) ఇక్కడ దిగువ ప్రభుత్వ కార్యాలయాలు కూడ వున్నవి.
(1) జనతా కళాశాల (2) ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల (3) ఉపవిద్యాధికారి కార్యాలయము (4) కమ్యూనిటి సెంటర్, వైద్యశాల, మరియు కోఆపరేటివ్ సొసైటీలు కలవు. ఇంకా (17) ప్రైవేట్ బీడి కార్ఖానాలు ఉన్నవి ఇక్కడ జనాభాకు తగినట్టు పత్ర వ్యవహారాలు కూడ నడుస్తవి ఇక్కడ ఒక బ్రాంచి పోస్టాఫీసు కలదు ఇక్కడి అవసరాన్ని బట్టి ఒక సబ్ పోస్టాఫీసు ఉండవలసినది. ఇట్టి సబ్ ఆఫీసుకొరకుఎన్ని దరఖాస్తులుపెట్టినాఇంతవరకుప్రయోజనం కలుగలేదు. ఇక్కడ పరియయిన పోస్టుమన్ లేనందున 14,15 రోజులటప్పా పంచకుండ పోస్టాఫీసులోనే ఉన్నది ఈ ప్రకారంగా పోస్టు అందక చాలా అవస్థ జర్గుచున్నది.
ఇట్లు
దోమకొండ గ్రామప్రజలు

వనమహోత్సవ ఆరంభ సంరంభాలు

ఆర్యా!
ప్రతి సంవత్సరము లాగానే యీ సంవత్సరం కూడ మళ్ళీ వనమహోత్సవ పర్వదినసాలూ, వాని ఆరంభ సంరంభాలూ ఆరంభమైనవి. అపుడే వాని ప్రాధాన్యాన్నీ, ప్రాముఖ్యాన్నీ వివరిస్తూ అమాత్యుల ఆకాశవాణి ప్రసారాలూ ఆరంభమైనట్లు పత్రికల ద్వారా తెలియుచున్నది.

ఈ వన మహోత్సవాల సందర్భాలలో పెద్దల ప్రసంగాలు వింటుంటే నాటి కవుల వన వర్ణనలూ ప్రబంధ నాయికా సౌందర్య వర్ణనలమాదిరిగా నోళ్ళూరిపోతవి. ఆదర్శాలు వింటుంటే ఆకాశ చుంబితాలుగా అగుపడును. కాని ఆచరణలో చూస్తే మటుకు అధః పాతాళమునకు అంటుకొని పోవడం కనుపించును. ప్రభుత్వపు ఆదేశాలను శిరసా వహించితాలూకా ప్రాంతాల్లో జరుగుచున్న వనమహోత్సవాలను పరిశీలించితే అవి "వన విధ్వంసనోత్సవాలూ-తరు ఖననోత్సవాలు" అని సామాన్యునికినీ తేటతెల్లము కాగలదు. ఈ జరిగే తంతులను బట్టి చూస్తే బలవంతపు బ్రాహ్మణార్థాలుగా మాత్రమే కనబడుచున్నది. ఆనాడు వేమన చెప్పిన "భక్తిలేని పూజ పత్రి చేటు" అన్నది ప్రత్యక్షర ప్రత్యక్ష సత్యము అని ఋజువగుచున్నది.

దేశం స్వాతంత్ర్యం పొందినది మొదలు యే విషయంలో, యే నైతిక సంస్కరణలో పట్టిచూచినా అధ్వాన్నం అడుగంటింది; (ఆత్మ) బోధ బుగ్గిపాలైనది. ఆచరణ అధ్వాన్నమై అదృశ్యమైనది. కాని- ప్రచారం చేయడం మాత్రం సర్వ సామాన్యంగా జాతీయమైపోయినది. అంటే ధర్మసూక్ష్మాలూ, ఆదర్శాలూ అనేవి అన్నీ పరస్త్రీ పదాలేకాని ఆత్మనే పదాలు కావని రాచకీయ జాతీయ జీవులు నిరూపించుచున్నారు.

గద్వాల ప్రజల దౌర్భాగ్యమో, గద్వాల నాయకుల హస్త ప్రభావమో కాని యీ వనమహోత్సవాలు ఆచరణలోకి వచ్చిన సంవత్సరం మొదలు నేటి వరకు నాటిన చెట్లలో యీ నాటికి ఒక్కటి పెరిగి పెద్దదైనది కానీ, బ్రతికి వున్నదికానీ యెక్కడున్నదో అగుపించడంలేదు. గద్వాల నగరంనుండి రెండుమైళ్ళలో గల కృష్ణా నదీతీరం వరకూ, గద్వాల నగరంనుండి ప్రభుత్వ హాస్పిటలూ, రైల్వేస్టేషను వరకూ గల రోడ్డులకు రెండువైపుల గద్వాల సముస్థానంగా వుండిన రోజులలో నాటి పెంచి పెద్ద చేసిన చెట్లతో కృష్ణానదికి వెళ్ళువరకు సూర్యరశ్మియే సోకకుండెడిది. కాని నేడు చెట్టునీడకే కరవైనది; కొంద రధికార్లు ఇళ్లకే చింత వేపచెట్ల కొమ్మలు వంటకట్టెలుగా పోవుచున్నవి.

కావున వనమహోత్సవాల పేరట ఈ వన విధ్వంసనోత్సవాలూ, తరుఖననోత్సవాలూ చేయించి, యెవరికీ యేవిధంగానూ అపకారం చేయని చెట్లను బ్రతకకుండా చేయకుండ ప్రభుత్వం కట్టు దిట్టం చేయిస్తే అదే వదివేల వనమహోత్సవాలు చేయించినంత పుణ్యం అని ప్రార్థిస్తున్నాము. ఇట్లు
గొట్టిముక్కుల కృష్ణమూర్తి.
గద్వాల 9-7-1960

కేంద్రఖాది గ్రామ ఉద్యోగాభివృద్ధి సంఘ మహాసభలు

హైద్రాబాద్, జులై 9
కేంద్రఖాది గ్రామోద్యోగాభివృద్ధి సంఘపు మహాసభలు, హిమాయత్ నగరంలో కార్యాలయ భవనములో శ్రీ కె. కృష్ణమూర్తి (ఎం-ఎల్-ఏ) అధ్యక్షతన జరిగినవి ఈ మహాసభలకు మహాబూబ్‌నగర్ జిల్లా, నల్లగొండ జిల్లా, ఖమ్మంమెట్టుజిల్లా, సంగారెడ్డి స్థానిక ప్రతినిధులు సకాలంలో హాజరైరి.

అనేక సమస్యలను చర్చించి, సామరస్యభావముతో ఈ పరిశ్రమలనూతన పద్ధతులలో ముందు నడిపించుటకు ఈ క్రింద నుదహరించబడిన నూతన కార్యవర్గమును ఏకగ్రీవముగా మహాసభవారు ఎన్నుకొనిరి. అధ్యక్షులు శ్రీయుతులు కె. రమా మనోహరరావు (హైద్రాబాద్), కార్యదర్శి కొండయ్య (నాగర్ కర్నూల్), సహాయ కార్యదర్శి రాజారావు (నల్లగొండ), సభ్యులు: రామస్వామి (షాద్ నగర్), సోమప్ప (సంగారెడ్డి), రామస్వామి (తూప్రాన్), లక్ష్మీదేవి (సీతాఫల్ మండి సికింద్రాబాద్).

నేడే చూడండి!
ముగ్గురు వీరులు
(తెలుగు)
నూర్‌మహల్
అంబరుపేట
ఆటలు: 3-15, 6-30, 9-30
(Nima)

12 వ సంయుక్త వారము
గురుదత్ వారి
చౌధ్వీకా చాంద్
ప్రభాత్ హైద్రాబాద్.
ఆటలు: 3-15, 6-30, 9-30 గం॥
అలంకార్ సికింద్రాబాద్
మహంకాళి జాతర సందర్భమున అలంకార్‌లో నేడు 5 ఆటలు: ఉ॥ 11-00 గం॥ 3-30, 6-30, 9-30 అర్ధరాత్రి 1-15 గం॥
అలంకార్‌లో రేపు 3-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.
ప్రభాత్‌లో పూర్తివారము మ్యాటినీలు గలవు.
రెండు థియేటర్లలోను హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.
(Trupix)

4 వ సంయుక్త వారము
తిరుమల పిక్చర్స్ వారి
సమాజం
తా॥ రాజసులోచన, గిరిజ, జగ్గయ్య, రేలంగి,
సాగర్ - హైద్రాబాద్.
రాజేశ్వర్ - సికింద్రాబాద్.
ఆటలు: 2-00, 6-00, 9-30 గం॥
రాజేశ్వర్‌లో నేడు 5 ఆటలు: ఉ॥ 10-00, సా॥ 2-00, 6-00 మరియు 9-45 రాత్రి 1-30 గం॥
మీ సీట్లను ముందుగా రిజర్వు చేసుకోండి!
(Trupix) ఫిమ్రియా విడుదల.

5 వ దిగ్విజయ సంయుక్త వారం:
అలంకార్ చిత్ర వారి
సర్‌హద్
తా: దేవానంద్, సుచిత్రాసేన్, రాగిణి, అన్వర్, సజ్జన్,
దర్శకత్వం: శంకర్ ముఖర్జీ. సంగీతం: సి. రామచంద్ర.
అశోక్ హైద్రాబాద్. ప్యారడైజ్ (పర్ కండిషన్‌డ్) సికింద్రాబాద్.
ఆటలు సమయాలు: 3-00, 6-15, 9-45 గం॥
మహంకాళి జాతర సందర్భమున ప్యారడైజ్‌లో రేపు 3 ఆటలు: 3-00 ప్రత్యేక మ్యాటినీ.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
(Trupix) చిత్రకళాపిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
నిస్సహాయుడైన బాలుని హృదయవిదారకమైన గాథా చిత్రము.
సూపర్ పిక్చర్స్
*** బారూద్ ***

తా॥ షేక్ ముక్తార్, కుమ్ కుమ్, హనీఇరాని, హీరాలాల్, ముక్రి, మరియు నూతన నటుడు సుధీర్.
నిర్మాత & దర్శకుడు: ఆస్పీ. సంగీతం: ఖయ్యాం.
జమ్ ఐ ట్ హైద్రాబాద్. నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
మనోహర్ సికింద్రాబాద్. నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
రెండు థియేటర్లలోను రేపు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
తదుపరి మార్పు: లక్ష్మి- వరంగల్.
(Nima) —రాజశ్రీ పిక్చర్స్ విడుదల.

హైద్రాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంటుప్రొడక్ట్సు లి.,

(ఆంధ్ర ప్రదేశ్, హైద్రాబాద్‌లో స్థాపితము)

నోటీసు

హైద్రాబాదు ఆస్‌బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్సు లిమిటెడ్ వారి అసాధారణ సమావేశము కంపెనీయొక్క రిజిష్టర్డు కార్యాలయమున సనత్‌నగర్, హైద్రాబాద్-18 లో 1960 ఆగస్టు 1 వ తేదీ సోమవారం సాయంత్రం 4-30 గం॥ జరిపి, యీ దిగువ తీర్మానము పరిశీలించి అవసరమనిపించే యెడల మార్పులతో అంగీకరింపబడునని ఇందుమూలమున తెలియజేయనైనది

గుర్తింపుకొరకు అధ్యక్షునిచే సంతకము చేయబడి, సమావేశములో ప్రతిపాదింపబడిన అగ్రిమెంటు ముసాయిదాలోని షరతులు, నిబంధనల ప్రకారము నిర్ణీతమగు ప్రతిఫలములో 1960 ఆగస్టు 15 నుండి 10 సంవత్సరములపాటు మెసర్స్: హైద్రాబాద్ ఏజన్సీస్ ప్రయివేట్ లిమిటెడ్ వారు కంపెనీ మేనేజింగ్ ఏజంట్లుగా నియమించబడుతారు. ఈ యేర్పాటుకు కేంద్ర ప్రభుత్వామోదమును పొందవలసివుంది. కేంద్ర ప్రభుత్వము తన ఆమోదమును తెలియజేయుటకు యేవైన షరతులు, మార్పులు సూచించినట్లయితే వాటిని అనుసరించుటకు మెసర్స్: హైద్రాబాద్ ఏజన్సీస్ ప్రయివేట్ లిమిటెడ్., వారికి డైరెక్టర్లకుమధ్య అంగీకారమయ్యే యే మార్పులుగానిచేస్తూ కంపెనీ డైరెక్టర్లు మెసర్స్: హైద్రాబాద్ ఏజన్సీస్ ప్రయివేట్ లిమిటెడ్ వారితో అగ్రిమెంటు ముసాయిదాలోని షరతుల ప్రకారము అగ్రిమెంటు కుదుర్చుకొనుటకు అధికారము యివ్వబడినారు. అని తీర్మానించనైనది.

బోర్డు అనుమతిన

సనత్‌నగర్,
హైద్రాబాద్-18
తేదీ 7-7-1960

హైద్రాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్సు లిమిటెడ్ తరపున
ఆర్. ఎన్. జలాన్,
సెక్రెటరీ,

నోటు:- సభ్యుడు సమావేశమునకు హాజరై వోటు చేయవచ్చును లేక తన తరపున ప్రాక్సీని నియమించుకోవచ్చును అట్టి ప్రాక్సీ కంపెనీ సభ్యుడయి వుండనవసరములేదు.

నోటీసుకు అనుబంధించబడియున్నట్టి 1956 కంపెనీల చట్టముయొక్క 173 సెక్షనులో కోరబడిన ప్రకారము వివరణాత్మకమైన పట్టికవెంట పూర్తి వివరపు నోటీసులు కంపెనీతో రిజిష్టరయివున్న వాటాసభ్యులందరికి విడిగా వారి అడ్రసులకు పంపించబడియున్నవి.

ఉస్మానియా యూనివర్సిటీ— హైద్రాబాదు (ఆంధ్ర ప్రదేశ్)

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరింపబడిన భవన నిర్మాణమునకై పి. డబ్ల్యు. డి. రిజిష్టర్డు కంట్రాక్టర్లు మరియు పేరొందిన భవన నిర్మాణ కంపెనీలు తమ టెండర్లను యిచ్చుటకు ఆహ్వానింప బడుచున్నారు.

టెండరుదర నమోద సంఖ్య	కట్టడపుపని భవనము యొక్క పేరు	కంట్రాక్టు విలువ	ధరావతు సొమ్ము	కంట్రాక్టు వ్యవధి	పూర్తి చేయ వలసిన తేదీ
1. సైన్స్ అండ్ ఆర్ట్సుకాలేజి					
రూ. 80.60	వైట్ హాల్ హోటల్ ఎదురుగా సికింద్రాబాద్.	రూ. 4,55,050	రూ. 11,377	కె-2	ఒక సంవత్సరం

1. టెండర్లు 28-7-60 తేది పగలు పండ్రెండు గంటలవరకు ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ గారిచే తీసికొనబడును.
2. టెండర్లు ది. 28-7-60 తేదీ పగలు 12-30 గంటకు తెరువబడును.
3. షెడ్యూలుతోను, నిర్మాణ వివరములతోను కూడిన టెండర్లు పై నుదహరింపబడిన టెండరు ధర రూ. 80-60 చెల్లించినపిమ్మట ది 15-7-60 నుండి 28-7-60 వ తేదీ వరకు ఆఫీసు జరుగు దినములలో, ఆఫీసు సమయములలో విక్రయింపబడును.
4. అగ్రిమెంటు బాండు సంతకముచేసిన తేదీనుండి పై నుదహరింపబడిన సమయమునకు లోగా పని పూర్తిచేయవలయును.
5. ఏ కంట్రాక్టర్లు తమ రాబడిపన్ను, విక్రయపన్ను చెల్లించిన సర్టిఫికెట్లను పొందినారో వారే తమ టెండర్లను పై నుదహరింపబడిన పనిని చేయుటకు సమర్పింప నర్హులు.
6. పై నిర్మాణమును ఎం. డి. ఎస్. ఎస్. ప్రకారముచేయవలయును.
7. కారణము చూపకయే, ఫైనాన్సు కమిటీ వారు అవసరమైన యేదైన ఒక టెండరుగాని, అన్ని టెండర్లుగాని నిరాకరింతురు.
8. ధరావతు మొత్తము క్రాసు బ్యాంకిచెక్కుద్వారా ఉస్మానియా యూనివర్సిటీ స్పెషల్ బిల్డింగ్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ గారిపేర జమకట్టవలయును.

బెదిరింపబడుతున్న సమ్మెకాలంలో సర్వీసుల నిర్వహణకు

వలంటీర్లనిమిత్తం పిలుపు

బెదరింపబడుతున్న సమ్మెకాలములో అత్యవసరమైన తంతి తపాలా శాఖల సర్వీసులు నిర్వహింపబడే నిమిత్తము తోడ్పడదలచిన ప్రజలు దిగువ తెలిపిన ఆఫీసరులలో తమకు వీలుగానున్న ఏ ఆఫీసరునైనా కలుసుకొనవలసిందిగా కోరబడుతున్నారు.

1. సీనియర్ సూపరింటెండెంట్, పోస్టాఫీసెస్, హైద్రాబాద్, దక్కన్.
2. పోస్టాఫీసుల సూపరింటెండెంట్, రాజమండ్రి.
3. పోస్టాఫీసుల సూపరింటెండెంట్, కర్నూలు.
4. పోస్టాఫీసుల సూపరింటెండెంట్, విశాఖపట్టణం.
5. పోస్టాఫీసుల సూపరింటెండెంట్, ఏలూరు.
6. పోస్టాఫీసుల సూపరింటెండెంట్, మహబూబునగర్.
7. పోస్టాఫీసుల సూపరింటెండెంట్, చిత్తూరు.
8. పోస్టాఫీసుల సూపరింటెండెంట్, చిలకలపూడి.
9. పోస్టాఫీసుల సూపరింటెండెంట్, నిజామాబాద్.
10. పోస్టాఫీసుల సూపరింటెండెంట్, నెల్లూరు.
11. పోస్టాఫీసుల సూపరింటెండెంట్, కడప.
12. పోస్టాఫీసుల సూపరింటెండెంట్, వరంగల్, హనుమకొండ.
13. పోస్టాఫీసుల సూపరింటెండెంట్, గుంటూరు.
14. ఆర్. ఎం. ఎస్. సూపరింటెండెంట్, వై డివిజన్, విజయవాడ.
15. ఆర్. ఎం. ఎస్. సూపరింటెండెంట్, జడ్ డివిజన్, హైద్రాబాద్.
16. టెలిగ్రాఫ్స్ డివిజనల్ యింజనీర్, హైద్రాబాద్.
17. టెలిగ్రాఫ్స్ డివిజనల్ యింజనీర్, విశాఖపట్టణం.
18. టెలిగ్రాఫ్స్ డివిజనల్ యింజనీర్, కర్నూలు.
19. ఫోన్స్ డివిజనల్ యింజనీర్, హైదరాబాద్.
20. డిటి ఒ ఇన్‌చార్జి సూపరింటెండెంట్, విశాఖపట్టణం.
21. డిటి ఒ ఇన్‌చార్జి సూపరింటెండెంట్, విజయవాడ.
22. డిటి ఒ ఇన్‌చార్జి సూపరింటెండెంట్, హైదరాబాద్.
23. డి. టి. ఒ ఇన్‌చార్జి సూపరింటెండెంట్, సికింద్రాబాద్.
24. డి. టి. ఒ. ఇన్‌చార్జి సూపరింటెండెంట్, కాకినాడ.
25. డి. టి. ఒ ఇన్‌చార్జి సూపరింటెండెంట్, గుంటూరు.
26. డి. టి. ఒ. ఇన్‌చార్జి సూపరింటెండెంట్, కర్నూలు.
27. డి. టి. ఒ ఇన్‌చార్జి సూపరింటెండెంట్, రాజమండ్రి.

పెద్దఎత్తున ప్రణాళికా వారోత్సవాలు

హైద్రాబాద్, జులై 9

పంచవర్ష ప్రణాళికా ప్రచారసరళి ఈయేడు అపూర్వమైన పద్ధతిలో జరుగుతుందని ప్రణాళిక, సమాచారశాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశానికి సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్ర లూథర్ కూడ హాజరైనారు. ఆంధ్ర యువతీ మండలి హాలులో జులై 12వ తేదీన సాయంత్రం 5-30 గంటలకు ప్రారంభమగు ద్వితీయ ప్రణాళికా ప్రచార వారానికి గవర్నర్ శ్రీ భీమసేన సచార్ ప్రారంభోత్సవం నిలిపెదరు ముఖ్యమంత్రి శ్రీడి.సంజీవయ్య, ప్రణాళికల మంత్రి, డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీఎం.పి. పాయ్ ఆ రోజు ప్రసంగించెదరు. ప్రణాళికల ప్రాముఖ్యాన్ని ప్రజలకు తెలియపరచుటకు ప్రతియేడు ప్రణాళికల వారం జరుపబడుచున్నదని మంత్రిగారు చెప్పారు. ఈ సమావేశానికి తొలుత ఎన్.సి.సి, ఎ.సి.సి, స్కౌట్స్, గర్ల్ గైడ్స్ ఇంకా ఇతర స్వచ్ఛంద వ్యవస్థలతోను, 12 వివిధ ప్రభుత్వశాఖలవారు ప్రణాళికా కాలంలో సాధించిన అభివృద్ధిని తెలిపే వాహన ప్రదర్శనలతోకూడిన ఒక ఊరేగింపునకు 8-30 గంటలకు చార్‌మినార్ వద్ద శ్రీ పిడతల రంగారెడ్డి ప్రారంభోత్సవం చేసెదరు. ఆ ఊరేగింపు అచటి నుండి నయాపూల్, మోజంజాహి మార్కెట్, ఆబిడ్ సర్కిల్, రెసిడెన్సీబోటీ, కాచీగూడ మీదుగావెళ్ళి యువతీ మండలివద్ద సమాప్తమగును. ఈ మార్గం మధ్యన ఉన్న 6 చౌరాస్తాలలో 6 గురు మంత్రులు ఇంకా తదితర ప్రజా నాయకులు ఉండి ఎన్.సి.సి. వారి వందన సమర్పణను స్వీకరించి వారికి పోత్సాహం కల్పించెదరు. ఈ ఊరేగింపు వెళ్ళేమార్గమేగాకుండా ఇతర చౌరాస్తాలను, బజార్లను అలంకరించెదరు. ధాన్యపువర్తకుల సంఘం, ఇతరవర్తక సంఘాల వారిని, మునిసిపాలిటీని ప్రణాళికా నినాదాలతో గూడిన బానర్లను, కమాన్‌లను దారిగుండా ఏర్పాటు చేయాలని కోరబడినదన్నారు. ఉత్తమ అలంకరణకు ఒక బహుమతి ఇవ్వబడునన్నారు. ఊరేగింపు యువతీ మండలిచేరగానే అచటరెండు గంటలపాటు సాంస్కృతిక ప్రదర్శన జరుగునన్నారు.

మొదటిరోజు ఊరేగింపు వెళ్ళుచున్న సమయంలో ప్రణాళికకు సంబంధించిన కరపత్రాలు విమానం నుండి వెదజల్లబడునన్నారు. ఊరేగింపు సమాప్తం కాగానే అందులో పాల్గొన్న విద్యార్థులకు మిఠాయిపంచిపెట్టబడునని, యువతీమండలి హాలుకు విద్యుద్దీపాలంకరణ జరుగునని తెలిపారు. మహిళా సంక్షేమ శాఖవారు, యూనివర్సిటీవారు, కార్పొరేషన్లు, ఆలిండియా రేడియోవారు మిగతా 5 రోజులు సాంస్కృతిక ప్రదర్శనలు నల్పెదరన్నారు. జులై 18 వ తేదీన సమాప్తమయ్యే ఈఉత్సవాలలో లో ఉత్తమమైనవిగా పరిగణింపబడిన ప్రదర్శనలకు బహుమతులివ్వబడునన్నారు. ఊరేగింపు సమాప్తమైన తదుపరి విద్యుద్దీకరింపబడిన ప్రదర్శన వాహనాలు నగర ముఖ్యవీధులలో తిరుగగలవన్నారు. జిల్లాలలో ఈ ప్రణాళికా వారం కేవలం జులై 10,11 తేదీలలో మాత్రమే జరుపబడునన్నారు. జులై 10వ తేదీన ప్రణాళికలమంత్రి అనంతపురంలోను, ముఖ్యమంత్రి కర్నూలులోను ప్రణాళికా వారాన్ని ప్రారంభించెదరు.

తిరుగుబాటు దార్లతో కాంగోలో ఒప్పందం

ఫలితంగా ఉద్రిక్తత తగ్గుదల: ప్రధానిని హత్య చేయ ప్రయత్నించిన ఐరోపావారి అరెస్టు

లియోపోల్డువిల్లె, జులై 9

కాంగోలో అంతర్యుద్ధానికి నాందీగా ప్రారంభమైన తిరుగుబాటు సైనికుల పాలనను ప్రధాని లుముంబా 12 గంటలలో అంతం చేశారు. లియోపోల్డువిల్లెలో మార్షల్ లా విధించి ఐరోపావారిని బీభత్సం చేసినతరువాత తిరుగుబాటు దార్లతో ఒప్పందం కుదిరినట్లు ప్రధాని ప్రకటించారు.

ఆ ఒప్పందం ప్రకారం రాజధానిలో వెంటనే ఉద్రిక్తత తగ్గిపోతుంది.

ప్రధానిని హత్యచేయడానికి ప్రయత్నించిన ఐరోపావారి వర్గాన్ని అరెస్టుచేసినట్లు కూడ ప్రకటించబడింది.

బెల్జియన్ జోక్యం

కాంగో ప్రభుత్వ కోరికపైనే బెల్జియన్ జోక్యం చేసుకొన్నట్లు ప్రధాని గాస్టన్ ఎక్స్కెన్స్ నేడు బ్రసెల్స్‌లో ప్రకటించాడు.

కాంగో, సోవియట్ యూనియన్లు దౌత్య సంబంధాల్ని నెలకొల్పడానికి అంగీకరించినవి.

బ్రహ్మపుత్రానది నీటిమట్టం పెరుగుదల

డిబ్రూగర్, జూలై 9: బ్రహ్మపుత్రానది నీటిమట్టం రోజురోజుకూ పెరుగుతున్నది. ప్రమాదాన్ని సూచించే గుర్తుదాటి రెండడుగుల వరకూ నీటిమట్టం వచ్చింది. గంటకు అంగుళమున్నర చొప్పున నీటిమట్టం పెరుగుతున్నది

కోర్కెల్ని ఇప్పటికి సిద్ధాంతరీత్యా ఆమోదిస్తే చాలు

ఎస్. ఎం. జోషి ప్రకటన

బొంబాయి, జులై 9

"కపీస వేతన నిర్ణయము, జీవన వ్యయసూచితో కరవు భృతిని కలిపివేయడము - ఈ రెంటిని ప్రభుత్వం సిద్ధాంతరీత్యా ఆమోదిస్తే వివరాలు తరువాత నిపుణులచే తయారు చేయించవచ్చు" అని ఈవేళ ఢిల్లీకి బయలుదేరుతూ సంయుక్త చర్యాసంఘ ప్రముఖ సభ్యుడు శ్రీ ఎస్. ఎం. జోషి ప్రకటించారు. కేంద్రసిబ్బంది యూనియన్ల జాన్‌ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ నాథ్‌పాయ్ (ఎం పి.) కూడా ఢిల్లీ వెళ్ళారు. రేపు వారు సంయుక్త చర్యాసమితి స్థాయీసంఘ సమావేశములో పాల్గొంటారు.

ధరల స్థాయిని కంట్రోలుచేస్తామని కేవలం వాగ్దానాలుచేసి లాభంలేదనీ గతంలో ఇలా ఎన్నో వాగ్దానాలు చేసినా ధరలు పెరుగుతూనే ఉన్నాయనీ శ్రీ జోషి అన్నారు. ప్రభుత్వం ధరలు తగ్గించేట్లయితే డి ఏ ను జీవన వ్యయసూచితోకలిపే దుకు వెనుకాడ నక్కరలేదన్నారు.

బొంబాయిలోని జీవిత భీమా కార్పొరేషన్ ఉద్యోగులు తాము 14న సానుభూతిసమ్మె జరుపుతామని నేడు ప్రకటించారు.

ఇండియన్ మర్చెంట్స్ ఛేంబర్ వారు సమ్మెను వ్యతిరేకిస్తూ సమ్మె విరమించాలని విజ్ఞప్తిచేశారు.

కమ్యూనిస్టుల రాజీనామాలు

హైద్రాబాద్, జులై 9

ఆదిలాబాదు జిల్లా కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు మసూద్ అహ్మద్ ఖుర్షీద్, తాలూకాపార్టీ కార్యదర్శి శ్రీ జాక్లున్నారాయణలు పార్టీనుండి రాజీనామా యిచ్చారు.

క్యూబాకు రష్యారాకెట్ల మద్దతు

అమెరికాకు హెచ్చరికచేస్తూ క్రుశ్చేవ్ ప్రకటన

మాస్కో, జులై 9

క్యూబా వ్యవహారంలో అమెరికా జోక్యంపట్ల హెచ్చరికచేస్తూ నేడు రష్యా ప్రధానికృశ్చేవ్ అవసరమైతే రష్యారాకెట్లు క్యూబాను ఆదుకోగలవన్నాడు. ఇటీవలి రష్యా రాకెట్ ప్రయోగాలద్వారా తాము 8 వేల మైళ్ల దూరప్రదేశాన్ని కూడా రాకెట్లతో దాడిచేయగలమని నిరూపించామన్నాడు. బలప్రయోగంద్వారా సమస్యలు పరిష్కరించాలనుకొనేవారికిది హెచ్చరిక అనికూడా క్రుశ్చేవ్ అన్నాడు.

(మొదటి పేజీ తరువాయి)

సంఘం, ధాన్య వర్తకుల సంఘం, అంజుమన్ తరక్కీ ఉర్దూ, జమయతుల్ ఉలేమా.

ప్రధాని విజ్ఞప్తి ననుసరించి సమ్మె విరమించబడగలదనీ, లేక ఒకవేళ సమ్మె జరిగినా ఎంతోకాలంసాగదనీ పలువురు యీ బహిరంగ సభలో అభిప్రాయం వెల్లడించారు.

సమ్మెకూడదని

పలువురి అభిప్రాయాలు

సమ్మెకాలంలోవిద్యుత్సాధనికిసాయపడాలని విద్యార్థుల్ని కోరుతూ తుదిక్షణంలోనైనా సమ్మె ఆగిపోగలదని ఆశిస్తూ ఆలిండియా విద్యార్థి కాంగ్రెసు నేడొక ప్రకటన చేసింది.

ఉస్మానియా యూనివర్సిటీ జాతీయ విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ పాల్వాయి గోవర్ధనరెడ్డి, ఉపాధ్యక్షుడు మహమూద్ అహ్మద్ ఖాన్, మహిళా కార్యదర్శిని కుమారి ఆర్. వాసు, ఆర్ట్సుకాలేజియూనియన్ ఉపాధ్యక్షుడు ఎ. షుకూర్, ఎన్. యు. ఎస్. కార్యవర్గ సభ్యుడు ఎం. వి. రాఘవన్‌లు కూడా సమ్మెను నిరసిస్తూ ప్రకటించారు.

జట్‌ప్రోలు రాజా భారత సేవక సమాజ్ తరపున 100 మంది వలంటీర్లను ముఖ్యంగా విద్యార్థులు - ఇస్తానన్నారు.

సింధు కాంగ్రెసు వర్కర్ల సమితి వారు తాము ప్రభుత్వానికి పోస్టుమాస్టర్ జనరల్‌కు వాలంటీర్లను సప్లయి చేయడానికి సంసిద్ధతను ప్రకటించారు.

తాండూరు పంచాయత్ సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. మాణిక్యరావు తాను మరివందమంది సమ్మెకాలంలో పనిచేస్తామని ప్రకటించారు

ఆలిండియా మోటార్ యూనియన్ కాంగ్రెసువారు తమ యూనిట్లకు సర్క్యులర్ పంపుతూ సమ్మెకాలంలో అవసరమైతే ప్రయాణీకుల్ని సరకుల్ని మోటార్లలో చేరవేయటానికిపూర్తిగా ప్రభుత్వానికి తోడ్పడాలని కోరారు.

ఇండియా చీఫ్ స్కౌట్సు ఛత్తారీ నవాబు అందరు స్కౌట్సు కమిషనర్లకూ సర్క్యులర్ పంపుతూ ప్రభుత్వానికి సమ్మెకాలంలో స్కౌట్లను, గైడ్లను ఇచ్చి సాయపడాలన్నారు.

సమ్మెవల్ల అసౌకర్యాలను తొలగించేందుకు ప్రభుత్వంచేసే ప్రయత్నాలన్నింటికీ వ్యాపారస్తులు తోడ్పడగలరని భారతీయ కామర్స్ పరిశ్రమల ఫెంబర్లఫెడరేషన్ (బొంబాయి) ప్రకటన చేసింది.

మద్రాసులో రైల్వే అధికారులు తమ ఉద్యోగులు సగంమంది సమ్మెలో చేరబోరని అభిప్రాయం వెల్లడించారు.

అఖిల భారత ముస్లింలీగ్ కూడా నేడొక ప్రకటనలో సమ్మెను వ్యతిరేకిస్తూ సమ్మె జాతికి యీ సమయంలో ఎట్టి లాభాన్ని చేకూర్చజాలదన్నది.

ఇలాగే పలుప్రాంతాలనుండిసమ్మె నిరసన ప్రకటనలు యీరాత్రి వెల్వడుతూనే ఉన్నాయి.

రైలుపైదాడి; పోలీసు కాల్పులు: కర్ఫ్యూ

సిల్గురిలో ఇద్దరి మృతి: దౌర్జన్య సంఘటనల్లో మరో4గురి మరణం

కలకత్తా, జులై 9

అస్సాంవెళ్లే బెంగాలీయేతర ప్యాసింజరుబండిపై సిల్గురిరైల్వే స్టేషనులో దాడి చేయుటకు ప్రయత్నించిన 400 మంది మూకపై నేటి ఉదయం పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు చనిపోయారు. రాత్రి కర్ఫ్యూ విధించబడింది. ఈ రైలులో ప్రయాణం చేస్తున్న అస్సాం శాసనసభ ప్రతిపక్షనాయకునిపై దౌర్జన్యం జరిగింది. కాల్పుల తర్వాత జనం చాలా మంది పోగై సిలిగురి సబ్ డివిజనల్ ఆఫీసర్‌పై కూడా దాడి చేశారు. ఆ ఆఫీసరు తప్పించుకోగలిగినాడు కాని అతని జీపుకు నిప్పంటించబడినది, వీరు బజారు లూటీచేశారు కూడా. సిల్గురి, జల్పాయిగిరి, అలీపూర్ ద్వార్‌లలో నేడు కొన్ని సంఘటనలు జరిగి మరో 4గురు చనిపోయారు. మూడు నగరాల్లోను నిషేధాజ్ఞలు జారీఅయ్యాయి. తర్వాత ఒకమూక నినాదాలు చేస్తూ సబ్‌డివిజినల్ ఆఫీసు బంగ్లాకు రైల్వే స్టేషన్‌లో కొంత భాగానికి నిప్పంటించారు. దార్జిలింగు జిల్లా మెజిస్ట్రేట్, పోలీసు సూపరింటెండెంటు వెంటనే సిల్గురిచేరారు. ఈప్రాంతంలోనే వున్న సైనికదళాన్ని కాపలా కాయవలసిన దిగాకూడ కోరనైనది. ఈ అల్లరి మధ్యాహ్నం వరకు (వార్త పంపుచున్న వేళకుకూడ) కొనసాగుతూనే ఉన్నది. గాయాలుతగిలిన కొందరు బెంగాలీకాందిశీకులు ఈమధ్య అస్సాం నుండి వచ్చినప్పటినుండి సిల్గురి, అలీపూర్ ద్వార్‌లలో ఉద్రిక్తత పెరుగుచునేవున్నది. ఈవిధంగా అస్సాంనుండి వచ్చిన 1500 కాందిశీకులకు అలీపూర్ ద్వార్‌లోను, 500మందికి సిల్గురిలోను ఆశ్రయం కల్పించబడినది. జులై 7వ తేదీన అచ్చటచ్చట చెదురుమదురు సంఘటనలవల్ల ఎనమండుగురు కత్తిపోట్లకు గురగుటవల్ల ఆస్పత్రిలో చేర్చబడినారు. ఈ సంఘటనల తర్వాత పోలీసు బందోబస్తు జరిగినది.

అరబ్ రిపబ్లిక్‌లో మురార్జీ పర్యటన

మాస్కోనుండి భారతమంత్రి కెయిరో

కెయిరో, జులై 9

భారత ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి ప్రెసిడెంట్ నాసర్ ఆహ్వానంపై ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లో నాలుగురోజులపాటు పర్యటించే నిమిత్తం మాస్కోనుండి ఇక్కడికి వచ్చారు.

ఆయన ఇక్కడ పారిశ్రామికులను సందర్శించి, ఐక్యఅరబ్ జాతీయసంఘ సాధారణ సభకి హాజరవుతారు.

ఇక్కడికిరాగానే నిన్న ఐక్యరిపబ్లిక్ అధికారులు శ్రీ దేశాయి విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

సోవియట్ యూనియన్‌లోని "గ్రహణకై" పర్యటించిన శ్రీ దేశాయి యిక్కడికి వచ్చారు. లెనిన్‌గ్రాడ్, స్టాలిన్‌గ్రాడ్, స్వెర్డలావాస్కలలో కూడ పర్యటించారు.

బెవాన్ మృతికి సంతాపం

న్యూఢిల్లీ, జులై 9: కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి బ్రిటిష్ కార్మికపక్ష నాయకుడు బెవాన్ మృతిపట్ల బ్రిటన్ ఒక గొప్ప నాయకుని కోల్పోయిందన్నారు. ఆయన భారతదేశ ప్రజల మన్నల్ని ఆకర్షించినదన్నారు.

రష్యాతో రాయబారాలకు అమెరికా ప్రయత్నిస్తోంది

కలకత్తా, జులై 9: ఇండియాలోని అమెరికా రాయబారి వర్తు బంకర్ కలకత్తా రోటరీ సమావేశంలో అమెరికా విధానాన్ని గురించి మాట్లాడుతూ ప్యాకెనీ వా సభలనుండి వాకౌట్ రష్యా క్లిష్ట పరిస్థితిని సృష్టించినారికా-సోవియట్ ప్రజలు, నాలతో రాయబారాలకు కృషిచేస్తూ ఉంటుందన్నారు.

భూలోక నందన మనంబడు కాశ్మీరు దేశమును సందర్శింపుడు

నర నారాయణుల తపోభూమి అగు బదరీలో జ్యోతిర్ దర్శనము చేయుడు.
గడ గడ వణికించు చలిగాని, సల సల మరగించు ఎండగాని లేని సమకాలమందు

జయలక్ష్మి యాత్రా స్పెషల్‌వారి స్పెషల్ ప్రోగాం

* కాశ్మీరు, ఉత్తరదేశ, బదరీ యాత్ర *

65 క్షేత్రములు (టూరిస్టు కేరేజీ) 50 రోజులు.

4-8-1960 ని సికింద్రాబాదు నుండి బయలుదేరును

3 వ తరగతి టికట్లు భోజనంతోసహా రు. 350/- లు మాత్రం.
అడ్వాన్సు రు. 50/- లు నేడే పంపి సీట్లు రిజర్వు చేసుకొనుడు.
నియమిత టిక్కటు థర్డ్ అయిన వెనుక బుక్కింగు నిలిపివేతుము.

పూర్తి వివరములకు: శ్రీ మామిడి రామన్నగారు,
రిటైర్డు టవర్ సీయర్, 2816, సుభాష్‌రోడ్డు, సికింద్రాబాద్.

8 వ సంయుక్త వారం

కమల్ అమ్రోహీస్

దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి

తా॥ మీనాకుమారి, రాజ్‌కుమార్, నాదిర, ఓంప్రకాష్.

రాయల్

హైద్రాబాద్

నేడు 3 ఆటలు:
3-15, 6-15 మరియు 9-30

మినర్వా

సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు;
3-15, 6-15 మరియు 9 30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.
(Trupix)

10వ దిగ్విజయ సంయుక్త వారము

ఫిల్మాలయా & ఎస్. ముఖర్జీ వారి

లా ఇన్ సిమ్లా

తా: జాయ్‌ముఖర్జీ, సాధన, అజ్రా, కిషోర్ సాహు, శోభన సమర్థ్.

దర్శకత్వం:
ఆర్. కె. సయ్యద్.

సంగీతం:
ఇఖ్‌బాల్ ఖురేషి.

ప్యాలెస్- హైద్రాబాదు.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్

చిత్రకళా పిక్చర్స్ విడుదల.
(Trupix)

జులై 15 నుండి విడుదల.

దేశీ అండ్ హానీ నటించిన చందూలాల్ జి. షా వారి

జమీన్ - కె - తారే

తా॥ మోతిలాల్, అచలసహదేవ్, అన్వర్. ఆగ, భగవాన్.
సంగీతం: మహేందర్.

నైట్ విత్ స్టార్స్
1959 ఫిలిమ్‌ఫేర్ అవార్డుల
ఉత్సవపు రెండు రీళ్ళు చూపబడుచున్నవి.
ఇండియన్ ఫిలిమ్‌స్టార్స్‌కు బహుమతుల ప్రదానముచేయుచున్న
యు. ఎ. ఆర్. ప్రెసిడెంట్ నాసర్‌ను చూడవచ్చును.

దీపక్ మహల్ ? ? ?
హైద్రాబాద్ సికింద్రాబాద్
(Nima) —దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

అతి త్వరలో విడుదల!

పద్మినీ పిక్చర్స్ వారి

పిల్లలు తెచ్చిన చల్లనిరాజ్యం



నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. పంతులు. (కట్టబ్రహ్మన ఫేమ్)

మీ అభిమాన థియేటర్లలో నిరీక్షించండి

—కర్నాటక రిలీజ్.

వరదలకు ఆర్గురి మృతి

జునాగఢ్ జిల్లాలో

జునాగఢ్, జులై 9

జునాగఢ్ జిల్లాలో గతవారం వరదల ఫలితంగా చౌకీలో ఆరుగురు, కేశడ్‌లో ఒకరు చనిపోయారని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఇండ్లకు రు 16 లక్షల నష్టం సంభవించి ఉంటుందని భావించబడుతున్నది.

స్థానిక పత్రికలలో 30 మంది చనిపోయారనీ, 1020 యిండ్లు కూలిపోయినవనీ వచ్చిన వార్తలు అతిశయోక్తులంటున్నారు. 889 ఎకరాలు కొట్టుకొనిపోయినవి 3660 ఎకరాల వ్యవసాయ భూమి నీటమునిగిరు. 25 లక్షలవరకూ పంటకు నష్టం కలిగింది.

జపాన్‌లో 19 గురి మృతి

టోక్యో, జూలై 9: ఎడతెగని వర్షాలకు నిన్న యిక్కడ 19 మంది చనిపోయారనీ మరో ముగ్గురు కనిపించడంలేదనీ, 40 మంది గాయపడ్డారనీ, 20,000 యిండ్లు మునిగిపోయినవనీ ప్రకటించబడింది.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda printing Press Hyderabad A. P.